Vol. No. XIII

No. 5

3rd December, 1971
( Friday )
12th Agrahayan 1893 S. E..

# ANDHRA PRADESH
# Legislative Assembly Debates.
## OFFICIAL REPORT.

Fifty-Fourth day of the Sixth Session

CONTENTS.

Pages.

I. Condolence Motion re:

Demise of Sri Ch. Ramaiah Choudary, former Member of A. P. Legislative Assembly. ... 635

II. Announcements re:

(1) Allotment of seats to certain Members on the Treasury Benches ... 640

(2) Appointment of Sri Chinta Ramachandra Reddy as Chairman of the Committee on Government Assurances. ... 641

(3) Time for receving amendments to Andhra Pradesh (Andhra Area Extension)money Lenders Bill, 1971)... 641

III. Request for reconsideration of Death sentenc to Nagabhushanam Patnaik. ... 641

IV. Matters under Rule 341 re:

(1) Delay in starting the work of steel factory at Visakhapatnam. ... 642

(2) Fast by a student for English medium in Intermediate Class. ... 646

(3) Proposal for abolition of land revenue in Andhra Pradesh. ... 646

(4) Death of a person under suspicious circumstances in Bhavani Recreation Club, Hyderabad. ... 647

(5) Amending Art, 39 of the constitution against the recommendation of the Assembly, ... 648

(6) Non-publication of result of Four-paper Test for Typists in Telangana. ... 649

(7) Assigment of waste lands in Yellareddy and Kamareddy taluks. and harashment of Harijan landless persons. ... 650

(8) Implementation of the recommendations of Andhra Pradesh Official Languages Committee. ... 651

(9) Arrest of one person in the Office of Secretary, Communist Party (Marxist), Suryapet. ... 652

(10) Unemployment of workers consequent on the closure of Tirupathi Cotton Mills. ... 653
(11) Non-imlementation of pay-scales in respect of Drawing Instructors of Industrial Training Instituters. ... 654
(12) Construction of Houses for Scheduled Castes Tribes and Denotified Tribes. ... 654
(13) Blocking the highway near Gannavaram in Krishna District by Sub-Inspector of Police. ... 657
(14) Release of rebate arrears to the Weavers Societies, .. 657
(15) Early consideration of A. P. Agricultural University (Amendment) Bill. ... 661
(16) Non-implimentation of revised pay-scales in respect of work-charged establishment in Nagarjunasagar Dam. ... 662
(17) Irregular nomination of a Contractor for construction of acqueduct under Nagarjunasagar. ... 663
(18) Non-issue of monthly bills by State Electricity Board and insisting payment for two years at a time in Uppal. ... 663
(19) Drainage connections to houses in Chilakalaguda Area. ... 664
(20) Delay in re in statement of the former Director of Women's Welfare. ... 666
V. Privilege Motion re:
(1) Discourtesy shown to a member by the Chief Town Planner, Hyderabad Corporation. ... 670
(2) Cancellation of the reservation made to Member in the Dak Bungalow by the Collector, Medak, and giving it to Superintending Engineer, Nizamabad. ... 673
VI. Collection of capitation fees by Schools and colleges 673
VII. Announcement re:
Arrengement to send answers to starred questions not answered in the House to Members. ... 674
VIII, Calling Attention to Matters of urgent Public Importance re:
(1) Victimisation of employees by the management of Co-operative Sugar Factory at Amadalavalasa. ... 674
(2) Non-upgrading of Upper Primary Schools in Andhra Area during 1971-72. ... 674
(3) Delay in implementation of mulki rules. .. 676
(4) Need for enhancement of scholarships to students belonging to scheduled Castes. ... 680
(5) Death of a teacher in Government Training College, Nellore due to starvation. ... 681
(6) Misappropriation of money by the Principal, Mount Fort High School, Khammam. ... 682
(7) Need for starting Degree Colleges in warangal and Parakal. ... 684

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

*Fifty -fourthday of the Sixth Session of the*
*Andhra Pradesh Legislative Assembly*

---

## THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 3rd* December, *1971*

The House met at Half-past-Eight of the Clock

(Mr. Speaker in the Chair)

### 1. CONDOLENCE MOTION :

re : Demiese of Sri Ch. Ramaiah Chowdary, former Member of A. P. Legislative Assembly.

Mr. Speaker :—I regret to inform the House the demise of Sri Ch. Ramaiah Choudary, former Member of the Andhra Pradesh Legislative Assembly during the period 1962–67 from Narasaraopet constituency. I request the Leadar of the House to move the condolence Motion.

Sri P. V. Narasimha Rao :—Sir, I beg to move :

"That This House places on record its deep sense of sorrow on the demise of Sri Ch. Ramaih Chowdary, a former Member of the Andhra Pradesh LegislativeAssembly and conveys its deep sense of sympathy to the Members of the bereived family".

Mr. Speaker :—Motion moved.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా. సి హెచ్. రామయ్యచౌదరిగారు మన శాసనసభలో 62 నుంచి 67 వరకు సభ్యులుగా ఉన్నారు. 57 నుంచి 62 వరకు పార్లమెంట్ సభ్యులుగా కూడ ఉన్నారు. ఆ ప్రాంతంలో అందరికి తెలిసినటువంటి వ్యక్తి. మన ప్రచారరంగంలో బాగా పనిచేసినవారు. నందికొండ ప్రాజెక్టు కొరకు కృషిచేసనవారిలో వీరు అగ్రగణ్యులు, ఆ సందర్భంలో వేసిన ఒక సంఘానికి వీరు అధ్యక్షులుగా పనిచేశారని మిత్రులవల్ల తెలుస్తున్నది. మంచి ప్రచారంజకుడైన ఒక కార్యకర్త వారు మరణించటం చాలా విచారకరమైన విషయం. వారి కుటుం

బానికి మన సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని కోరుతూ, యీ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం):—రామయ్యచౌదరిగారు 62 నుంచి 67 వరకు శాసన సభ్యులుగా ఉన్నారు. వారితో నాకు సన్నిహిత పరిచయం ఉంది. వారు అడ్వొకేట్, ఒకప్పుడు పార్లమెంటు సభ్యులుగా కూడ వారు ఎన్నుకోబడ్డారు, అపుడు కమ్యూనిస్టుపార్టీ సపోర్టుతో వారిని పార్లమెంట్‌కు పంపించటం జరిగింది, వారు అభ్యుదయవాది, చాలా మితభాషి, అభ్యుదయం కోరేవారు ఒకరి తర్వాత ఒకరు గతించటం చాలా దురదృష్టకరమైన విషయము. వారు వారి జీవితకాలంలో చేసినటువంటి విషయాలు మాత్రమే వారి కృషికి నిదర్శనంగా ప్రతిబింబించి ఉంటుంది. వారు కష్టజీవులకోసం పోరాడటానికి తహ తహ పడేవారు. వారు నర్సారావుపేట నియోజకవర్గంనుంచి పెద్ద మెజారిటీతో ఎన్నుకోబడ్డారు. వారు యీ రోజు మన ముందు లేకుండా గతించటం ప్రజాఉద్యమానికే తీరని లోటని మనవిచేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని మా పార్టీ తరఫున తెలిజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదిస్తున్నాను,

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రెకల్) :—రామయ్యచౌదరిగారిని నేను ప్రత్యేకంగా ఎరుగను. వారి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ మా పార్టీ తరఫున వారి కుటుంబానికి మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

డా, టి. ఎస్. మూర్తి :—రామయ్యచౌదరిగారి మరణానికి మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మనం యీ అసెంబ్లీ కండొలెన్స్ రిజల్యూషన్‌తో మొదలుపెట్టాము. కండొలెన్స్ రిజల్యూషన్‌తో ముగిస్తున్నాము. రామయ్య చౌదరిగారి మరణానికి చింతిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని మా పార్టీతరఫున బలపరుస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపు తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—అధ్యక్షా, రామయ్యచౌదరిగారు సాధారణమైన రైతుకుటుంబంలో పుట్టారు. వారు ఉన్నత విద్య అభ్యసించటము కాకుండా నర్సారావుపేటలో పేరు ప్రతిష్ఠలు సంపాదించిన న్యాయవాదిగా ఉన్నారు. ప్రారంభంలో వారు కమ్యూనిస్టుల సహకారంతో పార్లమెంటు సభ్యులై—ఐదు సంవత్సరాల కాలం వారు అక్కడ తమ కార్యరంగాన్ని విస్తరింపజేసి పనిచేసినవారు, 62 లో వారు నర్సారావుపేట నియోజకవర్గంనుంచి శాసనసభ్యులుగా చాలా హెచ్చు మెజారిటీతో

ఎన్నికై ఐదు సంవత్సరాల కాలం ఇక్కడ ప్రజారంగంలో భాగస్వామి అయి. ప్రతి చిన్న కార్యక్రమంలో వారు పాలు పంచుకొని ప్రతి చిన్న పెద్ద కార్య క్రమాలలో కలసి పనిచేసేటటువంటి స్వభావం కలవారు. వారు చాలా మితభాషి. వారు మాట్లాడటం ఉండదుగాని, తాను చేపట్టిన కార్యక్రమాలు మాత్రం నిర్విఘ్నంగా కొనసాగించటానికి పట్టుదలతో దీక్షతో పనిచేసే పెద్దలు. వారు 4, 5 సం.లుగా జబ్బుతో బాధపడుతున్నారు. బ్లడ్‌ప్రెషర్‌తో బాధపడుతూ- అకస్మాత్తుగా పోతానేమోననే భయాన్ని వెల్లడిస్తూవచ్చారు. ఆయనకు ఉత్సాహం ఉన్నప్పటికీ—గత రెండుమూడు సంవత్సరాలనుంచి రాజకీయరంగంలో మాకి పనిచేయిటానికి వెనుకంజవేస్తూవచ్చారు. వారు పోవటం ప్రత్యేకించి గుంటూరుజిల్లాకు ఆంధ్రదేశానికి తీరని నష్టం కలిగించిందని భావిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలుగజేయవలెనని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాన తీర్మానాన్ని నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. రామయ్యాచౌదరిగారు శాసనసభ్యులుగానే కాకుండా, పార్లమెంట్ సభ్యులుగా తమయొక్క విద్యుక్తధర్మాన్ని చాలా జాగ్రత్తగా పటిష్టంగా నెరవేర్చారు? ఈ రోజు నాగార్జునసాగర్ ప్రాజెక్టువల్ల అటు గుంటూరు జిల్లాలో, నెల్లూరు జిల్లాలో ఎక్కువ లాభం కలిగే అదృష్టంభాగ్యం పొందటానికి కారణమైన ఆ నాటి నందికొండప్రాజెక్టు ఉద్యమంలో వారు ఎంతో సహకరించి మా అందరితోపాటు ఎక్కువగా కృషిచేశారు. దురదృష్టవశాత్తు మనం ఆశించినంత అనుకొన్నంత ఫలితాలు త్వరత్వరగా కలగకపోయినా గుల్హాతి కమీషన్ వచ్చినపుడుగాని, యీ ప్రాజెక్టుకు సంబంధించిన ఉద్యమాల కృషిలోగాని వారు ఎక్కువ ప్రముఖ పాత్ర వహించారని చెప్పటానికి ఏ మాత్రం సందేహంలేదు. అలాటివారు ఈ నాడు మనకు లేకుండా పోవడం అంటే అది మన దురదృష్టం. ఆయన ఏ కార్యక్రమాలకోసం, వెనుకబడిన ప్రాంతాలను సస్యశ్యామలం కావడానికి తీవ్రమైన కృషిచేయడమే కాకుండా దోహదం యివ్వడమే కాకుండా ఆయన చేసిన కార్యాలను గుర్తుకు తెచ్చుకొని ఆ కార్యక్రమాలు, వాటియొక్క లాభాలను సామాన్య ప్రజలు పొందడానికి చేసే కృషియే మన విద్యుక్త ధర్మమై ముందుకు సాగించడమే ఆయన ఆత్మకుశాంతి. అంతకంటె ఏమి ఉండదు. వారు ఏ ఉద్యమానికి, నాగార్జునసాగర్ ప్రాజెక్టుయొక్క లాభం అతిదువెనుకబడిన ప్రాంతానికి అందించాలని కృషిచేశాడో దానిని త్వరత్వరగా ఆ ప్రాంతాలకు అందించడానికి యితోధికమైన కృషిచేసి దానిని ముందుకు సాగించినట్లయితే అంతకంటె మాన్యుమెంటల్‌గా ఆయనకు మనం చూపించేటటువంటిది ఏమి ఉండదు. ఆ విషయంలో ప్రభుత్వం తప్పకుండా చేస్తారని నాకు నమ్మకం ఉన్నది. ముఖ్యమంత్రిగారు ప్రవేశ

పెట్టిన సానుభూతి తీర్మానంవా ఏకీభవిసూ వారి ఆత్మకు శాంతికలగాలని కోరుతూ, వారి కుటుంబానికి వా సానుభూతి తెలుపుకుంటున్నాను.

శ్రీ పి. పి. కేశవరావు (సంతనూతలపాడు) :—అధ్యక్షా. దాపలమడుగు రామయ్యచౌదరి సామాన్య రైతుకుటుంబానికి చెందినవారు. వారు 7సం॥లుఅసెంబ్లీలోను 5 సం॥ పార్లమెంటు సభ్యులుగాను ఉన్నారు. దురదృష్టంవశాత్తు 67లో అసెంబ్లీకి నిలబడి వారు ఓడిపోయారు. వారుసామాన్యరైతు కుటుంబానికి చెందినవారు. బీదవారు అంటే చాల ప్రేమ, వారు కాంగ్రెస్‌లోను, యితర సంస్థలతోను చాల గట్టిగాను పని చేసినవారు. బీదల ఎడ వారియొక్క సానుభూతి ఎక్కువగా ఉండేది, ఎప్పుడైనా వారితో మాట్లాడితే వారి నుంచి వచ్చేది - బీదలను పైకి తీసుకొనిరావాలి. బీద కుటుంబాలకు ముఖ్యంగా రైతు కుటుంబాలనుంచి వచ్చిన వారందరికి సహాయం చేయాలి, హరిజనులు, వెనుకబడిన జాతులవారికి ప్రభుత్వం వారు ఎంతో సహాయం చేయవలసి ఉంటుందని చెబుతూ వచ్చేవారు. వారు చాలకాలంగా జబ్బుతో ఉన్నారు. వారి అకాలమరణానికి విచారం తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ వారి ఆత్మకు శాంతికలగాలని, వారి కుటుంబానికి సానుభూతి తెలిజేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి (పర్కాల) :—అధ్యక్షా, సిహెచ్. రామయ్యచౌదరిగారి మరణంపట్ల మా పార్టీతరపున మా తరపున వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—అధ్యక్షా, దాపలమడుగు రామయ్యచౌదరిగారితో నాకు దాదాపు 30 సంవత్సరముల నుంచి పరిచయం ఉన్నది. వారు నరసరావుపేటలో అడ్వకేట్‌గా ఉన్నారు, అభ్యుదయ భావాలుకలిగిన రాజకీయ పార్టీలతో సన్నిహిత సంబంధాలు ఉంచుకొన్నారు, లెఫ్ట్ మూవ్‌మెంటుతో ఎక్కువ సంబంధం ఉన్నది. 52 లో నరసరావుపేట నియోజకవర్గం నుంచి పార్లమెంట్‌కు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు, గెలిచారు. ఆ సమయం నందికొండ సమస్య తీవ్రస్వరూపం దాల్చినప్పుడు వారు అధ్యక్షుగా ఉండడం. నేను కార్యదర్శిగా ఉండి నందికొండ ప్రాజెక్టు కమిటీ అని తీవ్రమైన ఆందోళన చేసి, ఆ రోజు వచ్చిన ప్రధానమైన సంఘటనలు అన్నిటిని ప్రతిఘటించడం జరిగింది, నాకు యిప్పటికి" కూడ జ్ఞాపకం ఉన్నది. ప్లానింగ్ కమిషన్ ఆఫీసులో ఏ ప్రాజెక్ట్ అయినా కావలసి నప్పుడు, కృష్ణమీద కావచ్చు. గోదావరిమీద కావచ్చు, మహానది మీదకావచ్చు, రఘురామయ్యగారు, సుందరయ్యగారు, రావి నారాయణరెడ్డిగారు, అల్లూరి సత్యనారాయణరాజుగారు వీరందరు తీవ్రంగా ప్రతిఘటించినప్పటికి ఆయన గట్టిగా నిలబడి

పోట్లాడినది నాకు యిప్పటికి జ్ఞాపకం. అంత తీవ్రంగా ప్రభుత్వంతో పోరాడారు. తరువాత ఆయనగారు కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యారు. కాంగ్రెస్‌లో జాయిన్ అయి 62 సంవత్సరంలో నరసరావుపేట నియోజకవర్గంనుంచి ఎన్నికైనారు. 67 లో కూడ కంటెస్టు చేశారుగాని ఓడిపోయారు. అప్పటినుంచి చాల్య సుస్తీగా ఉన్నారు. మనిషి ఎక్కువ పనిచేయడానికి వీలు లేనటువంటి స్థితి ఏర్పడింది. కాని ప్రజా కార్యకలాపాలలో చాలవరకు కృషిచేస్తూ ఉండేవారు. నాకు ఆప్తమిత్రుడు, మిత్రుడు పోవడం నాకు, ప్రత్యేకంగా ప్రజాఉద్యమంలో . చాలా పెద్ద లోపం సంభవించింది. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారికి జోహారులు అర్పిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానంతో ఏకీభవిస్తూ శ్రీ రామయ్యచౌదరిగారి మరణంపట్ల సంతాపాన్ని నా తరపున, యిండిపెండెంట్సు సభ్యుల తరపున ప్రకటిస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. రామయ్య చౌదరిగారు చాల రోజులుగా నాకు తెలిసినటువంటివారు. మన రాష్ట్రశాసనసభలో హరిజనుల విషయం, పేదల విషయంలో పనిచేసేవారు. అలాంటివారు ఈ నాడు పరలోక ప్రాప్తి అయినందుకు వారికి హరిజన గిరిజన ఎమ్. ఎల్. ఏ.ల అందరి తరపున సంతాపాన్ని తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :—అధ్యక్షా, శాసనసభ మొదలుపెట్టినప్పటి నుంచి సంతాప తీర్మానాలు ఎక్కువ అవుతున్నాయి. రామయ్యచౌదరిగారు అడ్వకేట్ జాతికి చెందినవారు. సుప్రసిద్ధ న్యాయవాదులు, అటువంటి వారు చనిపోవటంవల్ల చాల లోటు ఏర్పడుతున్నది. రాజకీయ రంగంలో అంత చతురత గలిగినటువంటివారు చనిపోయిన సందర్భంలో సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ తరపున బలపరుస్తున్నాను. వారి ఆత్మకు శాంతికలుగుగాక అని దేవుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకటనారాయణ (ఏలూరు) :—అధ్యక్షా, సుప్రసిద్ధ న్యాయవాదులు, పార్లమెంటేరియన్, దేశభక్తులు అయిన రామయ్యచౌదరిగారు పోవడం చాల విచారకరం, ఎన్నికలు దగ్గరకు వచ్చేటటువంటి ఈ రోజులలో మన పార్టీకి ముఖ్యంగా దెబ్బఅని భావిస్తున్నాను. .ఆంధ్రదేశానికి ఆయన సాధించిన అభివృద్ధి కార్యక్రమాలు ఏవైతే ఉన్నాయో ఆ కార్యక్రమాలు అన్నిటికి అవరోధం కలగకుండా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ, పవిత్రమైన ఆయన ఆత్మకు శాంతి ప్రసాదించాలనీ, సంతా

వంలో ఉన్నవారి యొక్క కుటుంబానికి నా హృదయ పూర్వక సంతాపాన్ని తెలియ జేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

మిస్టరు స్పీకర్ :—గౌరవనీయ ముఖ్యమంత్రి, గౌరనీయ సభ్యులారా, రామయ్య చౌదరిగారి మరణంవల్ల అపారమైన నష్టం కలిగింది. మన దేశానికి వారు ఎంతో సేవ చేశారు. వారు న్యాయవాదిగా ఉన్నారు. అభ్యుదయభావాలు గలవ్యక్తి గొప్ప సేవచేశారు, నందికొండ ప్రాజెక్టుకు గాను ఎంతో కృషిచేశారు. నాకు ఎక్కువ పరిచయంలేదు. 1962-67 లో నేను శాసనసభ్యుడిగా లేను. ఆయన మరణంపట్ల నా సంతాపాన్ని తెలుపుతున్నాను. వారి కుటుంబానికి నా సానుభూతిని తెలుపుతాను. రెండు నిముషములు ఆయన ఆత్మ శాంతికి గాను మీరందరు మౌనంవహించాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is:

"That this House places on record its deep seuse of sarrow on the demise of Sri Ch. Ramaiah Chowdary, a farmer Member of the Andhra Pradesh Legislature Assembly and Conveys its deep sense of sympathy to the Members of the bereaved family."

The motion was adopted Nem Con all the Members standing in silence for two Minutes.

## ANNOUNCEMENTS

(1) re:- Allotment of seats to certa in Members on the Treasury Benches.

Mr. Speaker :—I am to announce to the House that I have received the following letter from the Government Chief Whip: "I have to inform that the following Legislators of Andhra pradesh Assembly have been admitted to the Congress party. As such I request you to kindly allot them seats on the treasury benches and oblige."

1. Sri A. Eswara Reddy
[Ex-]2. Sri S. Jagannadham
3. Sri K. Krishna Murthy]
4. Sri K. Ramayya
5. K. Ramachandra Reddy
6 Sri Jammana Joji

7. Sri G. Suryanarayana
8. Sri C. Ramabhoopala Reddy
9. Sri P. Venkatesan
10. Sri V. Muniswamiappa
11. Sri R. Rama Subba Reddy
12. Panduranga Reddy
13. Dr. T. V. S. Chalapathi Rao
14. Sri Pragada Kotaiah
15. Kona Pradhakara Rao
16. Sri V. C. Kesava Rao
17. Sri V. Venkureddy
18. Smt. D. Indira
19. Sri G. Narayana Reddy
20. Sri M. V. S. Sudbaraju

re :—(2) Appointment of Sri Chinta Ramachandra Reddy as Chairman of the Committee on Government Assurances.

Mr. Speaker :—I am to announce to the House that under Sub-rule (2) of Rule 223 of Rules of proceudre and Conduct of Business in Andhra pradesh Legislative Assembly, I hereby appoint Sri Chinta Ramachandra Reddy to be the Chairman of the Committee on Assurances for 1971-72 vice Sri Kamaluddin Ahmed who has resigned.

re :—(3) Time for receiving amedments to Andhra Pradesh (Andnra Area Extension) Money Lenders Bill, 1971.

I am to announce to the House that Amendments to Andhra Pradesh (Andhra Area Extension) Money Lender's Bill 1971 as reported by the Select Committee, will be received upto 11 A. M. to-day, i. e., 3-12-1971.

## REQUEST FOR RECOSIDERATION OF DEATH SENTENCE TO NAGABHUSHANAM PATNAIK

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—అధ్యక్షా. తమ అనుమతితో నేనొక విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. నాగభూషణం పట్నాయక్‌కు ఉరిశిక్ష వేయడం జరిగింది. దేశంలో ఒక రాజకీయఖైదీ....

Mr. Speaker :— This has nothing to do with it. I am very sorry. We are now at R. 341.

Sri Ch. Rajeswara Rao :—Kindly enquire the Chief minister,

Mr. Speaker :—Why should I ? I am not going to allow.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ముఖ్యమంత్రిగారు వారి గుఫీసెస్ ఉపయో గుంచి కేంద్ర ప్రభుత్వంలో కమ్యూటేషనుకోసం ప్రయత్నం చేయాలి. ఇది రాజకీయ జీవితంలో చాలా ముఖ్యమైన సంఘటన అని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—He is not going to make any statement-

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ప్రిపేర్డ్ స్టేట్‌మెంటు అక్కరలేదు. దానిని గురించి వారు యింటర్వీన్ చేయాలని కోరుతున్నాను. దీనిమీద వారి యింప్రెషను చెప్పినా కొంత సంతృప్తి వుంటుంది.

Sri P. V. Narasimha Rao :—In these matters, we cannot go by impressions and expressions. He has said something. I have heard it. The only thing is he has to leave it to me.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—రాజకీయ చరిత్రలో, రాజకీయ ఖైదీకి ఉరిశిక్ష వేయడం మన స్వతంత్ర భారతదేశం కాకూడదు. యిది అన్యాయం అని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో జోక్యం కల్పించుకొని ఉరిశిక్ష వేయకుండా దేశ చరిత్రలో మంచి సంప్రదాయం నెలకొల్పాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

## MATTERS UNDER RULE 341

re :—(1) Delay in starting the work of steel Plant at Visakhapatnam.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, మనం యాజిటేషన్ చేసి స్టీల్ ప్లాంట్ సాధించాము. పునాదిరాయి కూడా వేశారు. ఆ రోజున ఇందిరాగాంధిగారు కూడా చాలా ఉత్సాహంగా వచ్చారు, లక్షలాది ప్రజలువచ్చి ఆమెకు స్వాగతం యిచ్చారు. కాని, పనిచేస్తేమాత్రం చాలా తాత్సారంగా జరుగుతున్నది. అది అసలు యిప్పుడు ఏ స్టేజ్‌లో వుంది ? కేంద్ర ప్రభుత్వక ఎంతవరకు కదిలింది ? భూములు ఎంతవరకు తీసుకున్నారు? ఆ వర్కింగ్ రిపోర్టు — దస్తూర్ కంపెనీవారిది— ఎంత వరకు వచ్చింది ? ఆ వివరాలేమిటి ? చాలా స్తబ్దతగా నడుస్తున్నది. గవర్నమెంటు ఈ సంవత్సరం ఎంత ప్రొవైడ్ చేస్తున్నది ? ఆ వివరాలన్నీ వెంటనే చెప్పవలసి వున్నది. మన ప్రభుత్వం ఈ విషయంలో ఏవిధంగా పనిచేస్తున్నదో చెప్పాలి. ఇప్పటికే చాలా ఆలస్యం అయినది. ముఖ్యమంత్రిగారిని ఆ వివరాలన్నీ చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :—అధ్యక్షా, స్టీల్ ప్లాంట్ గురించి ఎంతో ఆందోళన జరిగింది. అసెంబ్లీలో కూడా మనం ఎన్నోసార్లు చర్చించాము. లోగడ

బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వం గానివ్వండి, నరసింహారావుగారి ప్రభుత్వం కానివ్వండి దీనిని గురించి ప్రత్యేకమైన శ్రద్ధతీసుకుని ఢిల్లీచుట్టూ తిరగడం జరిగింది కాని, ఈ రోజువరకూ ఆ ప్లాంట్‌పై ఒక్క కానీ కూడా ఖర్చు కాలేదు. ఇది ప్రజలలో చాలా ఆలజక్షి కలిగిస్తున్నది. ఇదివరలో ఎన్నోసార్లు దీనిగురించి నిర్ణయం జరగ లేదని ఆందోళనపడ్డాము, నిర్ణయం జరిగినతరువాత జరుగుతున్న ఈ ఆలస్యం దేనికి దారితీస్తుందోనని యిప్పుడు ఆందోళనగావున్నది. ప్రజలలో చాలా యాజిటేషన్ వున్నది. ఇది యీ అసెంబ్లీ సమావేశమవుతున్న చివరిరోజు, ముఖ్యమంత్రిగారు మొన్ననే ఢిల్లీ వెళ్ళి వచ్చారు. ఈ విషయంలో జరిగిన అభివృద్ధి గురించి, వారు చెప్పి— యీ ప్లాంట్ త్వరలోనే పూర్తి అవుతుందని ఆంధ్రలోకానికి చెబితే చాలా సంతోషంగా ఉంటుంది. ఆ కాబట్టి, ముఖ్యమంత్రిగారిని ఆ విషయమై చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, దీనిని గురించి ఎలాంటి అసంతృప్తి గాని, వేరేవిధంగా భావించుకొనడానికిగాని మనకు అవకాశం లేదు. నేను మొన్న ఢిల్లీ వెళ్ళినప్పుడు అక్కడ యిటీవల జరుగుతున్నటువంటి అభివృద్ధిని, కార్యక్రమాన్ని గురించి వివరాలు తీసుకొన్నాను. ఏ విధమైన ఆశాభంగానికీ అవకాశం లేదు. చాలా చురుకుగానే, మనం అనుకున్న ప్రకారంగా—ఎకార్డింగ్‌టు షెడ్యూల్— జరుగుతున్నది. ఇది పెద్ద ప్రాజెక్టు; దీనికి అవసరమైన అన్ని హంగులు సమకూర్చుకునేందుకు కొంత సమయం పడుతుంది. తక్కువలో తక్కువ సమయాలలోనే యీ కార్యక్రమం జరుగుతుందని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. దీంట్లోవున్న వేరువేరు అంశాలగురించి నేను క్లుప్తంగా చదువుతాను.

SITE SELECTION :— T..is has been completed by the Site Selection Committe at Visakhapatnam. They went round and the State Government gave them all facilities and it has been finalised that Balacheruvu. area has been selected.

PREPARATION OF TECHNO-ECONOMIC FEASIBILITY REPORT :— Dastur & Company, Calcutta was entrusted by the Government of India with the work of prepariug the techno-economic feasibility and it is woW expected for dy the end of December 1971 the feasibility report will be roceived by the Government of India This report will bring out the tentative time schedule for commissioning the stell plant.

TOPOGRAPHICAL SURUEY :— The -Survey of India have completed it and the printed copies of the maps etc. have been pre. pared and supplied to the consultants. Soil surveys have been completed.. The Hindusthan Steel Works Construction Limited the

public Sector Undertaking-this work has been almost completed They completed a major portion of it·

The Railways have taken up their survey for providing Marshalling Yard, Exchange Yard and Sidings for·the steel works. The question of developing various facilities at Visakhapatnam, developing facilites at Balacheruvu has been under the considera tion of the Government of India since some time. Messrs. Engineers India Limited have been assigned the work of preparing the feasiblity report on the project. They have already taken the work on hand.

TESTING OF SAMPLES OF RAW MATERIALS :— The matter has been discussed by the Consultants with the National Mineral Development Corportion and detailed information regarding the availability of iron ore and prices etc. have been obtained by them from the N. M. D. C. regarding cocking coal. Necessary details are being collected with the Consultants and with the NMDC etc. The possibility of importing coking coal, low ash content to be used with Plant for indigenous coal is also being examined by the Consultants.

SOURCES OF RAW MATERIALS :—Reports on sources of raw materials have deen received·by the Government of India already.

PLANNING FOR PLANT AND EQUIPMENT :— In order to recommend the scope for standardiation of major items of plant and equipment and to reduee the lead time for manufacture a panel has been set up by the Government. The panel has almost completed its work and it is expected to submit its report to the Govern ment in this month. In the mean time a meeting has been convened by the Government of India shortly with the leading machinery manufactuers to ascertain the extent to which their capacity can be utilised for the manufacture of various items of epuipment.

SUPFLY OF WATER:—The State Government have formulated a scheme for the diversion of Godavary Water to Visakhapatnam for the supply to the Steel Plant. The Scheme at its first phase is estimared to cost Rs. 13-4 crores. The Government. of India have been technical to sanction a loan of Rs 13.4 crores for its execution. The scheme is underhed theapproac scrutiny of the Governmeut of India. On the basis of the clearance given by the Central Water & Power Commission and other Central agencies, the Goverument of India have ealled for certain clarifications from the State Government. The Government of India will be replied shortly. It is hoped that thereafter the Scheme will be approved and funds will be made

available soon by the Government of India, for the execution of the Scheme.

LAND ACQUISTION :—An area of 8,400 acres for the plant site and 840 acres for the siding plant has been provisionally demarcated. The exact area required for the plant will de indicated by the Consultants in the Feasibility Report. The State Government has appointed a special staff consisting of Deputy Collector and supporting staff for the acquisition of the land. The Government of India have requested the State Government to give special preference in the employment in the steel plant and pre-project ,construction work who willbe losing their livelihood and the form of economic activities to which they have deen accustomed all aiong threugh land acquisition for the steel plant, in addition to whatever monetary compensation they may be statutorily eligible for. This has been recently decided Sir. We have addressed the Government of India.

A study has been made the area suitable for the location of township. The various alternatives have been discussed by the Government of India and the State Government. Location will be finalised after the receipt of the Feasibility Report.

STEERING COMMITTEE :—In order to keep a close watch on the progress of work, the Government of India have appointed a Steering Committee with the Secretary, Department of Iron and Steel as the Chairman, the Joint Seoretary of the Same Department as Govenor and Chairman of Hindusthan Steel Limited Chairman and Managiment Diroctor of Bokhar Steel Limited and the Joint Seeretary of the Ministry of Finance as its members with the power to co-opt repreaentatives of the State Government.

The Government of India have appointed a project Engineer Sri G. A. Rao with his Office located at Visakhapatnam. The exact cost of the Plant will be known only on the receipt of the Feasibility Report. The state Government have incurred an expenditure of Rs. 8,64,152 so far in connection with the inauguration of the Steel Plant, laying of roads and expenditure on land acquisition and staff. Out of this, an amount of Rs. 7,19,964 is reimbursable from the Government of India and they have been requested to reimburse it. These are the sfeps already taken. A decision on assigning the work and the preparation of the detailed project report and estimates, will be taken by the Government of India after the Feasibility Report is considared by them. The State Government are in close touch with the Government of India regarding the various aspects of the work. The State Government are taking all possible steps to expedite water supply scheme and land acquisition.

(2) re :– Fast by a student for English medujum in Intermediate Class.

Mr. Speaker :—Dr. T. V. S. Chalapati Rao has given the following frotice under Rule 341 of the Assembly Rules ;

"I invite the attention of the Hon'ble Minister for Education (Chief Minister) to the fact that a student by name P. Krishna Prasad of Tenali is fasting and lost 4 lbs. of weight. His condition is causing anxiety. I received a telegram. Students of Andhra Pradesh Layola College, Vijayawada also are on strike. It is likely to spread to other colleges. They want English medium in the Intermediate Class. So I request the Government to move in the matter by convening a conference of the Student Leaders, Parents and teachers at the earliest and evolve a solution."

Shri P. V. Narasimha Rao :— We are already moving in the matter. Almost every day we are convening a Conference.

(3) re :—Proposal for abolition of land revenue in Andhra Pradesh.

Mr. Speaker:-Smt. J. Eswaribai has given the following notice under Rule 341 of the Assembly Rules :

"Will the Chief Minister be pleased to inform this House of the proposal before the Government to abolish land Revenue in Andhra Pradesh and instead bring new form of revenue levy, as has been published in the press; and if so, from what date the land revenue would be abolished ?"

Shri P. V. Narasimha Rao :–I made no statement categorically saying that the land revenue is going to de abolished. నేను ఖచ్చితంగా భూమిశిస్తును పూర్తిగా రద్దు చేస్తున్నామని చెప్పలేదు. మనం వేసే పన్నులు యిప్పుడున్నదానికన్న ఎక్కువ యుక్తియుక్తంగా వుండడానికి అవకాశం ఉంటే దానిని తప్పకుండా చూడాలని చెప్పినాను. లాండు రెవిన్యూ గురించి నేను చెప్పింది ఏమంటే— లాండు రెవిన్యూ యిప్పుడు వేయడంలో కొంత సౌకర్యం వున్నది. ఒక ఎకరానికి యింత అని శరాన్ని బట్టి ఏర్పాటు చేసుకొని వసూలు చేయడంలో సౌలభ్యం వున్నది కాబట్టి యిది చేస్తున్నాము. కాని నిజంగా యింతకన్న మోర్ సైంటిఫిక్ మెథడ్ ఏదైనా వున్నట్లయితే తప్పకుండా ఎక్స్ప్లోర్ చేయడం అవసరము అని నేను చెప్పాను. ఇప్పుడు మళ్లా కూడా చెబుతున్నాను. అందులో వున్న సాధకబాధకాల గురించి ఆలోచించవలసివుంటుంది. కొంత సమయం పట్టుతుంది. కానీ, యీ లోపల లాండు రెవిన్యూ పోతుంది అనుకున్నట్లయితే అది మాత్రం కాదు అని మనవి చేస్తున్నాను.

(4) re :—Death of a person under suspicious circumstances in Bhavani Recreation Club, Hyderabad.

శ్రీ ఎన్. రామవరెడ్డి :— హైదరాబాదులో అఫజల్‌గంజిలో వున్న భవాని రిక్రియేషన్ క్లబ్‌లో సెప్టెంబరు 1971 న కొత్త యాదగిరి అను వ్యక్తి అనుమానాస్పదమైన పరిస్థితిలో మరణించియుండుటవలన తగు విచారణ జరిపింపవలసినదిగా ఐ. జి. పి. వారిని కోరుచూ సెప్టెంబరు 15 న నేను లేఖ వ్రాసియుంటిని. ఈనాటి వరకు అట్టి ఘటనపై విచారణ జరిపించబడినట్లు లేదు. మరణించిన వ్యక్తి శరీరముపై ఉంచబడిన కొన్ని సొమ్ములు, డబ్బు అఫ్‌జల్‌గంజ్ పోలీసు స్టేషనులో దాఖలు చేయబడినవి. కాబట్టి ఈ విషయము ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తూ దానిపై ప్రకటన చేయవలసినదిగా కోరుచున్నాను.

Sri. P. V. Narasimha Rao:—It must go to the Health Minister.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—నల్లగొండ జిల్లాకు సంబంధించిన వ్యక్తి మరణించారు. అక్కడకు వచ్చి యిన్‌ఫర్మేషను యిచ్చి— తల్లిదండ్రులు తీసుకువచ్చి యిక్కడ వదలిపెట్టి పరారి అయిపోయారు. పోలీసు స్టేషనులో చెప్పినా వినలేదు, పట్టించుకోలేదు. దానిమీద ఐ. జి. పి. కి కంప్లయింటు యివ్వడం జరిగింది. విచారణ జరగలేదు. గడియారం, సొమ్ము తీసుకొని— భార్యచేత సంతకం పెట్టించుకొని ఊరకనే వెళ్లగొట్టారు.

Sri P. V. Narasimha Rao :—It is reported that on 12–9–1971 at about 9–30 p. m. a raid was conducted by the local police on Bhavani Recreation Society Club situated at Gowliguda Chaman in which the deceased Yadagiri along with 9 others were arrested and the amount seized. All of them were taken to the Afzalgunj Police Station and booked under section 13 of the Andhra Pradesh (Telangana Area) Gambling Act and were released on bail offered by one Bhushanam resident of Gowliguda Chaman, Hyderabad. The deceased and nine others left the police Stion and returned to the clud. At about 11–30 p. m. Yadagiri developed chest pain and was said to be in great agony. Bhushanam therefore applied Amrutajanam on the body and massaged He found the hands and legs of Yadagiri cold.

At about 12 mid night one R. Ganesh, President of the same Club gave a written report at the Afzalgunj Police Station about the incident. The S. I. of Police, Afzalgunj immediately registered a

case under crime No. 235 of 71 under section 174 Criminal Procedure Code and proceeded to the spot for investigation. He recorded the statements of the witnesses and the complainant R. Ganesh. It was reported to the S. I. of Police that information was also sent to the relatives of the deceased at his village.

At 5 a. m. on 13-9-71 an inquest was held over the body of the deceased by the S. I. in the presence of panch witnesses and Kotha Sataiah, brother of the deceased. No marks of violence were notieed on the dead body at the time of inquest. After completion of the inquest at 7 a. m. the body was sent for post-mortem examination. The medical officer who had conducted the post mortem has reserved his opininon pending report from the Chemical Examiner to whom the viscera of the deceased was sent for analysis and report,

The petition referred to by Sri Raghava Reddy, M. L. A. was acknowledged on 12-10-71 and he was intimated that the mattesr is under investigation and a final reply will be sent in due course.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— ఆయనను అరెస్టు చేశారన్నారు. జామీనుమీద విడిచిపెట్టిన కొద్దిసేపట్లో క్లబ్బులో ఆయన చచ్చిపడి ఉన్నాడు. క్రైమ్‌బ్రాంచి ద్వారా అది ఇన్‌వెస్టిగేషన్ చేయలేదు. అందులో యస్. ఐ. ఇన్‌వాల్వ్ అయి ఉన్నాడు. డిసీజుడుయొక్క ఫామిలి కంప్లయింటు యిస్తే తీసుకోలేదు పోస్టుమార్టమ్‌కు పంపలేదు. క్రైమ్‌బ్రాంచి ద్వారా ఎంక్వైరీ చేయించండి.

(5) re :—Amending Art, 39 of the Constitution against the recommendation of the Assembly.

Mr. Speaker :—Sri Vavilala Gopalakrishnayya has given the following notice under Rule 341 of the Assembly Rules :

"As per the Constitution the Assembly recommended for the amendment of Article 39 and now some amendments were circulated in the Lok Sabha; if those amendments were passed by the Parliament it will be unconstitutional as there is no concurrence of this Legislative Assembly".

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— శాసనసభ హక్కులమీద అనుమానాలు వచ్చేటట్లుగా చేయబోయారు. అది అక్కడ డ్రాప్ చేసినట్లు తెలుస్తున్నది. కాబట్టి నేను....

శ్రీ పి. వి. నరసింహారావు :—డ్రాప్ చేయడమే కాదు. అసలు 25 వ సవరణ బిల్లుకు మనకు మన కాంకరెన్సు కూడా అవసరం లేదు.

We did it because we wanted to do it and not because it is wanted by the Constitution.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మనం పంపినదాని ప్రకారం కాకుండా అదనంగా చేయాలని వారు ప్రయత్నించారు. కాని వారు మానుకున్నారు. కనుక నేనుకూడా దీనిమీద ఏమీ చెప్పడం లేదు.

(6) re :—Non-publication of result of Four-paper Test for Typists in Telangana.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, తెలంగాణా టైపిస్టులనుంచి గత ఏప్రిలు నెలలో నాలుగు పేపర్ల టెస్టు తీసుకున్నారు. ఇంతవరకూ వాటి రిజల్ట్సు రాలేదు. జిల్లా సెలక్షను కమిటీలు సెలక్టు చేసినవారికి జిల్లా సెలక్షను కమిటీలు చేస్తే సరిపోతుందన్నారు. వీరికి మాత్రం నాలుగు పేపర్ల టెస్టు పాసయితే పర్మనెంటు అవుతుంది, లేకపోతే లేదు అన్నారు. మరి పరీక్షలు తీసుకొని రిజల్ట్సు ప్రకటించకుండా ఎంత కాలం వుంచుతారు? ఇదిగాక, మాతోపాటు అక్కడ సెలక్టు అయినవారికి యీ నాలుగు పేపర్ల టెస్టు లేకుండా పర్మనెంటు కావడం, మాకు యీయిబ్బంది ఏమిటని వారిలో చాలా ఆందోళనగా వున్నది. అసలు రిజల్ట్సు ఎందుకు ప్రకటించలేదు ? తరువాత, ఆ టైపిస్టులలోనూ, యీ టైపిస్టులలోనూ యీ వివక్షత ఎందుకు చూపుతున్నారు ?

Sri P. V. Narasimha Rao :—I will look into it. పొరపాటు ఎక్కడ జరిగిందో కానీ నాకు యిది యింతవరకూ రాలేదు. I will get it. ఇది పబ్లిక్ సర్వీసు కమిషనుకు వ్రాసి తెలుసుకోవలసివుంటుంది. దీనికి టైము తీసుకుంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—భావన రిక్రియేషన్ క్లబ్‌లో మనిషి చనిపోయిన విషయంమీద కూడా వారు నాకు రాలేదంటున్నారు. దీనికి కూడా ఏమీ చెప్పడంలేదు. ముఖ్యమంత్రిగారికి అందలేదని వారు అంటున్నారు. ఆఫీసు యీ కాగితాలు వారికి పంపలేదా ? నేను యిచ్చి వారం రోజులైంది కదా. ఆఫీసువారు పంపలేదా ?

Sri P, V. Narasimha Rao :— The Andhra Pradesh Public Service Commission last conducted the Group IV Service Examination in May, 1967. The need to conduct these examinations is to enable the employees, viz., the Typists and Steno-typists and Attenders, etc., to pass the Examination in order to become eligible for conver. sion or promotion to Posts for which a pass in this Examination is an essential condition and which became necessary. The Commission was, therefore, permitted by the Government in November, 1970, to conduct the Examination of the S. S. L. C. Standard for the regula-Government employee of the State, to enable them to become eligible for conversion or for promotin to posts for which a pass in Grade IV Services Examination is an essential condition. The Commission was also informed that this examination would be open also to the typists and steno-typists recruited by the Collectors. The Andhra

Pradesh Public Service Commission accordingly conducted the examination on the 10th and 11th of April 1971. It could not however, publish the results of these examination so far due to the following reasons :

As many as 1,814 candidates appeared for the examination and the number of answer books which have to be valued were 9,070 and af many as 40 evaminers had to be appointed to value these papers. Apart from this, the N. G. Os strike started from 12-4-1971. Contiued upto 6-6-1971 After fhe staff attended to the A. P. P. S- C. after 6-6-1971, the answer books of the candidates were sent to the examiners for valua tion. The last phase of the answer books were received in the Commissioner's Office from the examiners duly valued on 2-9-1971.On receipt of the answer books, the scrutiny and checking was started and completed by 15-10-71 The work of preparation of general education registers of all the seven centres has been completed and final checking of the results of the candidates for announcementis beng done in the Office of the Andhra Pradesh Public Service Commission. The Andhra Pradesh Public Service Commission expects to announce the results by 10-12-1971.

(7) re :—Assignment of waste lands in Yellareddy and Kamareddy taluks, and harassment of Harijan landless persons.

Mr. Speaker :— Smt. J. Eswaribai, has given the following notice under Rule 341 of the Assembly Rules :

"Will the Minister for Revenue be pleased to state as to how much waste land or Government land was assigned to Harijans in Yellareddy and Kamareddy Taluks during the years 1969-70, 1970-71 uptodate and howmany persons were benefited. Of the assigded lands how many pattas have been granted and how many are remaining and What steps will be taken to assign more lands to theapplicants still undisposed ?"

Smt. J. Iswaribai has also given the following notice under Rule 341 of the Assembly Rules :

"Will the Minsiter for Revenue (Chief minister) be pleased to enquire into the harrassment being caused to the Harijan landless Persons by names Bushpaka Rajiga, Bushpaka Buchiga Barre Pochaiah, Barre Rama and several others by the caste Hindus to get them kept away from the Government land bearing S. Nos.

120,129,130 and 196 from enjoying the fruits of their labour; and see that these Harijans are provided with some waste land if possible.

These Poor Harijans were forcibly removed from their occupied lands, cases foisted and have been put to great losses",

Sri P. V. Narasimha Rao :— I have already promised that I will look into the matter and see that something is done. She has no stisfaction and she wants to raise it again.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— ముఖ్యమంత్రిగారు సమాచారం తెప్పించి హౌస్‌లో చెబుతాను అని నాకు చెప్పారు. నేను 24 న యిది యిచ్చాను, వారు నాకు 26 వ తేదీన చెప్పారు. ఇంతవరకూవారు తెప్పించలేదు, తరువాత నేను చూస్తాను అంటే వారేమి చూస్తారు ? వారి చుట్టూ ఎప్పుడూ ఐదువందలమందో, వేయిమందో వుంటారు, వారిని కలవాలంటే మాకు టైమ్ వేస్ట్. ఈనాడు వారు బాధలో వున్నారని చెబుతుంటే వారు నేను అప్పుడే చెప్పేనుకదా అంటే దాని అర్థం ఏమిటి ?

శ్రీ పి. వి. నరసింహారావు:— ఇప్పుడు నేను కనుక్కుంటాను. చాలా దూరం నుంచి సమాచారం రావాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— భువనగిరి తాలూకా హుసేనాబాదులో హరిజనులను హరాస్ చేస్తున్నారు, గవర్నమెంటు భూమికి పట్టా అయింది. ఎవరి పేర్లో వున్నాయి, 12 మంది వున్నారు. ఆ 12 మందిని కూడా హరాస్‌మెంటు చేస్తున్నారు. మొన్న నేను యిక్కడ చెప్పిన తరువాత తహసీల్దారు వారందరినీ పిలిపించి....

శ్రీ పి. వి. నరసింహారావు :— అక్కడ యాక్షను ప్రారంభమైంది....

(8) re :—Implementation of the recommendations of Andhra Pradesh Official Languages Committee.

Mr. Speaker :—Sri Vavilala Gopalakrishnayya has given the following notice under Rule 341 of the Assembly Rules :

"Will the Chief Minister be pleased to state about the implementation of the recommend tions of the Andhra Pradesh Official Languages Committee presided over by the Hon'ble C. M.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, జిల్లా లెవెలులో వెంటనే అమలు చేయమని కోరాము. అసెంబ్లీలో తెలుగులోనే జవాబులు చెప్పాలి తప్ప యింకొక భాషలో చెప్పకూడదని కోరాము. కమిషను వేయాలన్నాము. టైపు రైటర్సు ప్రతి జిల్లాకూ పంపించాలన్నాము. స్టేటు లెవెలులో త్వరగా చేసే ప్రయత్నం చేయాలన్నాము. ఎంతవరకు చేశారు ? కమిషను విషయం ఏంతవరకు వచ్చింది ?

శ్రీ పి. వి. నరసింహారావు:—రూలు 341 క్రింద యింత పెద్దది ఎట్లా చెప్పడానికి వీలవుతుంది ? కావాలంటే నేనొక స్టేటుమెంటు యిస్తాను. ప్రెస్ స్టేటుమెంటు కొద్ది రోజులలోనే యిస్తాను. I cannotg ive it to the Assembl y. కమిషను విషయం కూడా ఎగ్జామిన్ చేస్తున్నాము. కమిషను వేద్దామనుకున్నాము.

(9) re :—Arrest of one person in the Office of Secretary, Communist Party (Marxist), Suryapet.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, మొన్న 30 వ తేదీ రాత్రి సూర్యాపేట తాలూకా సెక్రటరీ ఆఫీసులో శ్రీ భీమ్‌రెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి అనే అతను పడుకొని వుండగా తుంగతుర్తి సబ్ యిన్‌స్పెక్టరు వచ్చి అరెస్టు చేయడం జరిగింది. ఆ సబిన్స్‌పెక్టరు యిదివరనుంచీ కూడా చాలా అన్యాయాలు చేస్తున్నాడు. ఇదివరకు కూడా శాసనసభాముఖంగా కంప్లయింట్సు తీసుకురావడం జరిగింది. ఆయనమీద యాక్షను తీసుకుంటాము, ఆయనను ట్రాన్స్‌ఫరు చేస్తాము అని చెప్పారు. కానీ జరగలేదు. ఆయన కక్ష తీర్చుకోవాలనే దృష్టితో ఏదో విధంగా హరాస్ చేయడం జరుగుతున్నది తాలూకా కార్యదర్శిగా ఆఫీసులో పడుకొనివుండగా వచ్చి తీసుకుపోవడం జరిగింది. దీనిమీద కూడా ముఖ్యమంత్రిగారు సమాచారం తెప్పించుకున్నట్లు లేదు.

శ్రీ పి. వి. నరసింహారావు :—కేసు రిజిస్టరు చేసి తీసుకువెళ్లారా— ఆర్డినరీ కోర్స్ ఆఫ్ లా ప్రకారం చేశారా లేక ఏమీలేకుండా కక్ష తీర్చుకోడానికని పట్టుకు పోయారా ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ముందు పట్టుకుపోయారు తరువాత కేసుపెట్టితే పెట్టవచ్చు కదా. ఇదే సభలో యిదివరకు వెంగళరావుగారు కూడా అవసరమైతే ట్రాన్స్‌ఫరు చేస్తామని చెప్పారు. కానీ చేయలేదు. ఈ నోటీసుకూడా గవర్నమెంటు దృష్టికి పోయినట్లు లేదు.

శ్రీ పి. వి. నరసింహారావు :—వారు 30 వ తేదీ రాత్రి జరిగిందంటున్నారు. 1 వ తేదీన నోటీసు యిచ్చి వుంటారు. సమాచారం తెప్పించుకోడానికి టైము పట్టు తుంది కదా.

శ్రీ సి. జంగారెడ్డి :—పాయింటు ఆఫ్ ఆర్డర్ సర్. రూలు 341 క్రింద 24 న, 25 న తీసుకొని ప్రభుత్వమునకు పంపించిన తరువాత వాటికి జవాబు రాకపోతే ఎవరు బాధ్యులు అవుతారు. దానికి బాధ్యత ప్రభుత్వము మీద వుంటుందా లేదా ?

డా. టి. ఎస్. మూర్తి (వరంగల్లు) :— స్పీకర్ అడ్మిట్ చేసిన తరువాత క్వశ్చను చేసే రైటు ఎవరికి వుంది ?

Mr. Speaker :—The Member cannot question it. I have admitted it. The Chief Minister has replied to the cxtent information is available.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—విచారణ చేస్తామనేది చెప్పాలి కదా.

శ్రీ పి. జంగారెడ్డి:—సమాధానము రాకపోతే రూలు 341 వల్ల లాభము ఏమివుంది? అక్కడ ఏమి జరిగినదో ఇన్ఫర్మేషను రావాలి కదా. 30 వ తేదీనాడు పట్టుకుపోయారు. వారు వచ్చారా ఏమి జరిగింది; ఇన్ఫర్మేషను రావాలి కదా.

శ్రీ పి. వి. నరసింహారావు:— రూలు 341 వ్యవహారము ఏమి జరిగింది నేను కనుక్కొంటాను. I will report to the Assembly today itself.

(10) re ;—Unemployment of workers consequent on the closure of Tirupathi Cotton Mills.

Mr. Speaker ;—Sri Eswara Reddi has given notice of an urgent matter under Rule 341 of the Assembly Rules regarding the closure of Tirupathi Cotton Mills, Renigunta and consequent unemployment of 1200 woikers and requesting it to be declred as Relief undertaking fit to be taken over by the National Textile Corporation.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి):— అధ్యక్షా, తిరుపతి కాటన్ మిల్స్ రేణిగుంటలో వున్నది. రాయలసీమలో సుప్రసిద్ధమైన మిల్. 1200 స్పిండిల్స్‌తో నడిచేది. ప్రతి సం॥రం 12 లక్షలు ఆదాయము వచ్చే మిల్లు. ఫైనాన్షియల్ పొజిషన్ వల్ల సిక్ మిల్ కావడం జరిగింది. కొన్ని మహజర్లు ముఖ్యమంత్రిగారికి, ఇండస్ట్రీస్ మినిష్టరు గారికి, కేంద్ర మంత్రి మొయినుల్ హక్ చౌదిరిగారికి, యల్. యన్. మిశ్రా గారికి ఇచ్చాము.

శ్రీ జె. చొక్కారావు (కరీంనగర్) :— కేంద్ర మంత్రిగారికి తెల్పడము జరిగింది. వారు సానుభూతితో చూసి త్వరగా నిర్ణయము చేస్తామని తెల్పడము జరిగింది.

(11) re :- Implementation of housing Schemes for Harijans at the district level.

Mr. Speaker:— Sri K. Muniswami has given notice of an urgent matter under Rule 341 of the Assembly Rules regarding the implementation of housing schemes for Harijans and Girijanas pending at the district level.

I will take it up afterwards because the Minister for Co-operation is not presentin the House.

(12) re :-Non-implementation of pay-scales in respect of Drawing Instructors of Industrial Training Institutes.

Mr. Speaker :— Sri C. V. K. Rao has given notice of an urgent matter regarding non-implementation of pay-scales in respect of Drawing Instructors of Industrial Training Institutes as per G. O. Ms. No. 1113 dated 7-9-1961.

Sri P. V. Narasimha Rao :— It is under Labour. Department We wil examine it.

శ్రీ సి. వి. కె. రావు :— ఆ. జీ. ఓ. ఇంప్లిమెంటు కాలేదు. ఎగ్జామిన్ ఏమిటి ?

Sri P. V. Narasimha Rao :—In G. O. Ms. No. 1113, General Administration (Rules) Department, dated 7-9-1961 recruitment rules were issued to the various categories of posts including Drcwing Instructors in the ITIs in the Andhra Pradesh Technical Education Subordinate Services. As per G.O. Ms. No. 173, dated 13-6-1969 revised pay scale of Drawing Instructors in the Industrial Training Institutes is Rs. 150-300. Representation has been received from the Drawing Instructors of the Industrial Training Institutes relating to their promotions, scales of pay etc. The matter is under examination.

(13) re :-Construction of Houses for Scheduled Castes, Tribes, and Denotified Tribes.

Mr. Speaker :— Sarwasri Rajab Ali, P. Subbayya and others have given notice of an urgent matter under Rule 341 of the Assembly Rules regarding the Scheme of constructing houses to the Scheduled Castes and Seheduled Tribes and Denotified Tribes and collection of huge amounts by way of share capital from several districts and selection of only 3,000 members out of 16,000 members who have deposited mcney in Khammam district.

శ్రీ మహమ్మద్ రజబలీ (ఖమ్మం) :—అధ్యక్షా. ఈ కాంపెయిన్‌లో గ్రామాలకు గ్రామాలు కదిలి లక్షల రూపాయలు బ్యాంక్‌లో కట్టారు. ఒక్కొక్క గ్రామానికి ఒక చలానా రూపములో కట్టడము జరిగింది. స్టేటు వ్యాప్తముగా 70 వేల ఇళ్లు జిల్లాకు 3 వేల ఇళ్లు పరిమితమై వున్నవి. పీకర్ సెక్షన్సు నుంచి వసూలు చేసిన డబ్బు ఎవరికి యివ్వాలో అంతుపట్టలేని స్థితిలో యివ్వాలని కొంతమంది, యివ్వకూడదని కొంత మంది డిఫరెంటు ఒపీనియన్స్ కమిటీ ప్రొసీడింగ్స్‌లో వచ్చినవి. ఇళ్లు ఎవరికీ కట్టలేదు అనేది వెరిఫై చేసి డబ్బు వాపసు యిప్పించాలి అని కోరుచు

న్నాను. ఖమ్మం జిల్లాలో 16 వేల మందికి 3 వేల మందికే యిస్తున్నారు కాబట్టి మిగతావారికి డబ్బు తిరిగి యిప్పించాలని మనవిచేస్తున్నాను. లేకపోతే గవర్నమెంటు బదనామ్ కావడానికి వీలు వుందని మనవిచేస్తున్నాను. డిస్ట్రిక్ట్ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫార్మేషన్ జరిగింది. దానితో అభిప్రాయ భేదాలలో కూడిన నిర్ణయాలు చేయటం జరుగుతున్నది. ఈ డబ్బు అలావుంచుకొంటే ప్రభుత్వానికి నష్టం వస్తుంది. ప్రభుత్వంపై బదనామి ఎక్కువ అవుతుంది. 72 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇవ్వటం లేదని అనుకొనే అవకాశంవుంది. డబ్బు ఇవ్వటం 3 వేలవరకు పరిమితిపెట్టి మిగిలింది. వెంటనే ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అన్ని జిల్లాలలోనూ ఇదే సమస్యవుంది.

శ్రీ పి. సుబ్బయ్య:—హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ రూల్స్ ప్రభుత్వం తయారుచేసిందా, లేదా ? అన్ని జిల్లాలలో డబ్బు వసూలు చేశారు. ఆ చేయటం కూడా రేషనల్‌గా చేయకుండా ఒకే రసీదులో అందరిదీ కట్టించుకోవటం జరిగింది. ఇప్పటికైనా మీరు అనుకొన్న స్కీమును ఏవిధంగా అమలు జరుపుతారు ? ఎంత కాలంలో అమలు జరుపుతారు ? జిల్లాలవారీగా ఎన్ని కేటాయిస్తారు ? కేటాయించని వారికి డబ్బు తిరిగి ఇస్తారా లేదా? ఈ సమస్యలన్నిటికి సమాధానమిస్తే సరిపోతుంది.

శ్రీ పి. వి. నరశింహారావు :— ఇప్పుడు ప్రతి జిల్లాకు 2 వేలు, 3 వేలు 4 వేలు చొప్పున ఇవ్వటం జరిగింది. అయితే ఒకటికంటే అవసరంగా షేర్ కేపిటల్ వసూలు చేసివుంచినట్లయితే 4 వేల ఇండ్లు ఎవరివి, ఏ గ్రామంలో ఎక్కడ ఏవితీసు కొంటున్నారనేది నిర్ణయం అయిన తరువాత. వారి షేర్ అమౌంట్ మన దగ్గర వుంచుకోవాలని లేదు. ఎవరికోసం ఇండ్లు కట్టబోతున్నారు, ఎవరికి తిరిగి ఇవ్వటం అనేది అప్పుడు నిర్ణయం జరుగుతుంది. 10 రూపాయలు వసూలు చేసి మన దగ్గర వుంచుకోవాలనే ఉద్దేశం లేదు. ప్రాపర్ టైమ్‌లో తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—ఏ జిల్లాకు ఎన్ని తీసికొన్నారో చెప్పండి.

శ్రీ పి. వి. నరశింహారావు :— ఎప్రాక్సిమేట్ నెంబర్ ఆఫ్ హౌసెస్ :— శ్రీకాకుళం 2858, విశాఖపట్టణం 2942. ఈస్ట్ గోదావరి 4001, వెస్ట్ గోదావరి 2491, కృష్ణ 1863, గుంటూరు 1240, ఒంగోలు 1237, నెల్లూరు 2810, చిత్తూరు 4125, కడప 1803, అనంతపూర్ 3003, కర్నూలు 2178, మహబూబ్‌నగర్ 2938, హైదరాబాదు 3246, మెదక్ 2081, నిజామాబాద్ 1619, ఆదిలాబాద్ 3162, కరీంనగర్ 3253, వరంగల్లు 2307 ఖమ్మం 3118, నల్గొండ. 2975.

Sri Poola Subbiah :—What is the criteria adopted ?

Sri P. V. Narasimha Rao :—The number of houses that can be built with Rs. 10 crores is 55, 546, each house costing Rs. 1,800/. Therefore, the total amoun; of the share capital that we shall collect from the beneficiaries will be approximately Rs. 5.55,000. The Government while allocating an amount of Rs. 1 crore towards share capital and share capital loan have allocated the amount in the ratio of 35:20:45 as between Coastal Andhra, Rayalaseema and Telengana This ratio eomes to 7:4:9 and accordingly the amount of Rs. 10 crores was also apportioned in the same ratio as between the three regions. Thus. Coastal Andhra gests Rs. 350 lakhs; Rayalaseema Rs. 200 lakhs and Telengana Rs. 450 lakhs. In making district-wise allocation of these funds, the combined population of scheduled casts and scheduled tribes in the district in relation to the combined population of the scheduled castes and scheduled tribes in the concerned region has been taken as the criterion.

శ్రీ ప్రగడ కోటయ్య:— ఇటీవల సెప్టెంబరు నెల 17 వ తేదిన ప్రభుత్వం వారు జి. ఓ. ఇస్యూ చేసారు: అక్యుపేషన్ గ్రూప్స్‌కు పాటర్స్, బార్బర్స్. వాషర్ మెన్, వీవర్స్ మొదలైన వారికి 15% ఇస్తామని చెప్పారు. కలెక్టర్ల స్థాయిలో అటు వంటి ఇన్‌ఫర్‌మేషన్‌లేదు. మంత్రిగారు డిక్లేర్‌డ్ స్టేటుమెంటు యిస్తామనిచెప్పారు.

శ్రీ పి. వి. నరసింహారావు:— 15% చేయాలని ఇన్‌స్ట్రక్షన్స్ కూడాఇవ్వటం జరిగింది.

Srl Pragada Kotaiah:— And what procedu.e is being adopted for that? Byelaws will have to be amended, because, as it is, there is no provision for the occupational groups to become members of the district primary societies and therefore the byelaws will have to be amended. That is what the District Collectors have already stated.

శ్రీ పి. వి. నరసింహారావు:— దానికి కూడా ఇన్‌స్ట్రక్షన్స్ పోయాయి.

(Sri G. Venkata Reddy in the chair)

శ్రీ రజబలి:— జిల్లావారి ఎన్ని ఇండ్లు ఇచ్చామని చెప్పారు? ఎప్పుడు ప్రారంభిస్తారు?

శ్రీ పి. వి. నరసింహారావు:— L.I.C. వారు ఇచ్చేడబ్బు మ. చేతికి. రాష్ట్ర ఫెడరేషన్ దగ్గర మన గవర్నమెంటు ఇచ్చిన 98 లక్షలు వున్నాయి. తొందరలో పని ప్రారంభించబోతున్నామని చెప్పారు. కలెక్టర్లకు అందరుకూ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వ టం జరిగింది.

(14) re :— Blocking the highway near Gannavaram in Krishna Dt. by the Sub-Inspector of Police.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు):— అధ్యక్షా, ఇది విచిత్రమైన సంఘటన సుమారు 20 సంవత్సరాల క్రిందట పంచాయితీచేత రోడ్డు వేయబడింది. పోలీసు కాలనీకి ఉత్తరం వైపువున్నరోడ్డు హైస్కూలుకు, హాస్పిటల్‌కు, మంచినీటి చెరువుకు ప్రజలు వెళ్ళేరహదారి. 30 వ తేది ఉదయం పోలీసు సబ్ ఇన్స్‌పెక్టర్ తన సిబ్బందితోవెళ్ళి ఆరోడ్డుకు అడ్డంగా ముళ్ళకంపవేసి ఆరహదారికి అడ్డుకట్టారు. ఆవిషయం స్థానిక పంచాయితీలోకి నోటీసు ఇవ్వబడలేదు. స్థానిక సర్పంచ్‌తో సంప్రదించటం జరగలేదు. ప్రజలు, విద్యార్థులు 20 సంవత్సరాలనుండి వాడుతున్న ఈ రహదారిని అడ్డుకట్టిన ఆ పోలీసు సబ్ ఇన్స్‌పెక్టర్ చర్య నిరశించతగింది. ప్రజలు నిరసన తెలియచేస్తేవారిని బండ బూతులుతిట్టడం, దౌర్జన్యం చేయటం జరుగుతున్నది. దీనిపై వెంటనేచర్యతీసికొని ఆ అడ్డంకును తొలగించి ఆ సబ్ ఇన్స్‌పెక్టర్‌పై యాక్షన్ తీసుకోవాలని ముఖ్యమంత్రిగారికి కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :— ఇది నిన్ననే వచ్చింది. We will take action.

(15) re:— Release of rebate arrears to th Weavers' Societies.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, ఒక కోటి రూపాయలు యీ చేనేత సొసైటీలకు రిబేటుక్రింద రావలసివుంది. ప్రభుత్వము రిబేటును రిలీజ్ చేయనందువల్ల గుడ్డ నిలువ వుండిపోయి, పెట్టుబడిలేక నేయించడము మానివేశారు. దానివల్ల ప్రస్తుతము కరువుకుతోడు, పనిలేకుండా తిండికి చచ్చే పరిస్థితిని చేనేతపారిశ్రామికులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వము దానిని ఎందుకు రిలీజ్‌చేయడము లేదు. పోయినసారి శాసనసభలో చర్చకు వచ్చినప్పుడు వెంటనే రిలీజ్ చేస్తామని చెప్పారు. ఇప్పటికి రిలీజ్ చేయకపోవడము అంతే యింతకంటె ఘోరము మరొకటిలేదు. అస్తమానము వీకర్ సెక్షన్స్ గురించి ఆలోచన అంటారు. తీరా అమలులోనేమో హయ్యర్ సెక్షన్స్ గురించి ఆలోచనవుంటే ఎట్లా? అందుకని వెంటనే రిలీజ్‌చేస్తారా లేదా అనేది మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. వెంచురామానాయుడు:— అధ్యక్షా, 1-4-71 నాటికి రిబేటు బకాయీలు సుమారు 42 లక్షల 50 వేలు మాత్రము వుంది. ఒక కోటి రూపాయలుకాదు. సెప్టెంబరులో 20 లక్షలు ప్రభుత్వమువారు యిచ్చారు. త్వరలో 15 లక్షలు రిలీజ్ చేయబడుతాయి. ఇకపోతే ఏడున్నరలక్షలు మాత్రము వుంటుంది. ఆమొత్తము మాత్రము సహకార సంఘాలు, ప్రభుత్వానికి యివ్వవలసినదానితో చెల్లు పెట్టుకోవలసిందని డైరెక్టరు ఆఫ్ హ్యాండ్లూమ్సుగారు ప్రపోజల్స్ పంపించారు. ఆ విషయము ప్రభుత్వము ఆలోచిస్తోంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— సహకార సంఘాలు యివ్వవలసిన బకాయల క్రింద ప్రభుత్వం పట్టుకుంటే ఎట్లా? అసలు గుడ్డ నిలవ వుండిపోయింది. బాకీల క్రింద పట్టుకోవడము ధర్మంగాదు.

శ్రీ పి. కోటయ్య:— ప్రభుత్వము రిలీజ్ చేసింపంటున్నారు. రిలీజ్ చేయడము అంటే ఒక రిలీజ్ ఆర్డరుపంపిస్తారు. కాని రిలీజ్ ఆర్డరును ఆధారము చేసుకొని రాష్ట్రములో వున్నటువంటి ప్రైమరీ సొసైటీస్ రిబేట్ క్లేమ్స్ అన్ని ఎప్రూవ్ చేసిన దాని ప్రకారము ప్రైమరీ సొసైటీస్‌కు యివ్వాలి. కాని యీ రోజువరకు ఒక పైసాకూడాయివ్వలేదు. ఎందుకంటె యీప్రభుత్వము అనేది, డైరెక్టరు ఆఫ్ హ్యాండ్లూమ్స్, లేకపోతే సెక్రటేరియట్ డిస్ట్రిక్ట్ హెడ్స్, ఎవరోకూడా తెలియకుండావుంది. డబ్బుయిచ్చి 4 మాసాలు అయింది. దానికి ఏమిచేస్తున్నారంటే, 10,11 లక్షలు డైరెక్టరు ఆఫ్ హ్యాండ్లూమ్స్ మినహాయించుకోడానికి చూస్తున్నారు. వారు గ్రూపు యిన్సూరెన్సు అని ఒక స్కీము పెట్టారు. లాటరీస్ కంటే అన్యాయము. 60 సంవత్సరాల లోపు చచ్చిపట్లయితేనే ఆ గ్రూపు యిన్సూరెన్సు బెనిఫిట్ వస్తుంది. 60 సంవత్సరాలు డబ్బు కట్టినప్పటికి వారికి ఒక పైసా రాదు. ఎందుకంటే 60 సంవత్సరాల లోపల వాడు చావాలి. డైరెక్టర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్‌వారు పెట్టిన స్కీము ప్రకారముగా దానికి 35 వేలమంది చేరాలని యీ పది లక్షల రిబేటును మినహాయించుకోవాలనే కుట్రతో యిప్పటికి డబ్బు యిచ్చి 4 మాసాలుఅయినా రిలీజ్‌చేయకుండా వున్నారు. వెంటనే దానిని డిస్బర్స్‌చేయిస్తారా, without any relation to the Group Insurence Scheme.

శ్రీ ఎన్. వెంకటరామానాయుడు:— గ్రూపు యిన్సూరెన్సుకు దీనికి ఏలాంటి సంబంధం లేదు. 15 లక్షలు త్వరగా రిలీజ్‌చేస్తున్నాము. ప్రైమరి సొసైటిస్‌కు కూడా రిలీజ్ చేస్తారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— రిలీజ్ చేసిన అమౌంటు అందలేదు.

శ్రీ పి. కోటయ్య:— 4 మాసాలు అయింది, అలాగే వుంది. It is being delayed. Who is responsible for the delay The amount was actually released by the Finance Department some 4 months back. Why was the amount still kept with the Director of Handlooms. Kindly explain that.

శ్రీ ఎన్. వెంకటరామానాయుడు:— డైరెక్టరు దగ్గుర ఎందుకు వుంది? రిలీజ్ చేసిన తరువాత నేచురల్‌గా ప్రైమరి సొసైటీస్‌కు పోతుంది.

Sri P. Kotaiah:— It is not released. You are making a false statement the ament is with the Director of Handlooms. The Finance Department has issued the release order.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— కోసము విచారించండి.

Sri P. Kotaiah;— The entire amount is with the Director of Handloom during the past 4 months. I will prove that.

శ్రీ ఎన్. వెంచురామానాయుడు:— డిపార్టుమెంటు రిలీజ్ చేయడముతో డైరెక్టరు ఆఫ్ హ్యాండ్లూమ్స్ రిలీజ్ చేస్తారు.

Sri P. Kotaiah:— No, Sir. The Director has not realeased that amount. It is a wrong statement. ఫైనాన్స్ డిపార్టుమెంటు నుండి రిలీజ్ ఆర్డరు వస్తుంది. దానికి మళ్ళీ బిల్స్ చేసి పాస్ ఆన్ చేసి పంపించాలి. పంపిస్తే గాని వారు యాక్చువల్‌గా డ్రా చేయడానికి వీలులేదు. యాక్చువల్‌గా రిలీజ్ చేయలేదు. The amount is still with the Director of Handlooms.

శ్రీ ఎన్. వెంచురామానాయుడు:— ఫైనాన్స్ డిపార్టుమెంటు రిలీజ్ చేసింది. డైరెక్టర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ రిలీజు చేస్తున్నారు.

Sri P. Kotaiah:— No, Sir. It is with the Director. Pleace contact the Director of Handlooms today. You will find that the amounts were not disbu sed to the primary societies during the past 4 months, though the amount was actually released by the Finance Department.

మిస్టరు చైర్మెన్:— ఫైనాన్స్ డిపార్టుమెంటు రిలీజ్ చేసింది. డైరెక్టరు ఆఫ్ హ్యాండ్లూమ్స్ పెట్టుకొని వున్నాడు. అది బెనిఫిసియరీస్‌కు అందడము లేదు. Please contact the Director and see that it is immediately released to the beneficiaries.

శ్రీ ఎన్. వెంచురామానాయుడు:—ఎవరికి పోయేదివారికి పోతుంది. ప్రైమరీ సొసైటీస్‌కు యివ్వకుండా వారు ఎందుకు పెట్టుకొంటారు.

Sri P. Kotaiah:— I am making a categorical charge, and I will prove it.

Mr. Chairman:— Please see that is is released.

శ్రీ పి. కోటయ్య :—341 క్రింద యిచ్చినప్పుడు ఫైనాన్స్ డిపార్టుమెంటు రిలీజ్ చేయడమే కనుగొనవలసిందా? యాక్చువల్ బెనిఫిసియరీస్‌కు డిస్బర్స్ చేశారా లేదా అనేది విచారించి స్టేటుమెంటు చేయాలా లేదా అనేది నేను అడుగుతున్నాను. ఫైనాన్స్ డిపార్టుమెంటు రిలీజ్ ఆర్డరు వుందంటే సరిపోతుందా? సొసైటీస్‌కు పంచాలా లేదా?

శ్రీ ఎన్. వెంచురామానాయుడు :—20 లక్షలు ఫైనాన్స్ డిపార్టుమెంటునుంచి డైరక్టరు ఆఫ్ హ్యాండ్లూమ్స్‌గారికి యివ్వడం అయింది. వారు త్వరగా యిస్తారు.

Mr. Chairman :—Please see that it is released.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—వేలమంది కడుపుమంటతో చస్తుంటే మీరు యిక్కడ ఫిడేలు వాయించుకుంటూ కూర్చుంటే ఎట్లా?

మిస్టర్ చైర్మన్ :—మీరందరు లేచి నిలబడి మాట్లాడితే ఏమి ప్రయోజనము ఏదైనా పాయింటు రేజ్‌చేసి సమాధానము రాబట్టుకోడానికి ప్రయత్నము చేయండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—తొందరగా రిలీజ్ చేస్తామని చెప్పమనండి.

Mr. Chairman :—Your point is that the amount should be released immediately to the primary societies.

Sri N. Ragava Reddy :—Within what time?

Mr. Chairman:—As early as possible, please consider.

శ్రీ ఎన్. వెంకురామనాయుడు :—డైరక్టరుగారి దగ్గర ఎందుకు వుంటుంది? వెంటనే వారికి యివ్వవలసిందే, ఆయన దగ్గర వుండవలసిన అవసరము ఏమి వుంది?

శ్రీ పి. కోటయ్య :—ఇంటరప్షన్ :

మిస్టరు చైర్మన్ :—కోటయ్యగారు, You have not given notice. You are going to harp on that. The notice is given by Sri Ragava Redcy, and another hon. Member. I am not going to allow any body expt Sri Ragahva Reddy to speak.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—వారు తిండిలేక చస్తున్నారు. ఉపవాసాలు వుంటున్నారు. ఇక్కడ వీరు కాగితాలు వ్రాశారు. చూస్తాము అని ఫిడేలు వాయించే పద్ధతిలో వుంది ఎట్లా? దయచేసి ఆకలి చావులు లేకుండా చూడాలి. అమౌంట్‌ను తొందరగా రిలీజ్ చేయడానికి ప్రయత్నము చేయండి.

మిస్టరు చైర్మన్ :—తొందరగా రిలీజ్ చేయండి.

Sri P. V. Nsrasimha Rao :—This has become one against five' వారు చెబుతూ వుంటే వారి మాటలను వీరు విన్పించుకోవడములేదు. వారు చెప్పారు యింతవరకు If there is anything still to be done we will do it at the earliest.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఎనీథింగ్ అంటే ఎట్లా? డైరక్టరు ఆవ్ హ్యాండ్లూమ్స్ దగ్గర అమౌంట్ వుంది. ప్రైమరి సొసైటీస్‌కు అందలేదు. ఆ సొసైటీస్‌కు యివ్వండి చేది వదిలిపెట్టి, ఎనీథింగ్ అంటే.

మిస్టరు చైర్మన్ :—చెప్పిన పాయింటు పదిసార్లు చెప్తే ఏమి ప్రయోజనము?

శ్రీ పి. వి. నరసింహారావు :—వారు చెప్పారు, వీరు చేయవలసినది చేస్తున్నారు గదా, మేము కనుక్కుంటాము. వెంటనే చేయిస్తామని చెప్పాము గదా.

శ్రీ పి. కోటయ్య :—ముఖ్యమంత్రిగారు ఏమంటున్నారంటే If there is anything to be done అంటున్నారు. Nothing was done in that regard.

శ్రీ పి. వి. నరసింహారావు :—అది గాదు మీరు అన్నారు గదా ఏమి చేయ లేదని, ఏమి చేయకపోతే వెంటనే చేయిస్తామని చెబుతున్నాము.

Sri Pragada Kotaiah :—That is what we we want.

16. Early considerarion of A. P. Agricultural University (Amendment) Bill.

Mr. Speaker:—Sri T. Purushotham Rao has givin notice under Rule 341 of the Assembly Rules re: "For not inclusion of the A. P. Agricultural university Amendment Bill in the Business of the A.P. Legislative Assembly though the Bill is passed unanimously and submetted by the Regional Committee to the House on 23rd November 1971 causing great frustration among the transferred employees of the A. P. Agricultural University roughly 3500."

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—ఇది రీజనల్ కమిటిలో పాస్ అయిన తరువాత గౌరవ మంత్రిగారు కూడా ఈ శాసనసభలోనే ఈ బిల్లును తీసుకొని వస్తామనే అభిప్రాయం అప్పుడు ఇచ్చారు. ఈ బిల్లును ఇక్కడికి తీసుకొని రాక పోవడంవల్ల ఈ యూనివర్శిటి ఉద్యోగులలో చాలా విచారకరంగా ఉంది. ముఖ్యంగా వారికి లాభాలు జరగడంలేదు. మీరు ఈ బిల్లును ఇప్పుడు తీసుకొనిరాకపోతే ఎట్లా? ఆర్డినెన్సు ద్వారా గాని మరే విధంగానైనా కొని తీసుకొని వస్తారా? 1. ఫోర్తుప్లానులో సూచించినటువంటి యు. జి. సి స్కేల్సు వాళ్ళకు ఇవ్వడం లేదు, రెండోది 1969లో రివైజు చేసిన స్కేల్సు ఏవైతే ఉన్నాయో అవి కూడా వారికి ఇవ్వడం లేదు. 3. మన ప్రభుత్వం పెంచినటువంటి డి. ఏ. హెచ్. ఆర్. ఏ ఆ సౌకర్యాలు కూడా వారికి కలగడంలేదు. కాబట్టి ఈ బిల్లును తీసుకొని రాకపోవడం వల్ల వారికి ఆ నష్టం జరుగుతున్నది. దీనిని ప్రత్యామ్నాయంగా వాళ్ళకు ఈ సౌకర్యాలు కలుజేస్తారా?

శ్రీ కాకాని వెంకటరత్నం :—రీజనల్ కమిటివారు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సవరణ బిల్లును 22-11-1971 వ తేదీన పాస్ చేసి 26-11-1971 వ తేదీన శాసనసభకు సమర్పించారు. వారు కొన్ని సవరణలు చేశారు. ఆ సవరణ సవరణలతో మూడవ సవరణ ఆమోదించిన ఎడల కొన్ని చిక్కు సమస్యలు ఎదురు అవుతాయని విశ్వవిద్యాలయం వారు అభిప్రాయపడ్డారు. అందువల్ల లీగల్ ఒపీనియన్‌కు పంపబడినది. ఆ లీగల్ ఒపీనియన్‌వారి వద్దనుంచి ఇంకా అందలేదు. అందువల్ల ఆ సవరణ బిల్లును ఈ అసెంబ్లీ సమావేశంలో ప్రవేశ పెట్టడానికి అవకాశం లేకపోయినది.

శ్రీ టి. పురుషోత్తమరావు :—వారికి ప్రత్యామ్నాయంగా ఈ సౌకర్యాలు ఆర్డినెన్సుద్వారా ఏమైనా కలుగజేస్తారా? లేకపోతే వచ్చే శాసనసభలో ప్రవేశ పెడతారా?

శ్రీ కాకాని వెంకటరత్నం :—లీగల్ డిపార్టుమెంటునుంచి వచ్చేంతవరకూ ఏమీ చేయడానికి వీలులేదు.

17. re: Non-implementation of revised pay-scales in respect of work-charged establishment in Nagarjunasagar Dam.

Mr. Chairman :—Sri R. Mahananda has given notice unde, Rule 341 saying that the benefits of the revised pay scales under G O. No. 38 PWD dated 9-11-1970 were not implemented in the case of work-charged establishment under NS project and that thousands or workers were deprived of the benefit under the said G. O.

శ్రీ ఆర్. మహానంద :—ఈ జి. ఓను ప్రభుత్వంవారు 1970 లోనే ఇచ్చారు. 19-3-1969 నుండి రెట్రాస్పెక్టివ్‌గా వర్కు ఛార్జిడు వాళ్ళకు కూడా ఇమ్మనిచెప్పారు. కాని ఈ నాగార్జునసాగర్ లెఫ్టు బ్యాంకుకు సంబంధించినంతవరకూ ఆ జి. ఓను అమలు జరిపారు. లోగడ ఒక సంవత్సరంనుంచి కూడా రెట్రాస్పెక్టివ్‌గా రావలసినవి కూడా ఇచ్చారు. కాని అదే జి. ఓని రైట్ బ్యాంకుకు అమలు జరుపకుండా మళ్ళీ క్లారిఫికేషన్సుకు గవర్నమెంటుకు వ్రాస్తూ ఉంటే ఎలా? ఈ వర్కు ఛార్జిడు పీపుల్ నాగార్జునసాగర్‌లోనే దాదాపు రెండు వేలదాకా ఉన్నారు. ఇది సీలేరు, శ్రీశైలం మిగతా వాటిలో కూడా అమలు జరగడం లేదు. ప్రభుత్వంవారు ఇచ్చినటువంటి జి. ఓని పక్షపాతం లేకుండా తొందరగా అమలు పరిచేటటువంటి పరిస్థితి చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—ఇందులో పక్షపాతం లేదు. ఆంధ్రా తెలంగాణా లేదు రైట్ లెఫ్టు లేదు. ఈ వర్కు ఛార్జిడు స్కేల్సు డి. ఎ. మెర్జి కాకముందు ఒక స్కేల్సు ఉన్నాయి. 80. ఆఫ్ ది డి. ఏ పేకా మెర్జిచేసిన తరువాత కొన్ని స్కేల్సు ఏర్పడ్డాయి. ఆ ఏర్పడేటప్పుడు వేరియస్ స్కేల్సుని స్టాండర్డైజు చేశారు. పాత స్కేల్సు వాళ్ళు ఎవరైతే ఉన్నారో వారిని ఆప్టు చేసుకోమన్నారు. కొంతమంది చేసుకున్నారు. ఎవరికి అది ఫిటింగు కాలేదో వాళ్ళు ఆ పాత స్కేల్సునే కంటిన్యూ అవుతున్నారు. తరువాత ఈ స్టాండర్డు అయిన స్కేల్సుని రివైజుచేశారు. అవి ఆటోమాటిక్‌గా రివైజు అయినాయి. ఎవరి స్కేల్సు అయితే మెర్జర్ ఆఫ్ ది డి. ఏ స్కేల్సు ఉన్నాయో, వాళ్ళకు స్టాండర్డు స్కేల్సు రాలేదో వాళ్ళకు రివైజు చేసిన లాభం రాలేదు. అని అది ఇప్పుడు గవర్నమెంటు ఆలోచిస్తుంది.

శ్రీ ఆర్. మహానంద :—జి. ఓలో వారు ఏమి చెప్పారంటే Particulars should be obtained in triplicate as expeditiously as posible for their approval and in any case not later than 31-12-19,0 అవి అన్ని తయారు చేసి పెట్టమంటే అవి అన్నీ తయారు చేయకుండా ఉంటే ఎలా? Is it not clear in the G. O. itself? సంవత్సరం గడిచినా ఈ పర్టిక్యులర్సు అన్నీ పంపినట్లు కనిపించలేదు

తయారు చేయమని ఉన్నది. ఈ జి. ఓలోనే 31-12-1970 తోగా తయారు చేయాలనికూడా ఉంది.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—ఆ జి. ఓను చూసి ఆ జి. ఓ ప్రకారంగా అమలు పరచడానికి ప్రయత్నం చేస్తాను.

18. re: Irregular nomination of a Contractor for construction of acqueduct under Nagarjunasagar.

Mr. Chairman :—Sri C. V. K. Rao has given a notice regarding the irregular nomination of a contractor for the construction of acquaduct under Nagarjunasagar.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—అది ఏమీ లేదు.

శ్రీ సి. వి. కె. రావు :—మంత్రిగారు చేశారని నాకు అథంటిక్ ఇన్ఫర్మేషను ఉంది.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—నేను నామినేషను వేస్తే మళ్ళీ ఈ అసెంబ్లీలో కనిపించను. ఫంక్షను చేసిన మాట నిజమే. కాని ఈ కాంట్రాక్టు నామినేషను చేశారని అనడం పొరపాటు. టెండర్సు పిలవడం జరిగింది. 7. 8 టెండర్లు వచ్చాయి. లోయెస్టుకు ఇవ్వడం జరిగింది.

శ్రీ సి. వి. కె. రావు:—అథంటిక్ ఇన్ఫర్మేషను ఉంది కాబట్టి నేను అడుగుతున్నాను. ఎంతమంది కాంట్రాక్టర్సు వచ్చారు. అందులో లోయెస్టు ఎవరు హయ్యెస్టు ఎవరు ఆ ఇన్ఫర్మేషను చెప్పండి.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—ఏడుగురు కాంట్రాక్టర్సు టెండర్సు పెట్టారు. హయ్యెస్టు రు. 1,21,000 లు. లోయెస్టు రు. 92,366. కాబట్టి లోయెస్టు పెట్టిన గాయత్రి ఇంజనీరింగు అండ్ కంపెనీకి ఇచ్చాము.

(19) re :—Non issue of monthly bills by State Electricity Board and insisting payment of two yearsdues at a time in Uppal.

Mr. Chairman :—Sri Badri Vishal Pitti has given the following motion :

"హైద్రాబాదులోను ఉప్పలలోను గత రెండు సంవత్సరముల నుండి ఇవ్వవలసిన విద్యుచ్ఛక్తి బిల్లులను ఇవ్వకుండా రెండు సంవత్సరముల బిల్లులను ఒకేసారి అందించి రెండు సంవత్సరముల బకాయిలు కట్టమని లేనిచో జరిమానా విధిస్తామని విద్యుచ్ఛక్తి బోర్డువారు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు."

Mr. Pitti is not present. We will proceed to the next one.

Sri Poola Subbiah :— I rise on a point of order. When the member is absent, the Minister has to read the statement.

Mr. Chairman :—That is followed only for Call Attentions. Under Rule 341, if the member is absent, the Minister need not read the statement.

Sri Poola Subbiah :—If is a convention. The answer has to be read, Sir.

Sri K. Govinda Rao :—Once it it is admitted, it becomes part of our agenda and the answer must be read out.

Mr. Chairman :— Although the rule is very clear, I propose to be very liberal and I will allow the Minister to make a statement-

Sri V. Lrishnamoorthy Naidn :— In the distributions Uppal. Malkajigiri and other surrounding villages, bills are servod by post. and collections effected by Bill Collectors. Bills are served by post to consumers every month and Bill Collectors are deputed to effect collections. However, the arrears due from the consumers are increasing as timely payments are not made by consumers. Collections of every due bills are not effected in time in these distributions resulting in heavy accumulation of arrears from the consumers. In order to realise the dnes from the consumers. specal, notices have been given to the consumers requesting them to pay their bues which have been lyiug outstanding. It is not a fact that bills are not served every month to the consumers. It is these special noties served on the consumers requesting them to pay the long outstanding arrears giving month-wise details with threat of disconnection that caused annoyance to the consumers. Had timely payments been made by the consumers, this siuation would not have arisen. However, where the consumers approached the Deputy Chief Accountant (Electricity) Revenue or the Superintending Engineer expressing the difficulty in paying the entire arrears in one lumpsum, the facility hf payment oy instalments is being extended. It is ascertained that in one case instalment facility has been denied.

(20) re :-Drainage connections to houses in Chilakalaguda Area

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, చిలకలగూడ ఏరియాలో అండర్-గ్రౌండ్ డ్రెయినేజ్ కొరకు ప్రభుత్వము కొన్ని లక్షలు ఖర్చుపెట్టి ఆ అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ తీసుకువచ్చి రోడ్‌మీద వదిలివేశారు. అది కట్టి కూడ దాదాపు రెండు సంవత్సరములైంది. ముందు పద్ధతి ఎట్లా ఉండేదంటే, ఎవరైతే ఇళ్ళలో అండర్-గ్రౌండ్ డ్రెయినేజ్ కావాలంటారో వాళ్ళకు రోడ్డు కూడ ఇచ్చేవాళ్లు. అది ఆపివేశారు.... ఆపివేసినప్పటినుంచి

కూడ వాళ్ళకు కంపల్సరీగా తీసుకొనేలాగు నోటీస్ సర్వ్ చేయాలి అదే మీ చేయకుండా లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఆ పని రోడ్లుమీద వదలివేయడం జరిగింది. ఆ ఇళ్లకు నోటీసీస్ ఇస్తే, వాళ్లు కనెక్షన్ తీసుకొనేదానికి తయారుగా ఉన్నారు. దాని వల్ల ప్రభుత్వమునకు డబ్బు కూడ వస్తుంది. డ్రెయినేజ్ పెట్టడంవల్ల ఆ లోకాలిటీ అంతా కూడ క్లీన్‌గా కూడ ఉంటుంది. మీరు ఇప్పుడు వాళ్ళకు లోన్సు ఇవ్వకపోయినా పరవాలేదు. కంపల్సరీగా నోటీసస్ ఇచ్చి మీరు ఇళ్ళలో డ్రెయినేజ్ తీసుకోవాలంటే తీసుకొంటారు. మరి అదేమో రోడ్‌మీద వదలివేస్తే ఎట్లా, ఇళ్ళకు ఆ కనెక్షన్సు తీసుకోపోడానికి వీలవుతుంది. కనుక తొందరగా ఆ పని తీసుకొని పూర్తిచేయాలని కోరుతున్నాను. తరువాత, రోడ్లు ఎట్లా ఉన్నాయంటే, ఒక ఇన్సిడెంటు మీకు చెప్పుతాను. చిలకలగూడ బ్రిడ్జ్ దగ్గర బస్సు నిలబడితే అటు పోవడానికి వీలుకాలేదు. రోడ్డుపైన అటు ఇటు రాళ్లు మట్టి. కాళ్లు అంతా పలిగిపోతాయి.

శ్రీ ఎం. మాణిక్యరావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, ప్రీవియస్‌లీ రివాల్వింగ్ ఫండ్ లోను పద్ధతి సికింద్రాబాద్ డివిజన్‌కు, హైదరాబాదు డివిజన్‌కు ఉండేది. పదివేలు, 20 వేలు పెట్టి ఇళ్లు కట్టుకొనిన తరువాత. వాళ్ళకు ఈ డ్రెయినేజు కనెక్షన్సుకొరకు 250 గాని 500 రూ॥లు గాని ఇచ్చే పరిస్థితి లేకుంటే, రివాల్వింగ్ ఫండ్ అని పెట్టి కనెక్షన్సు దానికిగాను వాళ్ళకు డబ్బు లోనుగా ఇవ్వడం ఉండేది. ఆ విధంగా డబ్బు ఇచ్చి, ఒక లక్ష సికింద్రాబాదు హైదరాబాదుకు ఇస్తే, కనెక్షన్సు తీసుకొన్నారు. కాని ఆ డబ్బు రీపేమెంట్ ఈ కార్పొరేషన్‌కు రాని దానివలన ఆ ఫండ్సునుంచి మళ్ళీ వేరే వాళ్ళకు ఇచ్చే పరిస్థితి లేదు. 3 సంవత్సరాలనుంచి, 5 సంవత్సరాలనుంచి, నోటీసులు ఇస్తున్నప్పటికీ, డబ్బు తీసుకొని కనెక్షన్సు తీసుకొనిన వాళ్లనుంచి రీపేమెంటు రాలేదు. అందుకుగాను, ఇప్పుడు ఆ రివాల్వింగ్ ఫండు లేనిదానివలన అది ఆపివేశాము. మొన్న సర్‌ప్లస్ కొంత ఉంటే కొన్ని కనెక్షన్సు ఇచ్చారు. మొత్తము మీద చాలా ఇళ్ళకు కనెక్షన్సు ఇచ్చారు. ఏదో కొద్దిగా మాత్రము మిగిలి ఉన్నాయి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అండర్-గ్రౌండ్ డ్రెయినేజ్ చిలకలగూడలో ఎక్కడ కూడ లేదండి.

Sri M. Manik Rao:—Whatever applications have been received in Secunderabad Divison, they have been comleted Only six applications are pending. రోడ్ల విషయం చెప్పారు. అటువంటిదేమీ లేదండి. గౌరవ సభ్యుల కాళ్లు చేతులు బాగానే ఉన్నాయి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అక్కడ బస్సు నిలబడితే పోవడానికి దారి లేదు.

శ్రీ ఎం. మాణిక్యరావు :—నేను సికింద్రాబాదు, హైద్రాబాదు తిరుగుతానండి. అటువంటి పరిస్థితి నాకేమీ కన్పడలేదు. మరి గౌరవసభ్యులు స్పెసిఫిక్‌గా ఫలానా లేన్, ఫలానా వార్డు అని చెప్పితే నేను విచారిస్తాను. I will take it up personally and get it done.

(21) re :-Delay in reinstatement of the former Director of Women's Welfare.

Mr. Chairman :— Dr. T. S. Murthy has given notice under rule 341 regarding long-standing suspension of Kum. B. Shakuntala.

శ్రీ టి. ఎస్. మూర్తి:—అధ్యక్షా, 64 లో ఆమెను సస్పెండ్ చేశారు, ఆమె చాలా కాలము సర్వీసు చేసింది. అమె మీద ఛార్జస్ ఫ్రేం చేయడానికి మూడు సంవత్సరాలు పట్టింది, అంతవరకు ఆమెను సస్పెన్సులోనే పెట్టారు. అప్పుడు యాంటీ–కరప్షన్ బ్యూరో కూడ 2, 3 అయిటమ్సు తప్ప మిగిలినవన్నీ ప్రూవ్ కాలేదని చెప్పారు. తరువాత విజిలెన్సు కమిటీ కూడ 70 మార్చిలో ఏ ఛార్జీ కూడ ప్రూవ్ కాలేదు గనుక ఇమిడియట్‌గా ఆమెను రెస్టోర్ చేయాలని వాళ్లు ఆర్డర్సు కూడా పాస్ చేశారు. ఇప్పటికి సంవత్సరం మీద కొన్ని నెలలు అయినా, ఇంతవరకు ఏమి చేయలేదు; సరికదా, అంతకంటే ఇన్‌ఫీరియర్ పొజిషన్ ఏదో మీకు ఇస్తాము దానిలో ఉండమని బేరము పెడుతున్నారు ఆమెతోటి; ఇది చాలా అన్యాయము. అసలు షెడ్యూల్ కాస్ట్సులో చదువుకొన్నవాళ్లే అరుదు కదా, ఆమె ఎం. ఎ. దాకా చదువుకొని పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా రిక్రూట్ అయింది. ఏదైనా తప్పు చేస్తే తప్పకుండా శిక్షించవచ్చు, మేము ఒప్పుకొంటాము, దానికి ఏజెన్సీస్ ఉంటాయి, యాంటి కరప్షన్ బ్యూరో అని, విజిలెన్సు కమిటీ అని. మరి వాళ్లు ఏమిలేదు ఆమెను రెస్టోర్ చేయమని చెప్పితే ఈ విధంగా దాన్ని గురించి డిల్లీ డేలీయింగు చేస్తే ఇది శ్రేయస్కరం కాదని, వెంటనే ఈ విషయంలో చర్యతీసుకొమ్మని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

Smt. Padma Bhaskar Reddy :— Preliminary report from the Director of Anti-corruption Bureau was received on 12-8-63 by the Government in which he recommended regular enquiry in regard to the allegations against Kum. B. Shakuntala the then Director of Women's welfare. Thereupon, the Director of Anti-Corruption Bureau was asked to conduct regular enquiry on 25-3-1964, In his letter dated 28-7-1964, the Director, Anti-corruption Bureau submitted an interim report stating that certain instances of fraud had come to light and promised to send further report after completion of the enquiry. Thereupon, orders were issued by the Government on 7-9-1964 suspending Kumari Shakuntala pending enquiry into the allegations. The Director of Anti-corruption Bureau submitted to Government a final report in his letter dated 30-9-1964 through

the Vigilance Commissioner recommending that the accused officer might be called on to enter upon her defence before the Tribunal for Disciplinary proceedings. The Vigilance Commissioner in his letter dated 3-11-1965 addressed to Government agreed with the recommendations of the Anti-corruption Bureau. Accordingly, the Government on 8-4-1966 addressed the Chairman, Tribunal for Discjplinary Proceedings to enquire into the conduct of the accused offcer and send his proceedings. The Chairman. Tribunal for Disciplinary Proceeedings in his letter dated 29-10-1969 received in the Secretariat on 31-10-1969 forwareed his report of enquiry recommending the dismissal of the accused officer. The Government in their letter dated 25-11-1969 forwarded the report of the Tribunal for Disciplinary Proceedings and the relevant records to the Vigilance Commisoner for advice as required under the Rules. In his letter dated 24-3-1970, the Vigilance Commissioner has tendered his advice disagreeing with the recommendations of the Tribunal for Disciplinary Proceedings. As required under the rules, a show cause notice was given to the accused officer in Government memo dated 16-4-'71 communicating to her the provisional conclusion arrived at by the Government. The accused officer has sent her reply to the show-cause notice on 16-6-1971. The written statement of the accused officer received by the Government was refereed to the Vigilanee Commissioner on 12-7-1971, as required under the Rules for his adyice to enable the Government to arrive at a final decision. The Vigilance Commissioner tendered his advice in his letter dated 31-8-1971, received in the Secretariat on 2-9-1971. The matter is under active consideration of the Government.

I may state here that the accused officer during the period of her suspension is in receipt of subsistence allowance as per rules. I may also mention here that there was a lag of about 3 1/2 years from the date of referring the matter to the Tribunal for Disciplianary Proceedings and its final report. The accused officer non having fiiled a miscellaneous petition in the High Court requesting for issue of an order directing the stay of all further progress on the file of the Tribunal for Disciplinary Proceedings pending the writ petition fied by her, the High Court, in its order dated 15-5-1967 ordered the stay of the proceedings on the file of the Tribunal for Disicptainry Proceedings pending further orders Subsequently the Hig Court in its or der dated 10-12-1968 passed orders to the effect that since the Advocate for the petitioner represented that she wanted to withdraw the writ petition, the writ petition was dismissed. The above order of the High Court was received by the Government on 4-2-1969. It was only after the receipt of the above order the Tribunal for Discipli-

nary proceedings could go ahead with the enquiry which was held uphr on account of the stay orders given by the High Court in June 1967. There has, no doubt, been some delay to which the accused officer also contributed, as explained above.

The matter, however, is in the final stage and orders will be issued shortly.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :—అధ్యక్షా ఒక క్లారిఫికేషను కావాలి. విజిలెన్సు కమిషన్ యిచ్చిన పైనల్ అడ్వైస్ ఏమిటి?

డా. టి. యస్. మూర్తి :—విజిలెన్సు కమిషన్‌వారు యిచ్చిన పైనల్ అడ్వైస్ ఏమిటి? రెయిన్‌స్టేట్ చేయమని ఆర్డరులో ఉన్నదా? ఒరిజినల్ పోస్టులోకి రిపోర్టు చేయమని చెప్పారా, లేదా?

Smt. Padma Bhasker Reddy :—I donot have information Sir.

డా. టి. ఎస్. మూర్తి :—అధ్యక్షా, నేను యీ విషయం రెండు మూడు సార్లు యీ సభలో చెప్పినపుడు మంత్రిగారు "నేను ఎంక్వయిరీ రిపోర్టు పెడతాను" అని అస్యూరెన్సు యిచ్చారు. ప్రయిమాఫేసీ ఉన్నట్లు ఎంక్వయిరీ రిపోర్టులో తేలితే యాంటికరప్షన్ బ్యూరోకు అప్పగిస్తామన్నారు. ఇవాళ్టివరకు మంత్రిగారు ఆ ఎంక్వయిరీ రిపోర్టు ఇక్కడ పెట్టలేదు. దానిని గురించి ఏమి చెబుతారు?

Smt. Padma Bhaskara Reddy :—I have very recently received the Report. It reveals that it requires some more time.

డా. టి. యస్. మూర్తి:—దీనిలో వారు ప్లెయిన్‌గా ఏమి చేయదలచుకొన్నారో తెలుస్తున్నది. ఈ సమావేశం ఇవాళ్టితో అయిపోతున్నది. మళ్ళీ మనం కలవటం అన్నది ఉండదు. ఇపుడు మంత్రిగారు చెప్పిన దానినిబట్టి చూస్తే—దీనిని ఏదో కప్పిపుచ్చటానికి ప్రయత్నం చేస్తున్నట్లు కనబడుతున్నది. నేను ఒకటి అడుగుతాను చెప్పండి. ఇందులో ప్రెయిమాఫేసీ కేసు ఉన్నట్లు ఎంక్వయిరీ ఆఫీసర్ అన్నాడా? లేదా? ప్రెయిమాఫేసీ కేసు ఉన్నదని ఆయన వ్రాసినట్లైనా?

Smt. Padma Bhaskara Reddy :—There is something.

Dr. T. S. Murthy:—That means there is some prima facie case. Is it true that the officer has asked this man to go to the Anti-Corruption Bureau? He is now trying to escape.

Sri P. V. Narasimha Rao :—The reports given by the officers departmentally, before they are finalised and thoroughly examined by the Government and a decision taken, cannot be placed on the Table of the House.

Dr. T. S. Murthy :—I am asking him to deny that the officer concerned who has done the enquiry said that there is a prima facie case, that they should be suspended.

Sri P. V. Narasimha Rao:—There is no question of either denying or confirming.

Dr. T. S. Murthy :—Why Sir?

Sri P. V. Narasimha Rao :—There is the report received in the Government. Government are seized of the report. They have not yet considered it. They are in the process of considering it. What all the Minister at this moment can say or what we on the Government side can say is that whatever action has been recommended in the report, we will consider it and take suitable action.

డా. టి. వి. ఎస్. మూర్తి :—అది చాలా గమ్మత్తుగా కనబడుతున్నది. వారు చాలా ప్లెయిన్‌గా తప్పుకోటానికి ప్రయత్నం చేస్తున్నారు. Whatever action is proposed by the enquiry officer will be considered and suitable action taken. దానిలో వారు చెప్పినట్లు మీరు యాక్షన్ తీసుకొంటారా? ఇందులో కొంచెం పైరవీలు జరుగుతున్నట్లు, పెద్దలు ఇంటర్‌ఫియర్ అయినట్లు తెలుస్తున్నది. మేము వెనుక చీఫ్‌సెక్రటరీపైన, ఇతరులపైన చార్జెస్ పెట్టినపుడు ఏమి గతిపట్టిందో, దీనికి అదే గతి పట్టేటట్లు కనబడుతున్నది.

శ్రీ పి. వి. నరసింహారావు :—మీకు అటువంటి భయం అక్కరలేదు, అనుమానం అక్కరలేదు.

This is unfair. We should not say anything. A report has been received against a Head of the Department. It has come to the Government. The Government are seized of the matter. Whatever report has been received, it will be considered in all its details and aetion will be taken on the report. I cannot say off hand that we are going to do exactly what the officer has asked to do or recommend But generally when a highly placed official is asked to conduct an enquiry and report, we will not reject the recommendations of the officer unless there are overweighing reasons. That is how we look at the matter, Sir. అంతకన్నా ఎక్కువ నేనుగాని, ప్రభుత్వంకాని కమిట్ చేయటం బాగుండదు; ఒక రిపోర్టు గవర్నమెంట్‌లో ఉన్నప్పుడు దానిమీద ఏమి చేస్తున్నారని మీరు అడిగినపుడు—మేము ఇది చేయబోతున్నాము అని చెప్పటం న్యాయం కాదు. అది పద్ధతి కూడా కాదు. దానిపైన తప్పకుండా యాక్షన్ తీసుకోవటం జరుగుతుందని మనవిచేస్తున్నాను. వారికి ఎలాంటి భయ సందేహాలు ఉండనవసరం లేదు.

డా. టి. యస్. మూర్తి :—ఇందులో ప్రైమాఫేసీకేసు ఉన్నదని వారు ఒప్పుకొన్నారా? వెనక నేను ఇక్కడ ఇందులో ప్రైమాఫేసీకేసు ఉన్నట్లయితే యాంటీకరప్షన్ బ్యూరోకు పంపిస్తారా అని అడిగినప్పుడు-తప్పకుండా ప్రైమాఫేసీ కేసు ఉన్నట్లయితే వారిని లీవ్‌మీద పంపించి యాంటికరప్షన్ బ్యూరోకు పంపిస్తామని చెప్పారు.

శ్రీ పి. వి. నరసింహారావు:—అది ఏమీ లేదు. మీ సందేహాన్ని నివారణ చేయటానికి చెబుతున్నాను. నాకు ఉన్న ఇబ్బంది ఏమిటంటే-మేము ఇంతకన్నా ఎక్కువ చెప్పటం-అది ప్రిసిడెంట్ అయిపోతుంది. రేపు ఏ రిపోర్టు వచ్చినా ఇదే ప్రిసిడెంట్ అవుతుంది.

డా. టి. ఎస్. మూర్తి :—ఇందులో చాలా చార్జెస్ ఉన్నవి. డిలె కావటం వల్ల జస్టిస్ జరగకుండా పోతుంది. అందువల్ల నేను అదుర్దా పడుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఆదుర్దా అక్కరలేదు. However great any officer may be, however highly placed he may be, when a report has come, we will go into the report in all its aspects and take action at the earliest.

V. Privilege Motion re :

(1) Discourtesy shown to a member by the Chief Town Planner, Hyderabad Corporation (Disallowed)

Mr. Chairman : Smt. J. Eswari Bai has given notice of the following privilege motion ;

"I beg to move a breach of privilege motion against Mr. Reddy, Chief Town Planner, Municipal Corporation of Hyderabad, who told me 'he cares two hoots for a Minister or an M. L. A.' during the conversation with him on November 26, 1971 at 2-30 p. m. when I tried to represent to him about certain unauthorised construction including temple property. The officer was rude and he had not the courtesy to speak gently. This insolant behaviour of the said officer to an M. L. A. that he does not care for an M. L. A. or a Minister is a breach of privilege. He also said that he does not care for any representation of from any legislator or even a Minister.

Yours faithfully,
Sd/- J. Eswari Bai.

The City Planner, Municipal Corporation of Hyderabad has given the following explanation;—

"The Secretary to Government,

Health and Municipal Administration Department.

Sir,

With reference to the memo No. 4895/L 271 MA dated 27-11-1971, I submit hereunder my explanation to the privilege motion given notice of by the hon. Smt. J. Eswari Bai. I submit, that there was no conversation on phone between me and Mrs. J. Eswari Bai, M.L.A. on 26-11-1971 at 2-30 p. m. or any other body Further on that day she never made any representation about any unauthorised construction of temple property, nor any case of construction of temple property, nor any case of construction of temple property in Secunderabad is pinding before me. On that day I was attending to the visitors and hearing representations from 2 p. m. to 5 p. m. and did not receive any telephone from the hon. Member, Smt. J. Eswari Bai. Thus, there was no occasion to show any disrespect to the hon. member, Smt. J. Eswari Bai. This matter arose probably due to some mistake.

However, some time in the month of October 1971, hon. member Smt. J. Eswari Bai. had personally met me in the office of the Commissioner, M. C. H, Secunderabad Division and told me about complaints made by her neighbours against her. This matter is still pending.

However, I submit that I am fully aware of the instructions issued by the Government from time to time regarding treatment to be meted out to the hon. members of the Assembly and Councill. I never showed any discourtesy to the hon. Member, Smt. J. EswariBai,

Yours faithfully.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, యిప్పుడు ఏదైతే ప్రివిలెజ్ మోషన్ తీసుకువచ్చానో అది నిజం. 26-11-71 నాడు 2-30 పి. ఎమ్.కు నేను మాట్లాడినాను. నేను ఈ 5 సంవత్సరాలలోపల యిటువంటి ప్రివిలెజ్ మోషన్ ఏ ఆఫీసర్ కు ఎగైనెస్టుగా వ్రాసినది లేదు. ఏ ఆఫీసర్ అయినా, తెలంగాణ ఆంధ్ర ఆఫీసర్స్ నాకు రూడ్ అన్సర్స్ యివ్వలేదు. నా దగ్గర కొన్ని స్పెసిఫిక్ యాలిగేషన్స్ వచ్చినాయి. అతను సిటి ప్లానర్. ప్రతిప్లానుకు 100 రూపాయలకు తక్కువ తీసుకోడు, అసలు వేలు. ఉండేదానికి వెయ్యి తీసుకుంటూ ఉంటాడు అని ఈ విధంగా యాలిగేషన్స్ వస్తే నేను ఫోన్ పైన అతనిని అడిగాను. ఈ విధంగా కొంతమంది వచ్చారు. నీవు ప్రతిప్లానుకు డబ్బు తీసుకుంటావుట. వాళ్ళ ప్లాన్ శాంక్షన్ చేయవట. యిటువంటివన్నీ ఉన్నాయి. వాళ్లు మినిష్టర్ దగ్గరికి పోతాము అంటున్నారు. నా దగ్గరకు

వచ్చారు. అసెంబ్లీ నడుస్తున్నది. వేరే ఎమ్. ఎల్. ఏస్ దగ్గరికి పోతాము అంటున్నారు అని చెపితే, మినిష్టర్స్‌వేరే ఎమ్.ఎల్.ఏస్. అనే టప్పటికి డామ్ మినిష్టర్స్ అండ్ ఎం. ఎల్.ఏస్. అని ఫోన్ పెట్టేశాడు. అప్పుడు మాట్లాడడానికి అవకాశంలేకపోయింది. ఇంత దొంగమాటలు చెప్తున్నాడు. హి హిస్ ఏకరప్ట్ ఆఫీసర్ ఇంతడబ్బు తింటున్నాడు అంటే కార్పొరేషన్‌కు వచ్చే డబ్బు అంతా వాడి పాకెట్‌లోకి పోతున్నది. ఇప్పుడు ఏమివ్రాశాడు అంటే "However, I Submit that I am fully aware of the instructions issued by the Govrrnment. from time to time regarding the treatment to be meted to the hon. Members of Assembly aud Council. I never showed any disrespect or discourtesy to the hon. Member Srimathi. J. Easwari Bai." ఈ మాట అన్నాడు కాబట్టి ఏదో ఒకసారి మన్నిస్తున్నాను. టాక్స్ పేయర్స్‌ను గెట్ అవుట్ అనడం, డబ్బు యిస్తే డబ్బు నేను తీసుకుంటానా, మినిష్టర్స్‌కు యిస్తానా అనడం యింత కరప్షన్. ఈ కరప్షన్ లేకుండా చూడాలి, టాక్స్ పేయర్స్‌ను సతాయింపకుండా చూడాలి. ఆ మనిషిపైన మినిష్టర్‌గారు ఏమి చర్య తీసుకుంటారో ఏమో నాకు తెలియదు.

శ్రీ ఎమ్. మానిక్ రావు:- గౌరవసభ్యులు చెప్పినదానిమీద, ది కన్‌సర్న్‌డ్ ఆఫీసర్ హేస్ గివన్ హిస్ డిటైల్‌డు ఎక్స్‌ప్లనేషన్ వారు చెప్పినది ఎట్లాఉన్నదిఅంటే, 26వ తేదీనాడు ఈశ్వరీబాయిగారు టెలిఫోన్‌మీద నాతో మాట్లాడినారు అని స్పష్టంగా ఆయన ఎక్స్‌ప్లనేషన్ యిచ్చినారు. గౌరవసభ్యులు అట్లా అన్నారు, ఇట్లాఅన్నారు. అని చెప్పినారు, ఈశ్వరీబాయిగారు స్పెసిఫిక్ కేసుతెస్తే I will take immediate action against any officer. వేగ్‌గా చెప్పేదానికన్న If you bring any speoific instances, not only against this officer but any officer in the Municipal Administration, I am prepared to take action. అది ఏదైనా స్పెసిఫిక్‌గా చెప్పాలి. 26 వ తారీఖు దానికి I am not in a position to take any action in that. I request.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఎప్పుడు తీసుకురాని సమస్య ఇప్పుడు వచ్చినది అంటే–నేను మాట్లాడకపోతే ఆ సమస్య యిక్కడ వచ్చేదికాదు. దానికి కారణ చెప్పలేదు అండే ఒక ఆఫీసర్ దొంగమాటలు చెప్తున్నాడు అని గట్టిగా చెప్తున్నాను.

శ్రీ ఎమ్. మానిక్‌రావు :—పర్టిక్యులర్‌గా ఎక్స్‌ప్లనేషన్ యిచ్చినాక నేను చెప్పేది ఏమీ లేదు.

Mr. Chairman :—In view of the statement made by the Hon. Minister for municipal Administration, I disallow the Privilege Motion.

(2) Cancellation of Members reservation in the Dak Bungalow by the Collector, Medak. and giving it to Superintending Engineer, Nizambad.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—నేను గోపాలకృష్ణయ్యగారు కలిసి ప్రివిలెజ్‌మోషన్ యిచ్చాము ఏమి అయింది?

Mr. Chairman :—Therc is a privilege motion given notice of by Sarvashri Vavilala Gopalakrishnayya and N. Raghava Reddy, It reads like this: "To the Hon. Speaker, A. P. Legisvative Assembly, Hyderabad. Sri, I wish to raise a motion regarding breach of privilege against the District Collector, Medak i. e,, cancelling the reservation made to Sri N. Raghava Reddy, M. L. A., at Sangareddy Dak Bungalow on 29-11-1971 for accommodating the Superintending Engineer. Circle 3 Nizamabad or E. E. Medak (Ref. Reservation form No 66/Qt./H3/dt. 19th and 29 November, 1971) and I request you to send this to the Privileges Committee to uphold the dignity and respect of a Member of Legislature.

Mr. Chairman :—In this Hon. Speaker has passed orders. "A copy af the privilege motion may be sent to the Secretary to Government, Revenue Department with a request to obtain the explanation of the Collector, Medak, in the matter and forward it to this Secretariat with his specific remarks thereon before 15-12-1971 so that it may be placed before the Hon. Speaker.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఆ ఎక్స్‌ప్లనేషన్ వచ్చినాక స్పీకర్‌గారు ప్రివిలేజస్ కమిటికి పంపితే మంచిది. ఎందుకంటె టెన్షన్‌లేదు.

Mr. Chairman :—After receiving the explanation from the Collector, the Hon. Speaker will examine and if neeessary it will be referred to the Privileges Committee. Otherwise, he will disallow it.

VI. Collection of capitation fees by Schools and Colleges.

Sri C. V. K. Rao :—Sir, the Hon. Chief Minister promised that he would make a statement about the action he is going to take on those Schools and Colleges that are collecting the Capitation fees.

Sri P. V. Narasimha Rao:— I have alredy stated there is nothing. further to state. In fact we have got eertain cases now enquired into and reports have come saying that thay have collected some donations in regard to certain institutions, We are initiating action. There is no question about it.

VII. Annoucement re:

Arrangement to send answer to starred questions not answered in the House to members,

శ్రీ అర్. మహానంద :—చాల స్టార్డ్ క్వశ్చన్స్ స్పీకర్‌గారు అడ్మిట్ చేసి ఉన్నారు. ఈ రోజునుంచి అసెంబ్లీ వాయిదా పడుతున్నది. కనుక ఆ యిన్‌ఫర్మేషన్ ఆ మెంబరులకు ఆయా డిపార్టుమెంట్సునుంచి వచ్చేటట్లు తమరు డైరక్షన్ చేయక పోతే వాటివల్ల ప్రయోజనం లేకుండా పోతుంద. ఆ ఏర్పాటు చేయించండి.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఏ ప్రశ్నలకు యిక్కడ ప్రత్యుత్తర యివ్వడానికి వీలులేదో, ఇది వరకు అడ్మిట్ అయినవో వాటి ప్రత్యుత్తరాలు అన్నీ ఆయా సభ్యులకు పంపించడానికి ఏర్పాటు చేస్తాము.

VIII. Calling Attention to Matters of urgent Public Importace

(1) re: Victimization of employees by the management of Co-operative Sugar Factory at Amadalavalasa.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు ఆముదాలవలస ఫ్యాక్టరి విషాద చరిత్రగా మారింది. సెమి గవర్నమెంట్‌గా కో-ఆపరేటివ్ సెక్టారులో నిర్మించబడిన షుగర్‌ఫాక్టరి, గవర్నమెంటు రూల్స్ రెగ్యులేషన్సు పాటించకుండా యిష్టారాజ్యంగా, పురంలో అంతఃపురంగా నడుస్తున్నది. కార్మికులు చాల బాధపడుతున్నటువంటి విషయం అని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మొదటి వేజ్ బోర్డు రికమెండేషన్సు అమలు జరపలేదు. రెండవ వేజిబోర్డు రికమెండేషన్సు అమలు జరపలేదు. ఫాక్టరి కార్మికులు తీసుకొనేటటువంటి జీత భత్యాలలోని వ్యత్యాసాలను నిర్మూలించమని చెప్పినా కూడ అది చేయలేదు. ఫాక్టరి అధ్యక్షులు రాజగోపాలరావుగారు ఎమ్. పి., వారు తమ బంధువులను పెట్టుకొని కార్మికులను రిట్రెంచ్ చేయడం, త్రోవ పట్టించడం జరుగుతున్నది. అట్లాగే డెయిలీ వేజెస్‌మీద పెట్టినట్టువంటి వారికి మినిమమ్ వేజెస్ రూల్స్‌లో ఉన్నటువంటి వేతనం కూడ చెల్లించుట లేదు. తక్కువ చెల్లిస్తున్నారు. ఈ గ్రీవెన్సెస్‌మీద కార్మికులు సమ్మెనోటీసుయిస్తే సమ్మెనోటీసుపైన లేబర్ ఆఫీసర్‌కు అడ్‌జుడికేషనుకు పంపించడం జరిగింది.

Sri P. V. Narasimba Rao :—The Management of the Unions have also been requested to meet the Commissioner of Labour on 10th December 1971 at 11 A. M. with a view to resolving all the problems.

(2) re: Non-upgrading of Upper Primary Schools in Andhra Area during 1971-72.

శ్రీ బి. సి. రాజన్ (పలమనేరు) :—అధ్యక్షా, ఈ సంవత్సరం ప్రారంభంలో

రాష్ట్రం మొత్తంపైన కొన్ని అప్పర్ ప్రైమరీ స్కూల్సును హైస్కూల్సుగా అప్‌గ్రేడ్ చేసామని డి. పి. ఐ గారు జిల్లాపరిషత్తులనుంచి పేర్లు పంపించమన్నారు. చాలా చోట్లనుంచి పేర్లు పంపించారు, జిల్లాకు ఒకటి రెండు ప్రకారంగా డి. పి. ఐ గారు వాటిని రికమెండుచేసి గవర్నమెంటుకు పంపించారు. గవర్నమెంటులో ఎడ్యుకేషను డిపార్టుమెంటువారు కూడా వాటిని ఇన్‌టర్న్—రికమండ్‌చేస్తూ ఫినాన్స్‌డిపార్టుమెంటుకు పంపించారు. ఒక్క తెలంగాణాలోనే 25 హైస్కూల్సుగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఆంధ్రరీజియనులో మాత్రం ఒక్క స్కూలును కూడా అంగీకరించలేదు. చాలాచోట్ల ప్రభుత్వం యిస్తుందనే నమ్మకంతోవుండగా, యిప్పుడు ఆంధ్రరీజియనులో ఒక్క స్కూలు కూడా రాదని నాకు తెలిసింది. ఈ విషయమై ప్రభుత్వం తిరిగి పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు:—అధ్యక్షా, అదేమీకాదు, గ్రాంటు లెకుంటానే— 'High school with classes from 6 to 8 at Nirmalanagar; High School with classes from 7 to 9 in Kurnool District; St. George Upper Primary School, Pedaoutapalli; and another school at Adinarayanapuram, Ongole District. మొదలైనవి ఆరు గ్రాంటులెకుండా, 13 అప్పర్ ప్రైమరీ స్కూల్సు — పంచాయితీల క్రిందవి-నాలుగు మునిసిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్సును — వీటిని చేయాలని డి. పి. ఐ గారు గ్రాండు ఇజా ఎయిడుతో సహా. పంపించమని చెప్పడం జరిగింది, అది కన్సిడరషనులో ఉంది.

శ్రీ టి. పి. రాజన్న్:—కన్సిడరేషను అంటే ఎంతకాలం?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఆంధ్ర, తెలంగాణా అని కాదు, బడ్జెటరీ ప్రొవిజన్‌ను బట్టి చేయడం జరుగుతూవుంటుంది, తెలంగాణాలో స్పెషల్ ఫండ్సు వుండడంవలన రెండు మూడు ఎక్కువ చేశారేమో, తెలంగాణాకు 21, ఇక్కడ 23,

శ్రీ వెంకటరెడ్డి:—అనంతపూర్ జిల్లాలో ఒక అప్పర్ ప్రైమరీస్కూలు రికమెండు చేశారు, ఆరు నెలలు దాటిపోయింది, ఫినాన్సుడిపార్టుమెంటు క్వొరీవేసి చిక్కులు కలిగిస్తున్నది,' డబ్బులెదని లెట్‌చేస్తున్నారు, ఆ విషయమై కూడా చెప్పాలి,

శ్రీ కె. సి. శ్రీరంగయ్య (సింగన్నమల) :— రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని ముఖ్యమంత్రిగారికి తెలుసు, ఎక్కువ ప్రాముఖ్యం యివ్వాలని చెప్పడం తప్ప ఏమీ జరగడంలేదు? అక్కడ ఒక్క స్కూలు అయినా తీసుకున్నారా?

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :—ఒకమాటన, ఈ నాడు టీచర్సులో నిరుద్యోగ సమస్య ఎక్కువగా వున్నది, ట్రెయినింగ్ స్కూలు కూడా క్లోజు

చేశారు, పి పఖిట్క్‌గా ఆలోచించి, కొన్ని స్కూల్సు అప్‌గ్రేడుచేస్తే అనెంప్లాయ్‌మెంట్ ప్రాబ్లెం తీరుతుంది.

శ్రీ పీ. వి. నరసింహారావు :—చేప్పాను. ఆరు విత్‌పుల్‌గ్రాంట్, తక్కినవి విత్‌గ్రాంటు అని వివరాలు చేప్పాను.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా. ఈ విషయం ఇప్పుడు కోర్టుముందుఉంది కాబట్టి మనం చర్చకు తీసుకుంటే సబ్ జ్యుడిస్ అవుతుందేమో?

మిస్టర్ చైర్మన్:—ఓవెసీగారూ ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు చెప్పదలచుకున్న విషయాలను చెప్పండి.

(3) re: Delay in implementation of mulki rules.

شری سلطان صلاح الدین اویسی - مسٹر چیرمین ملک رولس کے تعلق سے میں یہ عرض کرونگا کہ اس سلسلہ میں جو ایجیٹیشن تھا وہ ختم ہوگیا ہے اس وجہ سے ایک اچھا ماحول پیدا ہوگیا ہے - لیکن پبلک میں ملک رولس کو امپلیمنٹ کرنے کے تعلق سے بیچینی ہے ملازمین اور اسٹوڈنٹس میں سے جیسی پیدا ہوگئی ہے ہائی کورٹ کے دو فیصلے ہیں اس سے جو حالت پیدا ہوگئی ہے اس تعلق سے چیف منسٹر صاحب کوئی ڈسیژن لیں تاکہ لوگوں کی بے چینی دور ہو سکے ہم کب تک پرائم منسٹر کی طرف دیکھتے رہیں - چیف منسٹر صاحب خود ڈسیژن لے سکتے ہیں اگر وہ کوئی اچھا قدم اس تعلق سے کریں تو مناسب ہوگا

శ్రీ టి. పురుషోత్తమరావు:—అధ్యక్షా. ఈ ముల్కీరూల్సు ఇంప్లిమెంట్ చేయడంలో జరిగె ఆలస్యాన్ని గురించి చెప్పవలసివచ్చినపుడు దీనిపై నాలుగు మాటలు మీ దృష్టికి తీసుకురావలసివున్నది. ముఖ్యంగా. తెలంగాణా ఎన్. జి. ఓస్‌కు సంబంధించినంతవరకు యీ ముల్కీరూల్సు ఇంప్లిమెంటేషన్ అనే వ్యవహారం ఒక విషాదగాథగా రూపొందింపబడింది. తమకు తెలుసు. నైన్‌టీన్తు ఎకార్డ్ తరువాత యిప్పటి వరకు చూస్తే జరిగింది ఏమిలెదు. సున్నకుషున్న హాళ్ళి హాళ్ళి. ఈ విషయమై యింతకుముందు సూడు నాలుగు పద్ధతుల ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకురావడం జరిగింది. ఒకటి—ఎన్. జి. ఓస్ రిప్రజెంటేషన్ ద్వారా. రెండు—తెలంగాణా రీజినల్ కమిటీ, సర్వీసెసుకమిటీ ద్వారా. చైర్మన్ రీజి.ల్ కమిటీ, చొక్కారావుగారు వ్రాసిన లెటర్సుద్వారా యీ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిలో ఒక అంశం మాత్రం మీ దృష్టికి తీసుకువస్తాను- రీజనల్ కమిటీ, సర్వీసెసు కమిటీ-ముల్కీరూల్సుకు సంబంధించి ఎడాప్ట్ అయినది-వారి రిపోర్టులో చెప్పినటువంటి అంశాలు ఒకటి రెండు తమ దృష్టికి తీసుకువస్తాను. దానికి ప్రిసైడింగ్ మెంబరు, రీజినల్ కమిటీచైర్మన్ ప్రస్తుతం మంత్రి చొక్కారావుగారు.

ఈ విషయమై ఎన్. జి. వోలు 19 వ తారీఖున జరిగిన ఎకార్డ్ నాటినుంచి నేటివరకు ఎన్నో రిప్రెజెంటేషన్స్ ఇచ్చారని పదేపదే చెప్పవలసి లేదు. ప్రధానమంత్రి గారికి ఇచ్చిన రిప్రెజెంటేషన్ సారాంశం కూడా చెప్పదలచుకున్నాను. "In view of the bitter experiece of the last 14 years in Andhra Pradesh Services, all Telangana employees belleve that it is not possible to work together with Andhra employees. We, the Telangana employees therefore appeal to the Hon'ble Prime Minister of India to take suitable expeditious action and do away with the sufferings and injustices caused to Telangana employees." మరొక మాట చెప్పి ముగిస్తాను. నిన్నకాక మొన్న ముఖ్యమంత్రిగారు భోన్‌గిరిలో చెప్పినదానికి తెలంగాణా ఎన్. జి. వోల ప్రెసిడెంటు ఇచ్చిన రిజాయిండరునుంచి 30 వ తారీఖు ఆంధ్ర జ్యోతిలో పడినది చదువుతాను — తెలంగాణా ప్రజాసమితి కాంగ్రెసులో విలీనం కావడంతో ఉద్యోగులకు ఎలాంటి సంబంధం లేదు. ప్రజాసమితి ఏర్పాటుకపూర్వంనుంచి తెలంగాణా ఉద్యోగులు తమ కోర్కెలకోసం ఆందోళన చేస్తూనే ఉన్నారు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం లోనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ముల్కీ రూల్సు ఇంప్లిమెంట్ చేయడానికి హైకోర్టు జడ్జిమెంటు ఏ విధంగాను అడ్డం రాదని మనవిచేస్తున్నాను. నిజంగా ఇంప్లిమెంట్ చేయదలచుకుంటే టైం లిమిట్ పెట్టి ఇంప్లిమెంట్ చేస్తారా అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, ఇద్దరు సభ్యులు చెప్పారు. ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు. ఏఏ అన్యాయాలు జరుగుతున్నాయో చెప్పారు. సుప్రీం కోర్టు ముల్కీ రూల్సు కొట్టివేసారు. దానిని తొందరగా ఇంప్లిమెంట్ చేశారు. కాని తరువాత హైకోర్టు జడ్జిమెంటులో ముల్కీ రూల్సు కొట్టివేయలేదు. దానిని తొందరగా ఇంప్లిమెంట్ చేయలేదు. ముల్కీ రూల్సును ఇంప్లిమెంట్ చేయాలనే ప్రజలు, సర్వీసులో ఉన్న వారు, విద్యార్థులు ఆందోళన లేవదీసారు. మొన్న కూడా సమ్మె జరిగిందని తమకు తెలుసును. 31 అక్టోబరుతో ముల్కీ రూలు అయిపోయింది. ఆరు పాయింట్సులో ముల్కీ రూల్సు ఇంపార్టెంట్ పాయింటు కదా. దీనిని గురించి ప్రభుత్వం ఏమి చేస్తున్నది ? ఇండియా గవర్నమెంటు నుంచి ఏమైనా ప్రపోజల్సు వచ్చాయా ? దీనిపై మీ రికమెండేషన్సు ఏమిటి ? రాజ్యాంగంలో సవరణ తీసుకు రావాలని ఇండియా గవర్నమెంటుకు వ్రాసారా ? అక్కడనుంచి ఏమైనా వస్తే మా ముందు పెట్టండి. 1970 లో విద్యుత్ సౌధలో మూడు వేల మంది పనిచేస్తుంటే అందులో 50 మందే తెలంగాణా వారున్నారు. 2 : 1 పోయి 9 : 1 వచ్చింది. ఇటువంటి అవకతవకలు చాలా ఉన్నాయి. ఈ విషయంపై ఏమి నిర్ణయాలు తీసుకున్నారో చెప్పాలి.

re : Delay in implementation of Mulki rules

Sri P. V. Narasimha Rao :— As Hon'ble members are aware my predecessor had made a Policy statement on the floor of this House on the 18th Decmber, 1970 to the effect that in so far as the judgment of the High Court upholding the Mulki Rules, fecilitates for the implementation of the policiee designed to achieve the object of ensuring with opportunities for employment in the Telangana area are reserved for the people of that area. The Govt. of Andhra Pradesh would wish to abide by this. He already indicated that the implementation of the judgment would necessarily involve certain administrative changes such as regionalisation of certain categories of services including gazetted services. This matter was thoroughly examined by the Government of India in consultation with the state Government. When we are formulating certain decisions to be implemented forthwith, it so happened, that the same matter was ..

శ్రీ సి. వి. కె. రావు :—తెలుగుతో చెప్పండి. మీ తెలుగు అభిమానాన్ని చూపండి.

శ్రీ పి. వి. నరసింహారావు :— మేముకేంద్ర ప్రభుత్వంతో సంప్రదించిన తరువాత నిర్ణయాలు రూపొందించి అమలు చేసే సందర్భంలో ఇదే విషయం మరల హైకోర్టు ఎదుట ఇదివరకు ఫుల్ బెంచ్ చేసిన దానినే ఫుల్లర్ బెంచ్‌కి అప్పగించడం జరిగింది. ఈ అప్పగించడమే సరైనది కాదని కొందరు సుప్రీం కోర్టు ఎదుటకు వెళ్లారు. మనం కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇదివరకు ముఖ్యమంత్రిగారు చేసిన పాలసీ ప్రకటనను అనుసరించి అక్కడ ఒక స్టాండ్ తీసుకోవడం జరిగింది.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఇదివరకే ముఖ్యమంత్రిగారు ఇంప్లిమెంట్ చేస్తామని ఎష్యూరెన్స్ ఇచ్చారు.

శ్రీ పి. వి. నరసింహారావు :—దానికి అనుగుణంగానే తు. చ. తప్పకుండా స్టాండ్ తీసుకున్నాము. మనం ఇక్కడనుంచి న్యాయవాదులను పంపి అక్కడ చెప్పడం జరిగింది. చివరకు వారేమి అన్నారంటే—మీరు చెప్పే విషయాలు ఫుల్లర్ బెంచ్‌కే చెప్పండి, అక్కడ విచారణ జరుగునివ్వండి. జరిగిన తరువాత మీరు అప్పీలుకు రావచ్చును కదా అవసరమైతే, ఇప్పుడే ఎందుకు వచ్చారు అన్నారు. మరల దానిని గురించి ఇక్కడ విచారణ జరుగుతోంది. అందుకే సబ్ జుడిస్ అని చెప్పడం జరిగింది, ఏమి జరుగుతున్నదో ఈ విషయం తెలుసుకున్నాను. వేరే విధంగా కూడా ఎప్పటికప్పుడు వివరాలు వస్తున్నాయి. అక్కడ న్యాయవాదులు వాదిస్తున్నారు. మన ప్రభుత్వం తరఫున ఈ రోజునో విన్ననో ప్రారంభం అవుతుంది. రెండు రోజులలో పూర్తి అవుతుంది. వారం రోజులలో హైకోర్టు తీర్పు వస్తుంది. తరువాత తీసుకో వలసిన చర్య వెంటనే తీసుకోవడం జరుగుతుంది. పురుషోత్తమరావుగారు ఒక విషయాన్ని

చెప్పారు. ఇదివరకు ఒక ఫుల్ బెంచ్ తీర్పు ఉంది కదా, ఆ తీర్పు తిరుగదోడే సందర్భంలో మీరు తీసుకోవలసిన చర్యగా ఇది ఎందుకు అడ్డంవస్తున్నది అని. ఇది ముఖ్యమైన విషయం. ఒక్కొక్కసారి పరస్పర విశ్వాసం లేకపోతే మన ఉద్దేశాలను శంకించడానికి దారి తీయవచ్చును. ఈ విషయం స్పష్టంగా మనవి చేయదలచుకున్నాను. ఇదే విషయం ఎడ్వకేటు జనరల్‌గారితోను మన లాయర్సుతోను సంప్రదించడం జరిగింది. స్టే లేదు, చేసేది చేయడానికి అడ్డం ఏమిటి అని. వారు అన్ని విషయాలు ఆలోచించిన తరువాత చెప్పింది ఏమిటంటే— ఒకవైపు ఇదే విషయం ఫులర్ బెంచ్ చర్చిస్తుంటే మీరు ఏమైనా చేయండి, మేము మాత్రం చేసేది చేస్తామనే వైఖరి రాష్ట్ర ప్రభుత్వం అవలంబించడంవల్ల మన స్టాండ్‌కు కొంత నష్టం వాటిల్లుతుంది, వారికి ప్రిజుడిస్ వచ్చే అవకాశం ఉంటుంది, అది మంచిదికాదు, మీరు ఎట్లాగు రీజినియ లైజేషన్ తయారు చేశారు కదా, ఇంతలో మునిగిపోయింది లేదని లీగల్ ఎక్స్‌పర్ట్స్ చెప్పడం జరిగింది. రాజకీయవేత్తలు చెప్పడం కాదు తరువాత ఏమైనా జరగనీ, ఏదో చేద్దాం అనే వైఖరి మంచిది కాదు. హైకోర్టుకు చెందిన ఐదుగురు జడ్జిలు విచారణ జరుపుతుంటే దీనిని ఖాతరు చేయకుండా వారం రోజులు ఆగకుండా ఈ నాడు జి. వో పాస్ చేస్తే వెంటనే వారు స్టే ఆర్డరు ఇవ్వవచ్చును, యాంటిసిపేటరీ స్టే ఆర్డరు కూడా వారు ఇవ్వవచ్చును కదా. ఇటువంటివి అన్నీ ఎందుకు ఇన్‌వైట్ చేయడం; జడ్జిమెంటు వచ్చిన తరువాత వెంటనే యాక్షన్ తీసుకోడానికి నిర్ణయం చేసాము. విచారణ పూర్తి ఐన తరువాత తీర్పు వచ్చిన తరువాత ఏ విధమైన జాప్యం లెకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ టి. పురుషోత్తమరావు :— ఈ వేగంతో ఎన్ని సంవత్సరాలలో ముల్కీ రూల్సు ఇంప్లిమెంట్ చేయగలరు ?

శ్రీ పి. వి. నరసింహారావు :—సంవత్సరాలు పట్టవు. వారి తీర్పు రావాలి. మేము చేస్తున్న చర్య గురించి కాని మేము చేసే ప్లాన్ గురించి కాని ఎవరికి బాధ, ఆక్షేపణ లెదు. తెలంగాణాలోను ఆంధ్రలోను కూడా లెదు. అటువంటి పద్ధతిలో చేయడం జరుగుతోంది. తీర్పు వచ్చిన తరువాత చూసుకుందాము. ప్రారంభించిన తరువాత కొద్ది సమయంలోనే ఇంప్లిమెంట్ అవుతుంది.

శ్రీ టి. పురుషోత్తమరావు :—15 రోజులలో చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అట్లా చెప్పలేము కాని ఎక్కువ టైం పట్టదు.

శ్రీమతి. జె. ఈశ్వరీబాయి :— ఎప్పుడు వస్తుంది ? ఎప్పుడు ఇంప్లిమెంట్ చేస్తారు.

శ్రీ పి. వి. నరసింహారావు :— అదే చెప్పాను. ఆలస్యం చేయడంవల్ల ప్రభుత్వ దృష్ట్యా కూడా ఏమీ ప్రయోజనం లేదు. ముందు ఆ తీర్పు రావాలి.

శ్రీ కె. గోవిందరావు :—ముల్కీ రూల్సుతో బాటు రీడియలైజేషన్ ఆఫ్ సర్వీసెస్ చేయబోతున్నారావు ?

శ్రీ పి. వి. నరసింహారావు :—నా ప్రిడిసిసెర్‌గారు చెప్పినట్లు.

(౨) re : Need for enhancement of Scholarships to students belonging to scheduled Castes.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :—అధ్యక్షా, మెడికల్, ఇంజనీరింగ్, ఇతర యూనివర్సిటీ కాలేజీలలో చదుకునే షెడ్యూల్డ్ తరగతుల విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం వారు నెలకు రు. 50 లు మాత్రమే స్కాలర్‌షిప్ ఇస్తున్నారు. నేను స్వయంగా గత నెలలో విశాఖపట్నంలో చూచాను. మిగతా విద్యార్థులతో హాస్టలులో ఉండాలంటే రు. 120 లు అవుతుంది. మామూలు సంసార భోజనానికే అంతా అవుతుంది. మిగిలిన రు. 70 లు ఇచ్చుకోలేక ఒక పూట హాస్టలులో తింటున్నారు. చౌక రకమైన హాస్టలుకు ఎంతదూరమైనా 10 పైసలు బస్‌ఛార్జి పెట్టుకుని వెళ్లి ఒక పూట తిని, మరొక పూట విద్యార్థులు తిండి లేకుండా ఇబ్బందులకు గురి అవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం రు. 50 లను 1952 వ సంవత్సరంలో నేను మద్రాసు శాసన సభలో శాసన సభ్యునిగా ఉండగా ఇచ్చారు. ఇప్పుడు విపరీతంగా ధరలు పెరిగాయి. నవ నాగరికతలు వచ్చాయి. వారి స్కాలర్‌షిప్ మాత్రం పెరుగలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో ముఖం తుడవడంకంటె మిగతా రు. 70 లు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుని సహాయం చేస్తారని మీ ద్వారా పూజ్యులైన మంత్రిగారికి కోరుతున్నాను. మంత్రి గారికి కూడా అక్కడ వారి ఇబ్బందులు చెప్పుకున్నారు. ప్రభుత్వానికి ఇంకా డబ్బు ఇవ్వడానికి స్తోమతులు లేకపోతే ప్రతికాలేజికీ ఒక హాస్టలు వారికి పెట్టించాలని కోరుతున్నాను. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు:— అధ్యక్షా, అట్టడుగున ఉన్న సాంఘిక వర్గానికి చెందినవారు షెడ్యూల్డ్ తరగతులవారు. బహు కష్టం మీద కొద్దిమందికి చదువుకోడానికి అవకాశం దొరుకుతోంది. చదువుకున్నవారిని కూడా ఈనాడు పరిపాలనా విధానంలో చిన్నచూపు చూస్తున్నాము. ఇప్పుడు సోషలిజం అమలు చేస్తామంటున్నారు. కదా 10 సంవత్సరాల క్రితం నిర్ణయించిన స్కాలర్‌షిప్పులనే ఈనాడు కూడా ఇవ్వడమంటే ఏ విధంగా కళ్లు మూసుకుని ప్రభుత్వం వ్యవహరిస్తున్నదో తెల్పవలసి ఉంటుంది. కాకినాడ హాస్టలులో ప్రతి విద్యార్థినుంచి రు. 40 లు తీసుకుంటున్నారు. వారికి ఉదయం టిఫిన్ కూడా ఈ మధ్య ధరలు పెరిగాయని ఇవ్వడం మానివేశారు.

కూరలు తగ్గించారు. వారు చాలా బాధలకు గురి అవుతున్నారు, వారిని ఈ దశకు తీసుకురాకూడదు. క్రొత్త ముఖ్యమంత్రిగారు వచ్చారు. వారు తక్షణమే సరిదిద్దుతారని ఆశిస్తున్నాను. ఆయన ప్రిడిసిసెర్ ఎన్నో వాగ్దానాలు చేసారు. వాటిని వీరు అమలు చేస్తే బాగుంటుంది. పి. వి. నరసింహారావుగారు ముఖ్యమంత్రి ఐన తరువాత వారికి ఉదయం టిఫిన్ ఇవ్వడం మానివేస్తారు. స్కాలర్‌షిప్స్ హెచ్చు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి రికమెండ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—మెరిటోరియస్ స్టూడెంట్స్‌కు 60 పర్సెంటు పెంచారు. 60 పర్సెంటుకంటె ఎక్కువ మార్కులు వచ్చిన వారికి పెంచారు. ఇటీవల సాంఘిక సంక్షేమ మంత్రుల సమావేశంలో అందరికి పెంచవలసిందిగాను మిగతా వారికి చాలడం లేదని చెప్పడం జరిగింది. వారు మాత్రం అందరికి పెంచడానికి వీలు లేదని ధనం లేదని చెప్పారు. ప్రస్తుతం పెంచమనేది తెలివైన పిల్లలకు మాత్రమే అమలులో ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వి. కె. రావు :—ఉదయం టిపిన్ ఇవ్వడం మానివేసారు.

శ్రీ పి. వి. నరసింహారావు :— ఏమిటో కనుక్కుంటాను.

(5) Death of a teacher in Govrnment Training College, Nellore due to starvation.

Sri A. Madhava Rao (Nellore) :—will not the Chief Minister agree with me if a teacher dies of starvation in this State?

Sri P. V. Narasimha Rao :— In the first place. I do not agree with the fact as alleged that there is any one who died of starvation. అక్కడనుంచి ప్రారంభమవుతోంది మన డిస్ అగ్రిమెంటు.

Sri A Madhava Rao :— Sir, it has become a fashion that wherever there rs truth it is being suppressed. I request the Chief Minister to hear me because this is a very important is sue, where a man died of starvation; I know it perfectly well; I brought to the notice of the Chief Minister that eight teachers whave been transferred from Telangana to Andhra by creation of supernumerary posts are denied salaries for eight months. Here is one teacher who died of starvation. When it was brought to the notice of the Collector, what hapeened was, have got a certificate that They he died cf some disease. I know that he never had food for eighth months and he was maintaining himself only by borrowings and ultimately when he could not get anything, he died of starvation after starving for about 25 days. The Advocates' Assocation and other Associations went there and paid contributions for the emoval of the corpse to the

burial ground. This is what has has happened. When I went to the Collector and apprised him of this and asked him to sanction exdgratia payment, he promised to do it. But ultimately, the District Educational Oficer went there and he said that the teacher has not died of starvation, lest it should affect him. In fact, I request the Chief Minister to come to Nellore and make a public enquiry and I will be in a posiaion to produee wittnesses to say that this man died of starvation. How is it that they did not get salaries for eight months? When I wrote to the D. P. I., the D. P. I. says that there is no budgetary provision. Having created supernumerary posts, how is it that the Government could not provid budgetary provision? request the Government to institute an open enquiry and fix the Iresponsibility. It is a damn shame for this Government.

శ్రీ పి. వి. నరసింహారావు:—పోస్టు కంటిన్యూ చేయడము జరిగింది. జీతాలు యిస్తున్నారు. వీరు ఏదో ఆకలితో చనిపోయారనేది కరెక్టు కాదు. డాక్టరు సర్టిఫికేట్ వుంది. It will not be correct to say that the death of the teacher was a direct result of non-payment of salaries due to want of Government orders sanctioning the posts. It is understood by the medical authorities that Peritdonitis is not caused of starvation.

శ్రీ ఎ. మాధవరావు :—నెల్లూరు వచ్చి ఎంక్వయిరీ చేయించండి. సాక్ష్యం యిప్పిస్తాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—సాక్ష్యము అక్కరలేదు. వారికి జీతాలు దొరక లేదు అని చెప్పడానికి ఏమీ సాక్ష్యము అక్కరలేదు.

శ్రీ ఎ. మాధవరావు :— ఆకలితో చనిపోయారని సాక్ష్యము యిప్పిస్తాను. ఎంక్వయిరీ చేయించండి.

Sri P. V. Narasimha Rao :—It is a medical matter.

శ్రీ ఎ. మాధవరావు :— అన్నమో రామచంద్రా అని అలమటించి చచ్చి పోయారు. ఎంక్వయిరీ చేయించండి. సాక్ష్యము యిప్పిస్తాను.

శ్రీ బి. పాపిరెడ్డి (అల్లూరు) :—అధ్యక్షా, మాధవరావుగారు యిచ్చిన ఇన్ఫర్మేషన్ తప్పు. ఆ చనిపోయినవారు ట్రెయినింగ్ కాలేజి టీచరు కాదు. మునిసిపల్ టీచరు.

శ్రీ ఎ. మాధవరావు :—వారు ట్రెయినింగ్ కాలేజీలోనే టీచరుగా వున్నారు.

(6) re :—Misappropriation of money by the Principal, Mount Fort High School, Khammam.

శ్రీ రజాబ్ అలీ :— అధ్యక్షా, ఖమ్మం పట్టణములోని మౌంటు ఫోర్టు హైస్కూలు ప్రిన్సిపాల్ గా వున్న భోగిరెడ్డిగారు 80 వేల రూపాయలు అపహరించినట్లు

వసూలు చేసినది, ప్రభుత్వము గ్రాంటు రూపములో యిచ్చినది కాజేసి కూర్చున్నారు. ఇది ఆడిట్‌లో వ్యక్తము అయినది. వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణగారు, మరొక టీచరు రాయప్పగారు తోడ్పడ్డారు అనే ఉద్దేశ్యముతో వారిని ఉద్యోగమునుంచి ఊస్టు చేశారు. ఆయన అక్రమముగా వసూలు చేసిన డబ్బు లెక్కలలో లేవు. పిల్లల నోరు కొట్టి కాజేసిన ఈ విషయము పెద్ద ఎత్తున ఖమ్మం పట్టణములోని 55 వేల ప్రజానీకాన్ని కలవరపాటు చేసినది. ఇది ఏమి చిన్న విషయము కాదు. రోమన్ కాథలిక్ మేనేజిమెంటు క్రింద నడుపబడుతూ, దానిద్వారా వస్తున్న పాలు, పుస్తకాలు, వస్తువులు అన్నీ కాజేసి ఆ సంస్థకు కళంకము తెచ్చిన జోజిరెడ్డిగారి పైన గతములో లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఇలాంటి తీర్మానమే రావడము జరిగింది. దానికి ఇప్పుడు ముఖ్యమంత్రిగా వున్న పి. వి. నరసింహారావుగారు తగిన చర్య తీసుకొంటామని చెప్పారు. ఆ చర్య చర్యగానే మిగిలిపోయినది. ఈ విషయములో అక్కడున్న పౌరులు సెంట్రల్ గవర్నమెంటుతో కరస్పాండెన్సు నడుపుతున్నారు. ఎలాంటి చర్యతీసుకోనందువల్ల ఆయన పెద్ద పలుకుబడి కలవాడుగా, ధనాపహరణ చేసినా ఎవరూ ఏమీ కదిలించలేరు అనే అహంభావపూర్వకముగా ప్రగల్భాలు పలుకుతున్నారు. వైస్ ప్రిన్సిపాల్‌గా వుండిన లక్ష్మినారాయణగారు సంవత్సరము నుంచి ఉద్యోగము లేకుండా వున్నారు, డిపార్టుమెంటు సమయస్ఫూర్తిగా ఎంటర్ అయినది. ఆ రికార్డు అంతనూ డి. ఇ. ఒ. దగ్గర పెట్టుకొన్నారు. 80 వేలు కాజేసిన జోజిరెడ్డిగారు అక్కడ ఎంతకాలము కొనసాగాలి, అక్కడ ప్రజల ఆవేదన ఆందోళన పోవడానికి వీలుగా సమాధానము యివ్వాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు .—— చర్య తీసుకొంటాము అని గత సమావేశములో చెప్పాను.

(Dr. T. S. Murthy in the Chair)

శ్రీ పి సుబ్బయ్య :—— అధ్యక్షా, 80 వేల రూపాయలు ఆయన సేకరించడములో అయన ఎలాంటి పనులు ఆయన చేశారనేది చాల ముఖ్యము. అక్కడ ఒక అటెండర్ వుంటే 3 మంది వున్నట్లుగా, 4 మంది బంట్రోతులు వున్నట్లుగా దొంగ లెక్కలు వ్రాసి డబ్బు తిన్నారు. పిల్లల దగ్గరనుంచి అక్రమంగా డొనేషన్స్ వసూలు చేశారు. మాగజైను స్టార్ట్ చేస్తున్నామని పిల్లలనుంచి డబ్బును వసూలు చేశారు. ఇంగ్లీషు మీడియమ్, తెలుగు మీడియమ్‌లలో చెబుతున్నామని ఆయా పేర్లు డి. యిఓకి వ్రాసి ఆ రకముగా గల్లంతు చేయడం జరిగింది. వైస్ ప్రిన్సిపాల్, ఒక టి. ఇది టిచరు బయటపెట్టారని వారిని తీసివేయడము జరిగింది. వెంటనే ప్రభుత్వము దర్యాప్తు జరిపి, వారిని రీ-ఇన్‌స్టేట్ చేయడానికి పూనుకోవాలి లేకపోతే అక్రమాలు బయటకు రావు. వాటిని అరికట్టలేము. వెంటనే చర్యతీసుకొని అక్రమాలను ఆపుచేయాలని కోరుచున్నాము.

శ్రీ పి. వి నరసింహారావు :— డి. పి. ఐ. కార్యాలయమునుంచి అక్కడ లెక్కలు పూర్తిచేయడానికి చీఫ్ ఆడిటర్‌ని పంపించాము, వారు లెక్కలు పూర్తిచేశారు. 15 రోజుల మాత్రమే లెక్కలు పూర్తిచేయడము జరిగింది. నేడో, రేపో రిపోర్టు వస్తుంది. స్పెసిఫిక్‌గా చూడాలనే హైదరాబాదు నుంచి చీఫ్ ఆడిటర్‌ని పంపించాము' అక్కడ వారిని వేయలేదు. రిపోర్టు రాగానే చర్య తీసుకొంటాము.

Sri P. V. Narasimha Lao :—Regarding reinstatement of teacher like Vice-principal and others, the District Educational Officer has issued instruction to the Correspondent to pay salaries to Sri Lakshmiraranyana and a reply is awaited from the Correspondent-

(7) re ;—Need for starting Degree Colleges in Warangal and Parakal.

శ్రీ సి. జంగారెడ్డి :—వరంగల్లు జిల్లాలో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులకు డిగ్రీ కళాశాలల్లో సీట్స్ దొరకక, ఉద్యోగాలు దొరకక తిరుగుతున్నారు కలెక్టరు ఆఫీలో జరిగిన మీటింగుకు విద్యార్థులు వచ్చారు. ముఖ్యమంత్రిగారు వరంగల్లు వచ్చినప్పుడు వారికి మెమొరాం ఇచ్చారు. ఇంతవరకు వారికేవిధమైన సౌకర్యం కల్గించబడలేదు. వరంగల్లు జిల్లాలో 6 తాలూకాలు వున్నప్పుడు ఒక్క తాలూకాలో కూడా డిగ్రీ కళాశాల లేకపోవటం విచారకరం. అందరూ వరంగల్లులో చదువుకోవాలంటే కష్టం పరకాలవంటి స్థలాల్లో కళాశాల వుండవలసిందే. మానేపూరు, ములుగు, మహబూబాబాద్, హుజూరాబాద్ ప్రాంతాలలోని విద్యార్థులు చదువుకోటానికి వీలువుంటుంది. కనుక అక్కడ వెంటనే స్థాపించటానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ. పి. వి, నరసింహారావు :— డి. పి. ఐ. వరంగల్లులో డిగ్రీ కళాశాల ప్రారంభించటానికి ప్రపోజల్స్ పంపించారు. అవి పరిశీలనలో వున్నాయి. వెంటనే నిర్ణయం తీసికొంటాము. జంగారెడ్డిగారికి తెలుసు, వరంగల్లులోనేగాక మహబూబాబాద్‌లో కూడా డిగ్రీ కళాశాల వచ్చింది, వరంగల్లు జిల్లాలో ఒక్కచోటనే వుండనికాదు యింకో తాలూకాలో కూడా వచ్చిందని మనవిచేస్తున్నాను. పరకాలలో ఇప్పట్లో వచ్చేట్లు కన్పించటం లేదు.

(8) re:—Need for making Mancherial a Centre for Intermediate Examinations.

శ్రీ జి. జంగారెడ్డి :—మంచిర్యాల కాలేజీలో విద్యార్థులు 280 మందికి 14 మంది ప్యాస అయ్యారు. మిగిలినవారు సప్లిమెంటరి పరీక్షను కూర్చోవలసివుంది, వారంతా అదిలాబాద్ వెళ్ళి పరీక్షలు వ్రాయాలంటే ఇబ్బందిగా వుంటుంది. మంచిర్యాలలో సప్లిమెంటరి పరీక్షకు సెంటర్ పెట్టాలని విద్యార్థులు మంత్రిగారికి రిప్రజెంట్ చేశారు, అక్కడ సెంటర్ ఏర్పాటుచేస్తే చేస్తున్నారు, పిరిపూరు. కాగజ్‌నగర్‌కు కూడా దగ్గర్లో వుంటుంది కనుక మంచిర్యాలలో సెంటర్ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—పెట్టాము.

(9) re :—Need for easy sanction of scholarships to students of scheduled Castes, Tribes, etc.

శ్రీ వి. సి. కేశవరావు :—షెడ్యూల్డ్ కాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్స్, బాక్‌వర్డ్ క్లాసెస్ వారికి ఇంతవరకు స్కాలర్‌షిప్స్ శాంక్షన్ చేయలేదు. ఈ స్కాలర్‌షిప్స్ ఇచ్చే విషయంలో డిసెంట్రలైజ్‌చేసి డెప్యూటీ కలెక్టరు ద్వారా ఇప్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. గత సంవత్సరం ఈ స్కాలర్‌షిప్స్ శాంక్షన్ చేయకపోవటంవల్ల గవర్నమెంటుకు 24 లక్షలు మిగిలింది. ఆ డబ్బు ఏమయిందో కూడా తెలియదు. ఈ సంవత్సరం అప్లికేషనులు ఎవరికి ఇవ్వాలో ప్రభుత్వం ఇంతవరకు నిర్ణయించలేదు. షెడ్యూల్ కాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్స్, బ్యాక్ వర్డ్ క్లాసెస్ విద్యార్థులు స్కాలర్‌షిప్స్ అందక ఇబ్బందులు పడుతున్నారు. స్పెషల్ ఫీస్ కట్టలేకుండా వున్నారు. హాస్టల్ ఫీ కట్టలేకుండా వున్నారు. డిప్యూటీ కలెక్టరు గారికి అధికారం ఇస్తే వారి ఆఫీసుచుట్టు తిరగాలంటే వీరికి టైమ్ వుండదు. కనుక డిసెంట్రలైజ్ చేయకుండా పూర్వపు పద్ధతేవుంచి వారికి త్వరగా స్కాలర్‌షిప్స్ అందే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—డిసెంట్రలైజ్ చేయాలనుకొన్నది ఆలస్యాన్ని తగ్గించటానికే కాని ఆలస్యాన్ని పెంచటానికికాదు. దానితో సాధక బాధకాలున్నాయి. ఈ లోపల స్కాలర్‌షిప్స్ రెన్యూచేసి రిలీజ్‌చేయటం జరిగింది. షెడ్యూల్డ్‌కాస్టుపై 7 లక్షల చిల్లర, హరిజన క్రిస్టియన్స్‌పై 2 లక్షల చిల్లర, ఎకనమిక్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ పైన 11 లక్షల చిల్లర, గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఇచ్చిన 25 లక్షలు, లో ఇన్ కం గ్రూప్ క్రింద 1 లక్ష ఈ విధంగా రిలీజ్‌చేయటం ఇంతవరకు జరిగింది. ఫ్రెష్ అప్లికేషన్స్‌కు నోటిఫికేషన్ ఇవాళో రేపో డైరెక్టర్ ఇష్యూ చేస్తారు. ఏమి ఆలస్యం జరుగకుండా చూస్తాము.

(10) re: Difficulties of students due to shifiting of Sri Ramachandar Arts and Science College from Kothagudem to Ramavaram.

శ్రీ జి. సత్యనారాయణ :—కొత్తగూడెంలోని శ్రీరామచంద్ర ఆర్ట్స్ సైన్స్ కాలేజి 64 లో ఆడిటోరియంలో ప్రారంభించబడింది. దానిని 1969లో రామవరానికి తీసుకువెళ్ళారు. ఇలామార్చటంవల్ల విద్యార్థులకు నెలవారీ 4,000 రూపాయలు ఖర్చు అవుతున్నదని విద్యార్థులు చెప్పారు. రామవరంలో కాలేజి షెడ్స్‌లో పెట్టటం చేయటంవల్ల వర్షానికి, ఎండకు బాధపడుతున్నారు. అది కాలరీ ఏరియాలో వుంది. క్రింద బొగ్గు గనులు వుండటంవల్ల భూకంపం వస్తే కూలిపోతుందని అంతా భయపడుతు

తున్నారు. ఇద్దరు ముగ్గురు ఒకే పరికరాన్ని వాడుకోవలసివస్తున్నది. ప్రైవేట్ మేనేజ్‌మెంటులో డబ్బు దుర్వినియోగం అవుతున్నది. దానికి సంబంధించి 2 సంవత్సరాలకు పూర్వం కాలెక్షన్ ఇస్తే ఇన్వెస్టిగేషన్ జరిగింది. తరువాత పెటీషన్ చేశారు. విద్యార్థులు మిస్‌అప్రొప్రియేషన్ జరుగుతున్నదని చెప్పారు. సింగరేణి కాలరీస్‌వారు 31-3-64 న 25 వేల రూపాయలు, 24-2-65 న 50 వేల రూపాయలు, జూన్ 66 లో 5 వేలు ఇచ్చినట్లు చెప్పారు. గవర్నమెంటు గ్రాంటు 66 జూన్‌లో 20 వేలు ఇచ్చినట్లు చెప్పారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ జూన్ 68 లో 18,506 రూపాయలు ఇచ్చినట్లు చెప్పారు. విద్యార్థుల తల్లి దండ్రులు డొనేషన్ క్రింద ఇచ్చింది 55 వేల రూపాయలని, విద్యార్థులు స్వయంగా 15 వేల రూపాయలిచ్చారని చెప్పారు. కాషన్‌డిపాజిట్ క్రింద 64, 65, 66, 67 సంవత్సరాల్లో విద్యార్థులు కట్టిన 14 వేలరూపాయలు ఇంతవరకు తిరిగి ఇవ్వలేదని చెప్పారు. లేబొరేటరిలో పరికరాలు లేవనిచెబుతున్నారు. పేద విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వమంటే ఇవ్వటం లేదని చెపుతున్నారు. 68 ఆగస్టులో అనంతరెడ్డి. సంగమేశ్వరశెట్టి గార్లచే ఆడిట్ జరిగింది కాని ఆ రిపోర్టు సప్రెస్ చేయబడింది. తరువాత కాలరీస్ వారిచే ఆడిటు చేయబడింది. ఆ రిపోర్టు విసరాంన్ని పి ద్వారా ముఖ్యమంత్రిగార్కి అందచేస్తున్నాను. కన్‌స్ట్రక్షన్ అంటు బిల్డింగుకు యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ వారు 28,500 రూపాయలు ఇచ్చినట్లు చెప్పారు. తెలంగాణా రీజనల్ కమిటీ డెవలప్‌మెంటు కమిటీ తరఫునుండి 2 లక్షలు నేను ఇప్పించాను. ఇంతవరకు భవనాలు కట్టలేదు. కొత్తగూడెంలో నాగేశ్వరటాకీసు ఉండగా అది పాయఖానాకని. యుటెస్టియల్ ఎస్టేటు పెద్దకాని కట్టాలని కోరుతున్నారు. ఖమ్మం కాలేజీలో టరమ్‌ఫీజ్ 48 రూపాయలుంటే ఇక్కడ 180 రూపాయలుపుంది. ప్రభుత్వం తక్షణం ఈ కాలేజీని తీసుకోవాలని కొత్తగూడెంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, దీనికి సంబంధించి విద్యార్థుల్లు యిప్పటికి అనేకసార్లు నా దగ్గరకు రావడము జరిగింది. వారికి వున్నటువంటి యిబ్బందులు చెప్పారు. వారు ఏమంటారంటే, ప్రభుత్వమువారు వెంటనే తీసుకోవాలంటారు. దీనిలో యిబ్బంది వుంది. వారు యిష్టే మాత్రము మేము తీసుకోగలము. మేనేజ్‌మెంటువారు యివ్వడానికి సిద్ధముగా లేకపోతే మేము తీసుకునే ప్రసక్తిలేదు. దానికి చట్టము అంగీకరించదు. ఇంకొక విషయము అక్కడి కాలేజీని రామవరమునకు మార్చినారు. దానివల్ల విద్యార్థులకు అనేక అసౌకర్యాలు వున్నాయని చెప్పారు. [illegible] గురించి జాయింటు డైరక్టరు అక్కడికి వెళ్ళి పరిశీలన జరిపి వారము వని [illegible] రిపోర్టు యివ్వడానికి చెప్పడము అయింది. ఆయన వెళ్ళి ఎక్కడ సౌకర్య[illegible] వుంటుందో చూస్తారు. రెండు మూడు అంశాలు భవనము కొరకు ఖర్చుపెట్టి[illegible]

తుంది. కాబట్టి ఎక్కడ సౌకర్యంగా వుంటుందో,ఎక్కడ పెడితేబాగుంటుందో ఆయన రిపోర్టు యిస్తే దానిమీద చర్యతీసుకోవడము జరుగుతుందని మనవి చేస్తున్నాను. తక్కిన విషయాలు, యింటర్నల్ ఆడిటుకు సంబంధించి, లెక్కలకు సంబంధించినవి, వాటిపైన ఎంతవరకు అజ్మాయిషి చేయడానికి వీలు వుంటుందో పరిశీలించి చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

## (11) Torture and illegal arrest of one person in Anantapur District,

Mr. Chairman :—Now, Sri G. Latchanna, Sri Ratnasabhapathi and others have given notice of a motion to call the attention of the Chief Minister to the torture of Sri D. Venkata Ranga Reddy of Dorigal in Anantapurd Dist. on the ni ht of 10-10-1971 by the Police after an illegal house search.

Dr. T. V. Chalapathi Rao :—I raise a point of order, Sir. The alleged torture of D. Venkata Ranga Reddy is subject matter of enquiry by the Judicial First Class Magistrate, Anantapur. On 15-10-1971, Mr. D. Venkata Ranga Reddy. about whose torture Ssi B. Ratnasabhapathi and others want to call the attention of the Chief Minister, has filed a charge-sheet against the A. S. P. and the other S. Is. of Police before the Judicial First Class Magistrate, Anantapurs alleging that he was tortured. I do not know, when the hon. Speake, admitted this motion and if he knew of this fact. When this har become a subject-matter of enquiry by the Judicial First Class Magistrate, Auantapure, which is pending, I request you, Sir, to kindly rule it out of order and not to allow this motion to be discussed.

Sri B. Ratnasabhapathi ;—It is a pity that Dr. Chalapathi Rao, who till a few hours ago, was an enlightened apponent of the Government has metamorphosised himself into a staunch champion ..

Dr. T. V, S. Chalapathi Rao:—This has absolutely no relevance. Metamorphosis has become earlier with Mr. Ratnasabhapathi Mudaliar. My only submission is this is sub judice. Let him say it is not sub-Judice.

Sri B. Ratnasabhapathi :—He has stated that he did not know how the Speaker has admitted it. The fact that it is admitted shows that it does not come under sub judice. The hon. Speaker must have known at the time when he admitted it that it does not become sub judice.

Dr. T. V. S. Chalapathi Rao :—Hon. Speaker is not aware of it, and nobody informed him. I am not speaking of the facts that are there in the complaint.

Sri B. Ratnasabhapthi:—I am only speaking of the facts which have been represented to the chief Minister. The fact that torture has taken plaee is something different from a complaint which somebody has given before somebody else.

(Sri G. Venkata Reddy in the Chair)

Mr. Chairman :—The point of order raised by Dr. T. V. S. Chalapathi Rao relates to general practice and precedent so far as this House is concerned. We are not going into the merits or demerits of the complaint or the counter-complaint or the charge-sheet or F. I. R. Here, in this case it is the particular conduct of the Police Officer that is being discussed. That is way it is admitted. There is no point of order here. The motion can be discussed in the House.

Dr. T, V. S. Chalapathi Rao :—The conduct of the Police officer has become the subject matter of the enquiry in that court. I agree with Mr- Venkata Reddy that the police officer could be discussed here. But minus conduct of the conduct, there is no torture. I reiterate that it is sub judice and cannnot be discussed here.

Mr. Chairman :- I do not know whether any complaint haa been made in the court, This House is not officially aware of that. I do not know how far what the hon. Member has just now said is correct or true.

Dr. T, V. S. Chalapathi Rao :—I am informing the. House that it is subject matter of an enquiry there. Two writs were also there. It is sub judice.

Sri B. Ratnasabhapathi :—The writs have been disposed of.

Dr. T. V. S. Chalapathi Rao :—The Judicial Ffrst Class Magistrate has not disposed of the case pending before him,

Mr. Chairman :—Now, Mr. Ratnasabhapathi will speak.

Dr. T. V. S. Chalapathi Rao (Vijayawadt-East) :—You have given the ruling, Sir.

Mr. Chairman :—Yes.

Sri B. Ratnafabhapathi :—The call-attention motion has been bridged and typed, It reads thus:

"to call the attention of the Chief Minister to the torture of Sri B. Venkata Ranga Reddy of Dorigal in Anantapure District on the night of 1?-10-1971 by the Police after an illegal house search".
10 మంది మా కాల్ ఎటెన్షన్‌ను యిచ్చాము. అంతేగాను, యీ జిల్లాలో వున్నటు వంటి ఎం. ఎల్. ఏ.లు, ఎం. ఎల్. సి. లు, సమితి ప్రెసిడెంట్స్, జిల్లాపరిషత్ చైర్మన్, కాంగ్రెస్ పెద్దలు వీరందరు కూడా యీ విషయాన్ని గురించి [illegible]

స్టరుగారికి అర్జీమూలకంగా తెలుపుకున్నారు. డిప్యూటీ చీఫ్ మినిస్టరుగారికి తెలుపుకున్నారు. ఐ. జి. గారికి తెలుపుకున్నారు. దీనిలో వున్నటువంటి ముఖ్య అంశాలను మీ దృష్టికి తీసుకవస్తాను. 10-10-71 వ తేది అర్ధరాత్రి మీదట. అనంతపురము జిల్లాలో కదిరి తాలూకా దోరిగల్ అనే గ్రామములో డి. వెంకటరెడ్డిగారు అనే వారు వున్నారు—వారి యింటికి అసిస్టెంటు సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, ఆయన కేవలము అప్రెంటీస్‌గా వున్నాడు—ముగ్గురు పోలీసు సబ్‌యినస్పెక్టర్లను తోలుకొని. ఆ రాత్రి 12 గంటల మీదట వచ్చాడు. తలుపు తట్టారు. ఆయన నిద్రపోతూ వుండగా వీరు శబ్దం చేయడము జరిగింది. ఆ ప్రాంతములోకి నక్సలైట్స్ రావడము, అక్కడ జరుగుతున్నటువంటి దారుణాలు, ప్రభుత్వానికి మరి ఆ ప్రాంతములో వున్న వారందరికి తెలుసు, అందువల్ల ప్రప్రథమములో ఆయన తలుపు తీయలేదు, తరువాత ఎ. ఎస్. పి. పోలీసువారు వచ్చినారని తెలిపితే తలుపు తీశారు. తీసినతరువాత, అక్కడికి 40, 50 మైళ్ళ దూరములోవున్న కొత్తపల్లె గ్రామములోని మర్డర్ కేసుకు సంబంధించిన ఎక్యూజ్డ్ మీ యింట్లో వున్నారు. సర్చ్‌చేయాలన్నారు. అర్థరాత్రి సర్చ్ వారంటు అడిగితే లేదన్నారు. అయినప్పటికి సర్చ్ చేయాలన్నారు, ఇల్లీగల్ సర్చ్, అయినప్పటికి కూడా వెంకటరెడ్డిగారు . ప్రభుత్వానికి చూపించవలసినటువంటి గౌరవము, గవర్నమెంటు సర్వెంట్సుకు చూపించవలసినటువంటి గౌరవము చూపించి సర్చ్ చేసుకోవచ్చు అన్నారు. ఇల్లంతా సర్చ్‌చేశారు. సాంక్టమ్, సాంక్టోరియం అంతా సర్చ్ చేశారు. చేసిన తరువాత వారు కన్పించలేదు, సర్చ్ వారంటు లేకుండా సర్చ్ చేయడము ఎంతవరకు సబబో తమరికి తెలుసు, అయినా వారు కన్పించలేదని బయటకు వెళ్లారు. వెళ్ళి ఆయన తమ్ముడి యిల్లును సోదాచేశారు. అయినా కన్పించలేదు. అన్ని చుట్టుప్రక్కల యిండ్లు చూసారు వారికి ఎక్యూజ్డ్ దొరకలేదు. తరువాత వారిని జీపులోకి ఎక్కుమని బలవంతంచేశారు. వారి వయస్సు 70 సంవత్సరాలు, 70 సంవత్సరాలు కలిగినటువంటి వెంకటరెడ్డిగారిని అర్థరాత్రి మీదట జీపు ఎక్కి పోలీసు స్టేషన్‌కు నువాలన్నారు. దాని మీదట ఆయన రెసిస్ట్ చేసిన మాట వాస్తవమే. కాని వారియొక్క ధోరణి చూసి భయపడి జీపులో ఎక్కారు. అక్కడనుంచి జీపులో తిమ్మనాయనిపల్లె అనేటటువంటి ఊరు తీసుకొనిపోవడానికి ప్రయత్నం చేశారు. 1 1/2 మైళ్ళ దూరం పోయిన తరువాత ఆ జీపునుంచిదింపారు. అప్పటికి, దాదాపు తెల్లవారు జామున, 3, 3 1/2 గంటలు అవుతుంది అక్కడనుంచి ఈ 70 సంవత్సరాల ముసలాయనను ఇంకా నాలుగు మైళ్ల దూరం ఉన్న ఆ గ్రామానికి చలిగాలిలో నడిపించారు. ఆ మధ్యలో ఒక వాగు కూడా అడ్డం వచ్చింది ఆ వాగులో దాదాపు మెడవరకూ లోతు ఉన్నటువంటి నీటిలో ఆయనను నడిపించారు. 4, 5 గంటలకు ఆ గ్రామం తీసుకొని పోయారు. అక్కడ వెతకవలసిన ఇళ్లు అన్నీ వెతికారు, ఆతనికి సంబంధించిన స్నేహితుల ఇళ్ళు వెతికారు ఎక్కడా ఎవరూ దొరకలేదు. తరువాత అక్కడ పట్టుకొనే వాళ్ళను

పట్టుకున్నారు. వాళ్ళను జీపులో కూర్చోబెట్టుకొని అనంతపురం తాలూకా పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్ళారు. అప్పటికి 6 1/2, 7 గంటలు అయింది. అక్కడ ఏ. ఎస్. పి. గారు, ముగ్గురు సబ్-ఇనస్పెక్టర్లు ఆయనవద్దనుంచి ఒక స్టేటుమెంటు తీసుకోవాలని శక్తి ఉన్నంతవరకూ ప్రయత్నం చేశారు. ఆ కొత్తపల్లె గ్రామంలో జరిగినటువంటి మర్డర్ కేసులో ఉన్నటువంటి ముద్దాయిలంతా నా వశంలో ఉన్నారు. నేను వారికి ప్రొటెక్షను ఇస్తున్నాను అనే స్టేటుమెంటు ఇమ్మని వాళ్ళ శక్తి ఉన్నంత వరకూ ప్రయత్నం చేశారు. అతను నిరాకరించాడు. అందువల్ల అతను చేసిన నేరం ఏమీ లేక పోగా ప్రక్కన ఉన్న పోలీసు వాళ్ళదగ్గర ఒక లాఠీ కర్ర తీసుకొని అతనిని చితక కొట్టడం జరిగింది. ముఖం అంతా పగిలిపోయింది. రక్తం వచ్చింది చొక్కా అంతా రక్తం అయిపోయింది ఇక్కడ ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించాలి. ఈ వెంకటరంగారెడ్డిగారు జిల్లాలో ఉన్నటువంటి పెద్ద లాండు లార్డు. గౌరవంగా బ్రతికిన కుటుంబంనుంచి వచ్చినవారు, 70 సంవత్సరాలు వయస్సు కలిగినవారు. రాజకీయంగా అన్ని రకాలుగా చాలా గౌరవంగా బ్రతికిన శ్రీవెంకట రంగారెడ్డి గారిని కదిరితాలూకానుంచి అనంతపురంతాలూకా పోలీసుస్టేషనుకు తీసుకొనివచ్చి బాగా చితకకొట్టి వాళ్ళకు ఇష్టం వచ్చినటువంటి టార్చెర్ చేసి పోలీసు వాళ్లు యూజు చేసేటటువంటి మెదడ్సు అన్ని ఉపయోగించి ఆఖరికి భయపెట్టి ఒక స్టేట్మెంటు తీసుకున్నారు. ఆస్టేట్మెంటు ఏమిటో నేను చెప్పగలను. ఆకేసు ఇప్పుడు కోర్టులో ఉందని అంటున్నారు. అటువంటి స్టేట్మెంటును అక్రమంగా, అన్యాయంగా ఎక్స్ట్రాక్టుచేసి ఆ తరువాత కూడా పోలీసు స్టేషనులో ఉంచి వేశారు. మధ్యాహ్నం వాళ్ళ వారికి ఈ విషయం అంతా తెలిసి మెజిస్ట్రేటు కోర్టులో ఒక కంప్లయింటు పెడితే మెజిస్ట్రేటుగారు వచ్చి ఆ జైలులో ఉన్నటువంటి వ్యక్తిని చూసి, ఆ రక్తపు గుడ్డలను చూసి అక్కడ ఉన్నటువంటి వాళ్ళందరినీ విచారించి ఎవిడెన్సు తీసుకొని, స్టేట్మెంటు తీసుకున్నారు. అప్పుడు బెయిలు ఇస్తే బయటపడినాడు. ఈ విధంగా అయితే గౌరవంగా బ్రతకడానికి ఎలా అవకాశం ఉంటుంది. ఇది కనుక వేరే వ్యక్తులు చేసి ఉంటే దీనివల్ల నేరం అయి ఉండేది, చట్టాన్ని ధిక్కరించినట్లు అయ్యేది. వాళ్లు చట్టరీత్యా క్రిమినల్సు అయి ఉంటే కోర్టువారు కాని గవర్నమెంటువారుగాని వారిపైన ఉచితమైన శిక్ష చేసిఉండేవారు. కాని గవర్నమెంటు ఉద్యోగులు చేస్తే, ఇట్లా చట్టానికి వ్యతిరేకంగా ఒక గౌరవంగా బ్రతుకుతున్నటువంటి వ్యక్తిని అక్రమంగా టార్చర్ చేస్తే దీనికి న్యాయంలేదా, ధర్మం లేదా, విచారించే గతి లేదా అని నేను అడుగుతున్నాను, ఇప్పటికి దాదాపుగా రెండు మాసాలకు పైన అయింది, ఈ విషయాన్ని గురించి శాసన సభ్యులు, పెద్దలు అందరూ కూడా తెలియజేసుకున్నారు. ఏమి చర్య తీసుకున్నారని నేను అడుగుతున్నాను. అది జరిగిన రెండు, మూడు రోజులకు డి. ఐ. జి. ఎంక్వైరీ చేసినారు. ఆ ఎంక్వైరీయొక్క పర్యవసానం ఏమిటి? ఈ విధంగా చర్య తీసుకోకపోతే పల్లెలలో భీభత్సం పెరిగిపోతుంది, గౌరవంగా బ్రతకడానికి అవకాశం లేకుండా

ఉంటుంది. ఈ వాతావరణం అనంతపురం జిల్లాలోనే కాకుండా ప్రక్కన ఉన్నటువంటి కడప, కర్నూలు జిల్లాలలో కూడా బ్రహ్మాండమైన ప్రచారం జరిగింది. వాళ్లు చేస్తున్నటువంటి అత్యాచారం ఇదివరకు అసెంబ్లీలో కూడా చర్చ జరిగే పరిస్థితి జరిగింది. కాని ఏవిధమైనటువంటి చర్య తీసుకోకపోతే Is a Policeman free to commit whatever he likes ? Is he not liable to action by the Government ? Can he commit any act, criminal or otherwise. Whether he is a Government, servant, Minister or Chief Minister he is liable to action under the law.

శ్రీ బి. పాపిరెడ్డి :—అసలు ఈ పోలీసు ఆఫీసరులకు పెద్ద వాళ్లు సుభాస్ చంద్రబోసు అని మంచి పేరు పెట్టారు. కాని వారు ఆ గొప్పతనం మాత్రం డెవలప్ చేసుకోలేదు. ఆ గొప్పతనమును నిలబెట్టుకోకుండా ఐ. పి. ఎస్. అనేటప్పటికి ఏమి అవుతున్నది అంటే ఇండియన్ పోగరుబోతు సర్వీసు అయిపోతున్నది. దానిని కొంచెము స్మార్పు చేయించమని కోరుతున్నాను.

శ్రీ పెల్లకూరు రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, ఈ విషయంలో మా జిల్లాలోని పెద్దలందరూ ఈ పార్టీ ఆ పార్టీ అనకుండా అన్ని పార్టీలవారు ఐక్యంగా చీఫ్ మినిస్టరు గారని డిప్యూటీ చీఫ్ మినిస్టరుగారిని కలసి ఈ ఐ. పి. ఎస్ ఆఫీసరు చాలా అమానుషంగా ప్రవర్తించాడని ఇతనిపైన చర్య తీసుకోవాలని చెప్పి ఒక మెమోరాండం సబ్‌మిట్ చేయడం జరిగింది. కోర్టులో ఏదో కంప్లయింటు ఉన్నదానికిని ఇప్పుడు యాక్షను తీసుకోవడానికి ఏమీ సంబంధంలేదు. గవర్నమెంటు సర్వెంటు కాని ఇంకొకరు కాని నేరంచేసి నప్పుడు కేసు పెట్టబడుతుంది. ఇతను గవర్నమెంటు సర్వెంటు. తన ఉద్యోగ నిర్వహణతో ఉద్యోగ నిర్వహణ సక్రమంగా చేయకుండా ప్రజా కంటకంగా వ్యవహరించిన సందర్భంలో, డిపార్టుమెంటల్‌గా యాక్షను తీసుకొనడానికి ఏ మాత్రం అభ్యంతరంలేదు. కాబట్టి వెంటనే ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు:—అధ్యక్షా, ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పినమాట వాస్తవమే. ఆ జిల్లాలో ఉన్న పెద్దలందరూ కూడా ఏ విధమైనటువంటి విచక్షణ లేకుండా పార్టీభేదం లేకుండా ఇంకా ఏ విభేదాలు లేకుండా నా దగ్గరకు వచ్చి దీనిని గురించి చెప్పారు. ఒక మెమోరాండంకూడా ఇచ్చారు. In fact, Sir, I was really impressed by thc general feeling of resent ment which was apparent in the District over this incident. దానిపైన వెంటనే నేను విచారణకు కూడా పంపించాను. అయితే వారు నాకు 20 అక్టోబరు 1971 నాకు ఈ మెమోరాండం ఇచ్చారు. ఇంకో మెమోరాండంకూడా ఈయనదే తప్పని వచ్చింది. అది వచ్చినప్పటికి మేము చేసే విచారణ చాలా తొందరగా చేయమని నేను పంపించాను.

జరిగినది ఏమంటే Sri D. V. Ranga Reddy filed a criminal complaint in the Court of the Judicial First Class Magistrate on 15-10-71 against A. S. C. Bose and three Sub Inspectors of Police in Anantapur in Pinganamalle and Anantpur Police Stations for the alleged offence of having been forcibly abducted and for having kept him in wrongful confinement and for extraction of confession.The Judicial First Class Magistrate took cognizance of the complaint under Sections 324, 330, 365, 367 and 368 I. P. C. and took the case on file as P. R. C. Number 19/71... ఏ ఏ విషయాలు జరిగినాయని వెంకటరంగారెడ్డిగారు తదితర మిత్రులు నాకు చెప్పడం జరిగిందో అదే విషయాలు చెబుతూ 15 అక్టోబరు 1971 నాడే అక్కడ కంప్లయింటు చేయడం జరిగింది. ఆ కంప్లయింటును వారు కాగ్నిజన్సులో తీసుకొని ఇప్పుడు కేసుగా దానిని విచారణ జరుపుతున్నారు. ఈ సందర్భంలో అదే విషయంలో అవే ఫ్యాక్ట్సుపైన ఇంకొక విచారణ జరపడం అనేది సబ్జుడీస్ ఉన్న దానిని మనం దానిలో జోక్యం కలిగించుకున్నట్లు అవుతుంది. కాబట్టి అది సరైన విషయంకాదు. ఇప్పుడు డిపార్టుమెంటల్ ఎంక్వైరి మాత్రం ఏమీచేయడానికి అవకాశంలేదు. అది సబ్జుడీసు ఉందని మనవి చేస్తున్నాను. నేను ఒక్క విషయం మాత్రం చెప్పదలచుకున్నాను. ఒక ఆఫీసరు పొరపాటు చేసినట్లయితే అతనిని షీల్డు చేయడం అనే సమస్య అనేది ఏమీ లేదు. ఇప్పుడు కోర్టులో ఉంది. ఇప్పుడు అతను సర్వీసులో లేడు. అతను లాంగు లీవులో ఉన్నాడు.

శ్రీ బి. పాపిరెడ్డి :—అతను తీసుకున్నది లాంగులీవా లేక సస్పెన్షనా?

Sri P. V. Narasimha Rao :—He has been asked to go on leave. మేమేమీ ఎంక్వైరీ చేయలేదు ఫయిమాఫేసి ఉన్నదా లేదా అనే పరిస్థితులలో కూడా లేము. ఈ లోపలనే కోర్టుకు పోయింది. కనుక నీవు ఉండడం సబబుకాదు నీవు లీవు తీసుకోమని చెప్పడం జరిగింది. As instructed he has gone on leave anp is not on duty.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు:—రెండో మెమోరాండం ఇచ్చారు అన్నారు. దానిమీద ఎంక్వైరి కొరకు ప్రభుత్వం ఏమైనా ఆర్డరు ఇచ్చారా? వెంకటరంగారెడ్డిగారి మీద ఒక కేసు రిజష్టరు చేశారు. That he attempted to assault the Sub Inspector, that he fell down, ete .....

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇప్పుడు అది కోర్టులో కూడా ఉన్నది. అ ధకని ఇప్పుడేమీ చేయడానికిలేదు. డా. చలపతిరావుగారు చెప్పినట్లు ఫ్యాక్ట్సు పైన మేము విచారణ జరపవలసియున్నది. ఆ ఫ్యాక్ట్సు ఏమైనా ఈ నాడు కోర్టు విచారణ జరుపుతున్నది. కనుక వేరే విచారణ మనము చేయలేకుండా పోతున్నాము.

Dr. T. V. S. Chalapathi Rao :—Atleast register a case against him. What is the action taken by the suceeding officers in case that was already registered ?

Sri P. V. Narasimha Rao :—I do not know if it is registered. It must be in the court.

Dr. T, V. S. Chalapathi Rao :— No body is attempting any action in that matter.

Sri P. V, Narasimha Rao :—It is for the court to act.

Dr, T. V. S: Chalapathi Rao :— When the police officers have registered a case, they must act. As you said he went on long leave. His successors must move in the matter. Will you take suitable action ?

శ్రీ బి, రత్నసభాపతి :—తమరికి వెంకటరంగారెడ్డిగారిని గురించి అనంతపురం జిల్లానుంచి పెద్దలంతావచ్చి మీకు రిప్రెసెంట్ చేశారు. మరి ఇంకొక రిప్రెసెంటేషన్ రంగారెడ్డిగారికి అగైనెస్టుగా అది క్రిష్టా. గుంటూరు జిల్లాలనుంచి వచ్చిందా. అనంతపురం ఇల్లానుంచి వచ్చిందా?

Sri P. V. Narasimha Rao :—We need not go into all this.

Sri B. Ratnasabhapathi :— The fact here remains that the people concered in Anantapur district have come and represented that this A. S. P. had indulged in activities which are not permitted under the law. The House is expected to know wheter the counter representation has come from Anantapur distriet people or from Guntur district people or Krishna District people From where does this A. S. P. hail ? I want to know only one point whether a case been registered against Venkatranga Reddy or whether a case has been preferred by Venkatranga Redd. As you said they are all matter-under Sub-judice. నేను తమరికి మనవి చేసేది. ఈ ఇన్సిడెంటు అయిన మూడు రోజులకు డి. ఐ. జి. వారు ఎన్క్వయిరి చేశారు. What happend to that enquiry and what happened to that report. Has he made any recommendation ?

డా. టి. వి. ఎస్. చలపతిరావు :—మొన్న 20 వ తారీఖున చీఫ్‌మినిష్టరు. అనేకమంది మంత్రులు అనంతపురము వెళ్లారు. అప్పుడు ఆ జిల్లావారు మెమొరాండాలు తీసుకువచ్చి ఇచ్చారు. మరి రత్నసభాపతిగారేమో ఇప్పుడు క్రిష్టా, గుంటూరు వారు ఇచ్చారని చెప్పతున్నారు Why should he bring Krishna,. & Guntur, district into this.

Mr. Chairman :—You did not given any memorandum, You don't know who has given.

Sri P. V. Narasimha Rao :—Neither a departmental enquiry nor a magisterial enquiry by Sub-divisional Magistrate could be proceeded with. అది ఆగిపోయింది. ఈ లోపల సబ్ జుడిస్ అయిపోయిందని చెప్తున్నాను.

Mr. Chairman :—Whether the counter petition levelled against Mr. Ranga Reddy is sent for enquiry or not ?

Sri P. V. Narasimha Rao :—It must have been sent, Sir.

Mr. Chairman :—By whom the representation was given is the information wanted by Dr. Chalapathi Rao.

శ్రీ పి. వి. నరసింహారావు :—దాని కాపీ లేదండి.

శ్రీ జంగారెడ్డి :—ఆ ఎ. ఎస్. పి. పేరు చెప్పండి.

శ్రీ పి. వి. నరసింహారావు :— ఎ. ఎస్. సి. బోస్.

శ్రీ ఓ. రత్నసభాపతి పూర్తి పేరు చెప్పండి.

శ్రీ పి. వి. నరసింహారావు :—మాకు వచ్చింది "ఎ. ఎస్. సి. బాస్" అనే వచ్చింది.

శ్రీ బి. పాపిరెడ్డి :— ఐ. జి. పి. ఏమి రికమెండేషన్ చేశారు. గవర్న మెంటుకు ఆ కాండేట్ మీద ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఇంక్వాయిరి చేయమని చెప్పిన సందర్భంలో, ఆ ఫాక్టమీద చేయవలసియున్నది కాని అది యిప్పుడు కోర్టులో ఉన్నది. కాబట్టి ఇక్కడ చేయడానికి వీలులేదు.

శ్రీ బి. పాపిరెడ్డి :—కోర్టులో ఉంటే ఏమి ? అసంతకు అది చేస్తుంది. మీరు డిపార్ట్మెంటుగా చేయవచ్చు కదా ?

శ్రీ పి. వి నరసింహారావు :—లేదండి చేయడానికి వీలులేదు.

Departmental enquiry could not be proceeded with. We could not proceed with tle enquiry.

(12) Hunger-strike by working jouranalists at Hyderabad and Vijayawada.

శ్రీ ప్రగడ కోటయ్య :— అధ్యక్షా, ఈ కాల్ అటెన్షన్ ఇచ్చిన రోజునే హంగర్ స్ట్రయిక్ వర్కింగ్ జర్నలిస్టు ఆపివేయడం జరిగింది. దానికి బ్యాక్ గ్రౌండ్‌గా ఉన్న సమస్యలు ఏమిటో ఈ సమస్యలన్ని సత్వరంగా పరిష్కారం చేయడానికి ప్రభుత్వం అంటే లేబర్ డిపార్టుమెంటు అది సత్వరంగా కృషిచేయగల దని, ఒకవేళ అండర్ టేకింగ్సు కన్సిలియేషన్‌లో ఫెయిల్ అయితే సమస్య ట్రిబ్యూ నల్‌కు రిఫర్ చేయబడుతుందనే విషయంలో ముఖ్యమంత్రిగారు గమనించవలసిన

విషయం ఏమిటంటే మన రాష్ట్రములో ఉన్నటువంటి కొన్ని దినపత్రికల ప్రచురణ హెచ్చుగానె ఉన్నది కాబట్టి వాటిని అప్‌గ్రేడ్ చేయవలసిన అవసరం ఉన్నది. అయితే వాటిని అప్‌గ్రేడ్ చేయడం అంటే సాధారణంగా వారు ఇచ్చిన ఆడిట్ సర్టిఫికెట్సు బట్టి కావచ్చు, లేకపోతే వారు ప్రజెండ్ చేసేటటువంటి ఫైనాన్షియల్ స్టేట్‌మెంటు కావచ్చు. వాటిని ఆధారము చేసుకొని ఆదాయాన్ని దృష్టిలొ పెట్టుకొని పత్రికలవలన అప్‌గ్రేడ్ చేయడంవలన వర్కింగ్ జర్నలిస్టు క్యాటగరైజేషన్ కూడ మారుతుంది, మారాలి. దానివలన మినిమం బోనస్ యాక్టు ప్రకారం వారికి బోనస్ కాకుండా లాభాలు సమకూర్చినందుకు అదనంగా బోనసులు కూడ ఇవ్వవలసిన పరిస్థితులు ఉన్నవి. కాని లాభాలు మరుగుపరచడం ద్వారా వారికి రావలసిన బోనసు రావడంలేదు. ఈ వర్కింగ్ జర్నలిస్టు క్యాటగరైజేషన్ విషయంలో కూడ, వీరు ఈ రోజున రిపోర్టరు కావడం, రెండవ రోజున కరస్పాండెంటు కావడం, మరొక రోజు సబ్ ఎడిటర్ లేకపోతే ప్రూఫ్-రీడర్ కావడం ఈ విధంగా ఒక మనిషితోనె వరుసగా అన్ని డ్యూటీసు తీసుకోవడం సరి అయినటువంటిది కాదు. ఎంతవరకు అయితే ఆ వర్కింగ్ జర్నలిస్టుకు సరి అయినటువంటి క్యాటగరైజేషన్ ఉండదో అంతవరకు వారికి సరిఅయిన జీతబత్యాలు ఉండవు. దీనిని మాత్రం మన దిన పత్రికలు నిర్లక్ష్యం చేసి ఒకే వర్కింగ్ జర్నలిస్టు క్యాటగరీ పెట్టుకొని వారినే అన్ని విధములుగా ఉపయోగించుకొంటున్నారు; తప్ప సర్వీసస్‌కు ఇవ్వవలసిన రెమ్యూనరేషన్ మాత్రం ఇచ్చేదానికి సిద్ధంగా లేవు అనేటటువంటి విషయం కూడ ఒకటి ఉన్నది.

కాబట్టి ఈ విషయాలన్నీ కూడ చాలాకాలంగా చెప్పుకుంటూ ఉంటే కనీసం లేబర్ డిపార్టుమెంట్ కన్సీలియేషన్ కూడ అండర్‌టేకింగ్ చేయడం లేదు. అయితే ముఖ్యమంత్రిగారు 8 వ తారీఖున కన్సీలియేషన్ అండర్‌టేకింగ్ చేయబోతున్నారు లేబర్ డిపార్టుమెంటు అంటున్నారు. ఒకవేళ కన్సీలియేషన్ సాధ్యం కాకపోతే ఇది వెంటనే ట్రిబ్యూనల్‌కు పంపించి వారికి న్యాయం కలుగచేయడానికి ప్రభుత్వము తప్పకుండా పూనుకోవలెనని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, నాగరిక సమాజములో జర్నలిస్టులయొక్క హక్కులు కాపాడకపోయినచో సమాజము వక్రమార్గములో ఉంటుంది. అందులో ముఖ్యంగా విజయవాడ పట్టణము చాలా అభివృద్ధి చెందినటువంటిది. అక్కడనుంచి నాలుగు కోట్ల ఆంధ్ర ప్రజానీకానికి వివిధ వార్తలు, సమాచారము పత్రికల ద్వారా అందించడం జరుగుతున్నది. ఈ సందర్భంలో ఈనాడు ఈ హంగర్ స్ట్రయిక్ చేసి డైరెక్ట్ యాక్షన్‌కు ప్రభుత్వమువారిని డ్రైవ్ చేసినటువంటిది విచారకరము. అయితే ముఖ్యమంత్రిగారు వాగ్దానము చేశారు, వాళ్ళ కోరికలను ఆలోచిస్తామని అన్నారు. ఇప్పటివరకు ఆలోచనలతో తేలిందో నాకు తెలియదు. ఈనాడు వారు కోరుతున్నటువంటి

బోనసు, 20 పర్సెంటు. వేజ్ బోర్డు ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి న్యూస్ పేపర్సును ఆదాయమునుబట్టి రీక్లాసిఫై చేయాలి. దాని కెపాసిటీనిబట్టి పే ఇన్‌క్రీజ్ చేయాలి. ఈ న్యూస్ పేపర్స్ ఎంప్లాయీసుకు, వర్కింగ్ జర్నలిస్టులకు వాళ్ళందరికి కూడ పెంచాలని ఉన్నది. అదేమీ జరగలేదు.

(Mr. Deputy Spekar in the Chair)

కనీసం ట్రైపార్టయిట్ మీటింగ్ పెట్టినప్పుడు మేనేజిమెంట్సు హాజరుకావడం లేదు. అకౌంట్సు ప్రొడ్యూస్ చేయడం లేదు. ఈ వేజ్ బోర్డు రికమెండేషన్స్ అమలు పెట్టవలసిన బాధ్యత ఉన్నా ప్రభుత్వం చర్య తీసుకొనుటలేదు. ముఖ్యమంత్రిగారు జర్నలిజంలో ఉన్నారో, లేదో, తెలియదుగాని గ్రంధ రచయిత అని విన్నాము. గ్రంధ రచన జర్నలిజంనుంచి ఉద్భవించాలి. ఇప్పుడు వర్కింగ్ జర్నలిస్టు ఆక్టు ఉన్నది. అది ప్రభుత్వం పరిశీలించిందా ? ఏ ఎంప్లాయర్ అయినా ఆ సూత్రాలు పాటించకపోతే ప్రభుత్వం చర్యతీసుకోవాలి ఇప్పటికి కించిత్ చర్యకూడ తీసుకో లేదంటే ప్రభుత్వం ఎంప్లాయర్సు యొక్క ఆధీనంలో ఉన్నదని భావిస్తున్నాను. ఎంప్లాయర్ అనేవాడు పేపరులో రెండు అక్షరాలు కూడా వ్రాయడం లేదు. ఆ పని అంత వర్కింగ్ జర్నలిస్ట్స్ పైన ఆధారపడి ఉన్నది. ఎంతో కష్టించి పనిచేసే జర్నలిస్టుల సమస్యలు పట్ల ప్రభుత్వ శ్రద్ధ వహించి పరిశీలించాలి. వారు హక్కులగురించి ఆందోళన చేసేటప్పుడు జర్నలిస్టులను ఎంప్లాయర్సు విక్టిమైజ్ చేసే భయంకరపరిస్థితులకు ఉన్నవి. ప్రభుత్వం దీనికి తగిన హామీ యివ్వమని కోరుతున్నాను. వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల కాపాడే బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. గవర్నమెంటులో ప్రత్యేకంగా వారికి ఒక సెల్ ఏర్పాటుచేయాలి.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇదివరకే గౌ. ప్రగడ కోటయ్యగారు చెప్పి నట్లు నిరశనవ్రతానికి సంబంధించిన విషయం యిప్పుడు లేదు. అనాడే విరమింపడం జరిగింది.

శ్రీ సి. వి. కె. రావు :—మీరు ఆమోదించిన మీదట విత్‌డ్రా చేసుకొన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు :— ఆనాడు నేను మనవిచేసినట్లు- యిప్పటికి రెండు మూడుమార్లు అవకాశం యిచ్చాము- లెక్కలు తెమ్మనిమని- యీ నిర్ణయాలు చేయడానికి- రెండు మూడుసార్లు అవకాశం యిచ్చినా తేలేదని చెప్పాము. చివరకు 8వ డిసెంబరు తేదీన తీసుకురావలసినదని యజమానులకు చెప్పడం జరిగింది. యూనియన్ వారికి కూడ మీరు ఉండండి, వారు లెక్కలు తెస్తే పరిశీలించి మీరు చెప్ప వలసింది చెప్పండి అని చెప్పడం జరిగింది. కాబట్టి 8 వ తేది జరిగే సమావేశంలో ఏమి జరుగుతుందో, లెక్కలు తెస్తారో లేదో చూచి ఆ లెక్కలు చూచిన తరువాత [illegible] పరిశీలించి ఏమి చెబుతారో ఆ విచారణ జరిగిన తరువాత కావలసిన చర్య తీసు[illegible]

కొంటారు. ఇంకొకసారి అవకాశం యివ్వకం ఉండిదేమో ఇది తుదిసారిగా అన్నారు. కాబట్టి వారు లెక్కలు తీసుకురాకపోతే వారు లెక్కలు తీసుకురావడానికి నిరాకరించారని దె హోప్ ఫెయిల్డు టు ప్రొడ్యూస్ ది అక్కౌంటు అని నిర్ణయం చేయాల్సి ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు : వర్కింగ్ జర్నలిస్టులకు గవర్నమెంటులో సెపరెట్ సెల్ వోపెన్ చేయమని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :— సెల్ ఎందుకు ? మనం ఎప్పటికప్పుడు చేస్తున్నవే. జర్నలిస్టులకు సంబంధించి ఎన్నికేసులు వచ్చినవి ? సెపరైట్ సెల్ దేర్ అర్ వెరీ ఫ్యూ కేసెస్.

Sri Pragada Kotiah :—Is it a regular conciliation meeting ?

Sri P. V. NarasimhaA Rao :—It is a regular meeting for which notices have been issued by the Labour Commissioner and it is already made clear that this is the last meeting and last opportunity given to the proprietors.

Mr. Deputy Speaker :—There is one notice given by Mr.. Santosh Chakravarthy. The hon. Member is not there, .The Chief Minister can read the statement.

(13) Inordinate delay in investigating murder of a student in Mulug, Warangal Distfict.

Sri P. V. Narasimha Rao :— On 10-9-1971: the deceased Sri Kesava Reddy attended a public meeting at Mulug addressed by Sri Sidda Reddy, Hon. Minister for irrigation till 5 p. m. and then went home situated in the weavers' colony, He was last seen by his neighbours at 6-30 p. m. near a well wearing a banyan and underwear. He was found dead in the next mourning in the paddy fields at a distance of 100 yards from the well. The postmortem examination revealed that the death was due to strangulation. The motive for the murder of the boy has not been established so far. The case is still under investigation.

(14) Student clashes in Osmania University hostel on 25-11-1971.

శ్రీ పి. జంగారెడ్డి :—అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీలో గత రెండు మూడు సంవత్సరాలనుంచి కొట్లాటలు అనేక్ని జరుగుతున్నవి. దానిని గురించి ప్రభుత్వం ఏమీ శ్రద్ధ తీసుకొనకపోవడంవలన గ్రూపు రాజకీయాలు ఎక్కువై పోతున్నవి. మొన్న జరిగిన సంఘటనను గురించి కొన్ని విషయాలు ముఖ్యమంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. యూత్ కాంగ్రెసు పేరు చెబుతున్న జార్జిరెడ్డిగాని, సంత్

రెడ్డిగాని, మహిపాల్‌రెడ్డిగాని, వీరందరూ నక్సలైట్స్ అని వీరిపై సి.బి. ఐ. ఎంక్వయిరీ ఉన్నప్పటికీ వీరందరూ యూత్ ఫోరమ్ పేరుతో యూత్ కాంగ్రెసులో జాయిన్ అయి అక్కడ ఉండే విద్యార్థి పరిషత్తు కార్యకర్తలను లేక విద్యార్థి పరిషత్తుకు చెందిన విద్యార్థులను ఎట్టాక్ చేయడానికి చాలా పన్నాగాలు పన్నుతూ ప్లాన్సు వేస్తున్నారు. వారి కొట్లాటలు చూస్తే, వారు కొట్టిన పరిస్థితులు చూస్తే కాంగ్రెసు కార్యకర్తలు అంత ధైర్యంగా అలా ప్లాను వేస్తారని అనుకోవడం లేదు. ఎవరైతే అడవులలో ఉండే నక్సలైట్స్ చేస్తారో ఆ విధంగా వారు చేస్తున్నారు. రెండు మూడు సంవత్సరాలక్రితం అగ్నిశ్రీ, అవీంద్ర ధర్మరాజు మున్నగువారు వేరే యూనివర్శిటీస్‌నుంచి అస్సాం నుంచి అక్కడనుంచీ వచ్చి వీరికి డాక్యుమెంటరీ ఫిల్ము తీస్తామని విద్యార్థులను గాదర్ చేయడం గాదర్ చేసినవారికి జార్జిరెడ్డి, సంత్‌రెడ్డి, మహీపాల్‌రెడ్డి- ఇంజనీరింగ్ కాలేజి స్టూడెంట్సు, కులకర్ణి- ఎక్స్-స్టూడెంట్, వీరందరూకూడ పేర్లుబట్టి చూస్తే కేవలం ప్రొఫీసనల్‌గా, యూనివర్శిటీలో ఎక్స్ట్రీమియస్ యాక్టివిటీస్, నక్సలైట్ యాక్టివిటీస్ జరపాలనే ఉద్దేశంతో వచ్చినట్లు తెలుస్తుంది. కులకర్ణి యిప్పటివాడుకాదు. వీరందరు ఎక్-స్టూడెంట్స్, ఎం. ఎస్. సి. ప్యాసయి, విద్య పూర్తి అయిన తరువాత యీ విధంగా వచ్చి చేస్తున్నారు. ఇదే విద్యార్థులు 1968 లో ఒక విద్యార్థిని కొట్టి చేసిన ఉదంతాలు ఉన్నవి. ఈ ముగ్గురిని ఉస్మానియా యూనివర్శిటీవారు రెస్టికేట్ చేసినా వారి యాక్టివిటీస్ తగ్గడంలేదు. 25-11-71 యిన్సిడెంట్ ఒక విచారకరమైన ఘటన ఇన్‌టర్ హాస్టల్ ఫెస్టివల్ డే కు సంబంధించి మీటింగ్ 26 వ తేదీన డిస్‌పోస్‌డ్ ఫేర్‌వెల్ డే జరపడానికి విద్యార్థులు నిర్ణయించుకొన్నారు. కన్వీనరును ఏర్పాటు చేసుకొన్నారు. అక్కడ హాస్టల్సులో ఉన్న విద్యార్థులు అసిస్టెంటు చీఫ్ వార్డెనర్ వద్దకు వెళ్ళి బెదరించి తెల్లకాగితాలమీద సంతకాలు తీసుకొన్నారు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :— కాల్ అటెన్షన్‌మోషన్ పెట్టి ఏక పక్షంగా, కాంగ్రెసువారిని కూడ విమర్శిస్తూ మాట్లాడుతున్నారు. ఇటువంటి కాన్ట్రవర్సియల్ సబ్జెక్టు వచ్చినప్పుడు ఇటుపక్షం వారిని కూడా మాట్లాడనివ్వాలి. ఇతర సభ్యుల నుకూడ ఎలావ్ చేయాలి.

శ్రీ పి. జంగారెడ్డి :— ప్లీజ్ సిట్‌డౌను.

శ్రీ సి. వి కె. రావు :—రౌడీజమ్ వచ్చినచోట గోవర్ధనరెడ్డిగారు తయారవుతారేమిటి ?

శ్రీ పి. జంగారెడ్డి :—అక్కడ హాస్టల్సుతో సంబంధం వీరికి సంబంధం లేదు. జార్జిరెడ్డి కులకర్ణి హాస్టలులో లేరు. మహీపాల్‌రెడ్డి ఇంజనీరింగ్ కాలేజి స్టూడెంటువారు అసిస్టెంటు చీఫ్ వార్డెనర్ వద్దకు వెళ్ళి కొట్టుతామని బెదరించి, తెల్లకాగితాలమీద సంతకాలు పెట్టించి, యిూ టర్ హాస్టల్ డే పోస్టుపోన్ చేసినట్లు [illegible]

పత్రాలు పంచారు. 25 తేదీన జరిగిన సంఘటన హాస్టల్ చీఫ్ వార్డెన్ రూములో— (ఇన్‌స్పెక్షన్) వెంకటరెడ్డిగారు కూర్చోవాలి— ఉస్మానియాయూనివర్శిటీకి గుంటూరుకు చాల దూరం ఉన్నది. చీఫ్ వార్డెన్ రూమ్‌లో అసిస్టెంట్ వార్డెన్స్ అధ్యక్షతన మీటింగ్ జరుగుతుంటే— ఆ హాస్టల్స్‌కు సంబంధం లేనటువంటివారు ఆ యూనివర్శిటీతో సంబంధం లేనటువంటివారు అవుటర్స్ వెళ్ళితే ఎందుకు వచ్చారని అడిగితే కత్తులు పట్టుకొని, చాకులు తీసి చెయిన్స్‌తో కొడితే విద్యార్థులు ఎక్కడకు పోవాలి? ఆత్మరక్షణకు దెబ్బలు కొడితే ముఖ్యమంత్రిగారి దగ్గరకు కాళ్లు విరిగినవని చెప్పి, కుంటుకుంటూ తీసుకువచ్చినంత మాత్రమున జరిగే సంఘటనలు ఇదేనా? ఇదే రోజు నేను ఎస్. పి. గారికి ఫోన్‌చేస్తే ఏదో విద్యార్థులు కొట్టుకొన్నారని అన్నారు. హాస్టల్ ఫెస్టివల్‌కు అవుటర్స్ రావటం ఏమిటి? చీఫ్‌వార్డెన్ మీటింగ్‌కు అవుటర్స్ ఎందుకు వచ్చారని అడుగుతున్నాను. వీరు కేవలం నక్సలైట్స్‌యేగాని, యూత్‌ఫోరమ్ కాదు. ఈ మధ్య సోషలిస్టు యూతిఫోరమ్ అని కుద్రాజోషిగారు రావటం, సెప్టెంబరులో యీ సంఘటనలు జరగటం జరిగింది. సెప్టెంబరులో ఆంధ్రప్రదేశ్ స్టేటు కాంగ్రెస్ జీపులో వచ్చి కొడితే ఇంతవరకు వారిపైన చార్జెస్ ఫైల్ చేయలేదు. కేసు పెట్టలేదు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే చాలా ప్రమాదం జరుగుతున్నది. విద్యార్థి నాయకులు చాలా ఓపికతో ఉన్నారు. వారి ఓపిక సడలిస్తే, ఇకముందు అశాంతి పరిస్థితులు వస్తే, యీ ప్రభుత్వం యీ మంత్రి మండలి దానికి బాధ్యత వహించవలసి ఉంటుంది. ఆత్మరక్షణకోసం వారు ఏమైనా చేస్తారని యీ సభద్వారా మీకు హెచ్చరిక చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :— అధ్యక్షా. వీరు చెప్పినదానికి కౌంటర్‌గా కొన్ని కొన్ని పాయింట్స్‌తో పేంప్లట్ వేయబడింది. ఆ పేంప్లట్ తమకు అందచేస్తున్నాను, అది కూడ కన్‌సిడర్ చేయాలి. కాంగ్రెస్‌ను సోషలిస్టు యూత్ ఫోరమ్‌ను తిడితే ప్రయోజనం ఏమిటి? ప్రోగ్రెసివ్ డెమాక్రటిక్ స్టూడెంట్స్ పేరుతో ఒక పాంప్లెట్ ఉంది. అది ముఖ్యమంత్రిగారికి అందజేస్తున్నాను,

శ్రీ గోవర్ధనరెడ్డి :—అధ్యక్షా, ఈ వ్యవహారంలో తప్పు ఎవరిదో, ఒప్పు ఎవరిదో అదంతా గవర్నమెంట్‌కు తెలుసు.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి ఒక హెచ్చరిక చేయక తప్పదు. ఉస్మానియా యూనివర్శిటీ కేంపస్‌లో పోలీసువారిని పెట్టి సక్రమంగా చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. ఈ రోజు నక్సలైట్స్‌గా ఉన్నవారు కత్తులతో వీరవిహారం చేస్తుంటే. ఎవరైనా ఆత్మరక్షణ చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందా? లేదా? ఈనాడు వైస్‌ఛాన్సలర్ దుస్థితి ఎట్లా ఉన్నదంటే. వారిమీకూడ కొట్టే పరిస్థితిలో ఉన్నారు. ఈ రోజు అక్కడ కత్తులు పట్టుకొని వీరవిహారం చేస్తుంటే ప్రభుత్వం

ఏమి చేస్తున్నది ? ముఖ్యమంత్రిగారు అక్కడి వాస్తవ విషయాలు గుర్తించి కనీసం అక్కడ కాన్‌స్టేబుల్స్‌ను వేసి పరిస్థితులు చక్కపరుస్తారా? చక్కపరచకపోతే ఆ రోజు జరిగినదానికి యీ ప్రభుత్వం బాధ్యతవహించక తప్పదు. ఎవరైనా ఆత్మరక్షణ చేసుకోక తప్పదు. దానివల్ల వచ్చే లాభనష్టాలు అందరు భరించవలసివస్తుంది.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, జనసంఘంగాని, కాంగ్రెస్‌గాని, మరే పార్టీలుగాని విద్యార్థిలోకంలో ప్రవేశించి, విద్యార్థులను విడదీసి వారి లేత మనసులను విషపూరితం చేయటంవల్ల చాలా విషపరిణామాలు వస్తాయని హెచ్చరిస్తున్నాను. ఈ కేపిటల్ సిటీలో-చాలా పురాతనమైన, నాగరికతకు కేంద్రమైన యీ ఉస్మానియా యూనివర్శిటీలో విద్యార్థులను యీ పద్ధతులలో ప్రేరేపించటం యీ పార్టీ నాయకులకు తగదు అని హెచ్చరిస్తున్నాను. ప్రభుత్వం ఒక కక్ష వహించిన పార్టీగా వ్యవహరిస్తూ యీనాడు తమకు అధికారబలం ఉన్నది కనుక, అధికారులు తమ చేతిలో ఉన్నారుకనుక, పోలీసులు తమ చేతిలో ఉన్నారు కనుక, దీనిని రెచ్చగొట్టే విధానంగా ఉన్నది. అందరిని సమావేశపరచి, విద్యార్థినాయకులతో సంప్రతించి, అక్కడ శాంతి వాతావరణం ఏర్పడేటట్లు చేయాలని యీ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అశాంతి పరిస్థితులవల్ల అక్కడ ఉన్న ఫస్ట్‌క్లాస్ వచ్చే వారు, మెరిటోరియస్ స్టూడెంట్స్ నష్టపడుతున్నారు. వారి విద్య నాశనం అవుతున్నది. విద్య లేనిదే మనిషికి జ్ఞానం ఉండదు. జ్ఞానం లేనిదే మనిషి యీ సమాజంలో సత్ప్రవర్తనుడుగా రాణించలేడు. భావి పౌరులుగా తయారుకావలసిన యీ విద్యార్థులను— యీ కేంద్రంలో ప్రత్యేకంగా పాలకవర్గం ఒక కక్షదారుగా వ్యవహరించి వారిని రెచ్చగొట్టటానికి పూనుకొంటున్నది అని నేను భావిస్తున్నాను. ప్రభుత్వం వెంటనే అక్కడి పరిస్థితులను సరైన ఆర్డర్‌లో పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, నా వద్దకు ఈ విద్యార్థులు— ఉభయ పక్షాలు వచ్చి, తమతమ దృక్పథాన్ని అనుసరించి ఏ ఏ సంఘటనలు జరిగినవని వారు అన్నారో, అవన్నీ నాకు చెప్పటం జరిగింది. ఇప్పుడు మాధవరావుగారు చెప్పినట్లు అందరూ నన్నే హెచ్చరించారు. నేను దీని వివరాలలోకి వెళ్ళవలసిన అవసరం లేదు. నేను ఒకటె విషయం మనవిచేస్తున్నాను. యూనివర్శిటీ కేంపస్‌లో శాంతి భద్రతలు నిర్వహించటానికి, కొనసాగించటానికి ఏవిధమైన దాక్షిణ్యం లేకుండా చర్యలు తీసుకోవటం జరుగుతుంది. చర్యలు తీసుకోవలసినది. ఇది మన బాధ్యత అని నేను అధికారులకు చెప్పటం జరిగింది. అక్కడ శాంతిభద్రతలు నెలకొల్పబడిన తర్వాత- వారి మధ్య విభేదాలు, ఏ విషయాలపై వారికి తగాదాలు వచ్చినవో, అవి పరిష్కరించటానికి ఒక వాతావరణం ఏర్పడుతుంది. ఇప్పుడు ఆ వాతావరణం కనిపించటంలేదు. ఒకరి కాలు విరిగిపోయిందని, ఒకరి తల పగిలిపోయిందని చెబు-

తుంటే. ఒకళ్ళ కాళ్ళుకట్టు, ఒకళ్ళ తలకట్టు చూస్తుంటే—అక్కడ ఈ వాతావరణంలో. అసలు విషయం ఏమిటి అని ఆబ్జెక్టివ్‌గా ఆలోచించే పరిస్థితి కనబడటంలేదు. మొదట మెయిన్‌టెనెన్స్ ఆఫ్ లా. ఒక నార్మలసీరావాలి. అది వచ్చిన తర్వాత, ఆ వార్డెన్ గాని, యూనివర్శిటీ అధికారులుగాని. వైస్‌చాన్స్‌లర్ గాని వారి తగాదాలు పరిష్కారం. చేయవచ్చును. ఇతరత్రా పెద్దలుపోయి పరిష్కారం చేయవచ్చును. దానికి ఇబ్బంది లేదు ఇప్పుడు అక్కడ మామూలు వాతావరణం, శాంతిభద్రతలతో కూడినటువంటి వాతావరణాన్ని తేవటానికి ఏవిధమైన లోపం లేకుండా ప్రయత్నం చేయమని నేను చెప్పాను. ఇంక నేను వేరే వివరాలలోకి వెళ్ళ-తప్పు ఎవరిది, ఎవరు, ముందు చేయిచేసుకొన్నారు-అనే దాంట్లోకి వెళ్ళను వెళ్ళవలసిన అవసరం లేదని నేను మనవిచేస్తున్నాను.

(15) re : General amnesty to prisoners during Andhra Kesari Prakasam Centinary. Celebrations

శ్రీ జి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, మన దేశానికి జాతి పితగా ఉన్నటువంటి గాంధిగారి శత జయంతి ఉత్సవాలు జరిగినాయి. ఆ సందర్భంగా ప్రభుత్వం— తప్పు చేసినా ఒప్పు చేసినా కోర్టుల తీర్పుననుసరించి జైలులో ఉండడం సంప్రాప్తం అయింది. దానిలో నేరం చేసినవారు ఉన్నారు. నేరం చేయనివారు ఉన్నారు. ఆ టైమ్‌లో ప్రభుత్వం-చాల లిబరల్‌గా ఆలోచించి జనరల్ యామ్‌నెస్టి గ్రాంట్ చేయడం జరిగింది. ఆ రోజు శాసనసభలో అన్ని పక్షాలవారు లిబరల్‌గా ఆలోచించి ప్రభుత్వం చేసినది అప్రిషియేట్ చేసినారు. భారతదేశానికి గాంధిగారు జాతిపిత అని ఆ విధంగా పేరు తెచ్చుకొన్నారో ఆ విధంగానే ప్రకాశం పంతులుగారు జాతీయనాయకులలో ఒకరు. అయినప్పటికి మన ఆంధ్రదేశానికి ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి, భాషాప్రయుక్తరాష్ట్రాలు ఏర్పడడానికి కృషిచేశారు. ఆంధ్రరాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా ఉన్నవారు. మన రాష్ట్ర ప్రజా హృదయాలలో ఆయన యొక్క పేరు ప్రతిష్టలు బాగా ఉన్నాయి. 1953 లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు ఆ రోజు ఖైదీలనందరిని విడుదల చేయాలని నిర్ణయం చేసినారు. తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. ఇప్పుడు ప్రకాశంగారి శతజయంతి ఉత్సవ సందర్భంగా జైలులో ఉన్నవారిని, గాంధి శతజయంతి ఉత్సవసందర్భంగా బ్రహ్మానందరెడ్డిగారు కొంత లిబరల్‌గా కన్సెషన్ యిచ్చారు. ఇప్పుడు నరసింహరావుగారి ప్రభుత్వం కూడ దీని విషయంలో కన్సిడరబుల్‌గా ఆలోచించి జనరల్ యామ్‌నెస్టి గ్రాంట్ చేస్తే బాగా ఉంటుందనే అభిప్రాయం అందరిలో యున్నది. దానిని సింపతిటిక్‌గా కన్సిడర్ చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారి శత జయంతి సందర్భంలో ఈ శతజయంతి ఎలా జరపాలి అని పరిశీలించి జరి

పించేందుకుగాను ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటి వారు చేసిన సిఫారసులు ప్రభుత్వం అమలు చేస్తుందని మనవి చేస్తున్నాను. ఆ సిఫారసులలో ఈ శతజయంతి సందర్భంలో దీర్ఘ కాల ఖైదిలను వదలివేయడం అనేది ఉన్నట్లయితే దానిని గురించి కూడ పరిశీలన జరుపుతాము. గాంధి శత జయంతి సందర్భంలో విడుదల చర్య చివరికి చేశాము, సెంటినరి యియర్ ఆఖరకు చేయడం జరిగింది. అట్లాగే ఈ కమిటివారు కనుక సిఫార్సు చేసినట్లయితే దానిని గురించి పరిశీలిస్తాము అని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :—కమిటీ ఏర్పాటు చేసినారు ప్రకాశంగారి శత జయంతి సందర్భంగా వారు ఏవో కొన్ని సిఫార్సులు చేసినారు అనుకోండి. వారు సిఫార్సు చేస్తేనే కన్సిడర్ చేస్తామని కాకుండా జనరల్గా ఉన్నటువంటి ఫీలింగ్, దేశం మొత్తం మీద ప్రజలలో ఆయనకు ఉన్న పేరు ప్రఖ్యాతులను ఆలోచించి అయినా చేయవలసిన అవసరం ఉన్నది.

శ్రీ పి. వి. నరసింహారావు :—వారికి కూడ తెలుసు ఆ ఫీలింగ్. ఒక కమిటి వేశాము, కమిటి చేస్తుందో చేయదో అని తెలుసుకోకుండా మేము వేరే యూనిలేటరల్గా ఒక నిర్ణయం చేయడం భావ్యం కాదు. ఆ కమిటివారికి మీ ఫీలింగ్కూడ పంపిస్తాను. "ఇట్లా శాసనసభ్యులు చెప్పినారు. మీరు దానిని గురించి పరిశీలన చేయండి" అని. ఒక ఏజెన్సీ ద్వారా చేయిస్తే బాగా ఉంటుందని నా ఉద్దేశ్యం.

శ్రీ పి. హెచ్. వెంగయ్య :— కమిటి వారికి యిది రిఫర్ చేయలేదు. శత జయంతి ఉత్సవాలు ఎట్లా చేయాలి అనేదానికి కమిటి. కాని ప్రభుత్వం వారు ఉదారంగా వ్యవహరించండి. ఖైదీలలో ప్రకాశంగారి పేరు చిరస్థాయిగా ఉండేటట్లు చేయాలని మేముకోరుతూ ఉంటే కమిటీవారిని అడుగుతాము అనడం న్యాయం కాదు.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ముఖ్యమంత్రిగారు కమిటీవారికి వెంకటరెడ్డిగారు చెప్పిన అభిప్రాయాలను అందజేస్తాము అన్నారు. దానికన్న క్రొత్త మంత్రివర్గం అయిన సందర్భంలో ఈ సభ ద్వారానే ప్రకటిస్తే సముచితంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—క్రొత్త మంత్రివర్గం వచ్చినప్పుడల్లా ఖైదీలను వదలిపెట్టడం అనే ఆచారం లేదు. క్రొత్త ప్రభుత్వం దీనికి సంబంధం లేదు. శత జయంతి సందర్భంలో యిలాంటివి జరుగుతూ వచ్చినాయి. మనం ఒక కమిటిని వేశాము, వారు చెప్పినది గౌరవంగా ఉంటుంది. వారు చెప్పినది వినకుండా మనం యూనిలేటరల్గా చేయడం బాగా ఉండదు వారు కూడ చేయడం మంచిది. వారు చెప్తారని నేను అనుకుంటున్నాను.

(16) Discrimination in selection of candidates for Ph. D. by the Agricultural University.

Sri K. Munuswamy :—This matter is an internal subject of the University. Last time, the Chief Minister assured that it will be set right. I do not think it is good thing to get it here and discuss.

Mr. Deputy Speaker :—When it has been allowed, it will be discussed, It is for the Minister to reply.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—పాయింట్ అఫ్ ఆర్డర్, యూనివర్శిటి అటానమస్ అన్నారు, ఇదివరకు ఉస్మానియా యూనివర్శిటి వ్యవహారం వచ్చినప్పుడు ఈ చీఫ్ మినిష్టర్‌గారు ఎడ్యుకేషన్ మినిష్టర్‌గా

Mr. Deputy Speaker :—When it has been allowed and when it is on the agenda, I cannot stop it.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—అటానమస్ కాబట్టి యింటర్‌నల్ మాటర్స్ డిస్కస్ చేయవద్దు అని ఒకసారి పి. వి. నరసింహారావుగారు, ఉస్మానియా యూనివర్శిటి మాటర్ వచ్చినప్పుడు చెపితే సభాపతిగారు కూడ అప్పుడు అంగీకరించారు.

Mr. Deputy Speaker :—Are you suggesting that rehply to the concerned Minister ?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—ఈ వ్యవహారం యిక్కడ చర్చిస్తే జవాబు యిచ్చుకోవలసిన ఆఫీసర్ యిక్కడ లేరు కాబట్టి వారి తరఫున మినిష్టర్‌గారు యిస్తారు. కరక్టే. మినిష్టర్‌గారికి కూడ మిస్‌గైడ్ చేసి యివ్వచ్చుగదా కాబట్టి యింటర్‌నల్ మాటర్ అది సెలక్షన్ కమిటి—

Mr. Deputy Speaker : When it is on the agenda. I cannot stop it.

శ్రీ యస్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) ఇంతకుముందు అగ్రికల్చర్ యూనివర్శిటి విషయం వచ్చినప్పుడు అది అటానమస్‌గా ఉన్నది కాబట్టి మనం దానిలో యింటర్ ఫియర్ కాకూడదని అగ్రికల్చర్ మినిష్టర్‌గారు స్వయంగా యింతకుముందు చెప్పినారు, దాని దృష్ట్యా ఈ మోషన్‌ను అడ్మిట్ చేయకూడదు.

Mr. Deputy Speaker :—When it has been allowed, I cannot stop it. Do not insist upon it.

శ్రీ టి. పురుషోత్తమరావు :—సబ్జక్ట్‌మీదనే మాట్లాడుతాను. కాని అటానమస్ బాడి కాబట్టి మాట్లాడకూడదనే ప్రిసిడెంట్ ఏదైతే లేవదీయబోతున్నారో అది చాల డేంజరస్ ప్రిసిడెంట్. కాకపోతే మంత్రిగారు శెలవిచ్చేటప్పుడు ఆయన పరిధిలో ఏమి చెప్పాలో చెపుతారు. అగ్రికల్చర్ యూనివర్శిటి పి. హెచ్. డి. కాండిడేట్స్‌ను

యు. ఎన్. ఒ. కు పంపేటప్పుడు జరిగినటువంటి సెలక్షన్స్‌లో న్యాయంగా వ్యవహరించలేదని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంకోసం ఈ కాల్ అటెన్షన్ నోటీసు యిచ్చినాను. దీనిలో, ముఖ్యమైనది, అప్పారావు అనే వ్యక్తిని- ఇందులో యితనిపై యిదివరకు పనిష్మెంట్స్‌వున్న వ్యక్తిని ఎక్స్‌ట్రాడ్‌కు పంపుతూ- ఫెయిర్‌గా కాంపిటీషన్‌లో వచ్చిన వారిని పంపించకపోవడం చాలా శోచనీయం. ఇంతకుపూర్వం నేను అగ్రికల్చర్ యూనివర్శిటీ విషయం వచ్చినప్పుడు కూడా ఫుడ్ అండ్ అగ్రికల్చర్ సెక్రెటరీగారికి డైరక్టర్‌గారు వ్రాసిన అంశాన్ని కూడా తమ దృష్టికి తీసుకువచ్చాను. దానిపైన ఒక థరో ఎంక్వయిరీ చేయవలసిన అవసరమున్నదని మరొకసారి తమ దృష్టికి తీసుకువస్తూ, ఈ హౌస్‌లో డిస్కస్ చేసిన విషయాలన్నీ, వాటిపై ఒక ఎంక్వయిరీ రూపేణా తిరిగి ఈ సభద్వారా ప్రజలకు తెలిపితే మన అగ్రికల్చర్ యూనివర్శిటీ మర్యాద, గౌరవం పెరుగుతవి కాబట్టి, ఒక థరో ఎంక్వయిరీ జరుప వలసిన అవసరమున్నదని మీ ద్వారా మనవిజేస్తున్నాను.

(Sri G. Venkat Reddy in the Chair)

Sri S. Jaipal Reddy :—Sir he did not speak on Call attention motion.

శ్రీ టి. పురుషోత్తమరావు :—నేను యింతసేపు మాట్లాడింది కాలెటన్షన్ పైనే.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—అధ్యక్షా, ఒక చిన్న సబ్మిషన్. అసలు అగ్రికల్చర్ యూనివర్శిటీ అటానమస్. (ఇంటరప్షన్)

Mr. Chairman :—You have not given the call attention notice. After the Minister makes a statement, you can ask for any information.

శ్రీ శ్రీకాకాని వెంకటరత్నం :—అధ్యక్షా, 1972 వ సంవత్సరంలో ఉన్నత విద్యకై అమెరికాకు పంపవలసిన అభ్యర్థుల నిర్ణయం విషయం యింకా విశ్వవిద్యాలయ బోర్డు ఆఫ్ మేనేజిమెంట్ వారి పరిశీలనలో వున్నదని, తుది నిర్ణయం యింకా కాలేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వారు తెలియపరచారు. అందువలన. అభ్యర్థులను ఎన్నుకునే విషయంలో విపక్షం చూపించారన్న ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి. పురుషోత్తమరావు :— పౌల్ట్రీ సైన్సులో అప్పారావనే వ్యక్తిని ఎక్స్‌ట్రాడ్‌కు పంపించాలని....

Mr. Chairman; You cannot go into the matters of particular individual candidates. It is not desirable.

శ్రీ పి. పురుషోత్తమరావు :—కాంట్రావర్సీ రెయిజ్ చేయాలని కాదు ఇక్కడ ఫాక్ట్సు అండ్ ఫిగర్స్ చెప్పి. ఇదివరకు అగ్రికల్చర్ డైరెక్టర్ వ్రాసిన లెటర్ రిఫరెన్స్ యిచ్చాను. ఈ విషయాలన్నింటిపై ఎంక్వయిరీ జరిపించమని చెబుతుంటే దానికి వారు సిద్ధంగాలేరు....

శ్రీమతి టి. ఎస్. అనసూయమ్మ (తంబళ్ళపల్లి):—అధ్యక్షా, పురుషోత్తమ రావుగారు కాలెటన్షన్పై మాట్లాడుతూ పి. హెచ్.డి. అభ్యర్థుల నిర్ణయం జరిగిందని, దానివలన యూనివర్శిటీ గౌరవ మర్యాదలు పోయినవని వారు అన్నారు. మంత్రి గారు సమాధానమిస్తూ సెలెక్షన్స్ యింకా జరగలేదన్నారు. సెలెక్షన్సు జరుగకముందే పురుషోత్తమరావు సెలక్షన్సు అయినట్లుగాను. దానివలన యూనివర్శిటీ గౌరవమర్యాదలు పోయినవని అన్నారు. కాని ఇంకా అక్కడ నిర్ణయం కాలేదు, కాబట్టి వారు ఆ మాటను విత్డ్రా చేసుకోవాలని మనవి జేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్:—వారు యూనివర్శిటీ గౌరవ మర్యాద కాపాడవలసిన ధర్మం వున్నదని అన్నారు. పురుషోత్తమరావుగారూ మీరు అట్లాఅన్నారా?

శ్రీ టి. పురుషోత్తమరావు:—మీరు అన్నదే కరెక్టు. తమరు నాకు కూడా కొద్దిగా అవకాశం యివ్వాలి. ఇక్కడ ఒక సభ్యుడు లేచి మాట్లాడుతున్నప్పుడు, ఆ సభ్యునికి మాట్లాడే బాధ్యత తెలియనట్లుగా వ్యవహరించడం, ఎలక్ట్రిక్గా బిహేవ్ చేయడం 'it is a very serious matter. If I have said anything against the agricultural Uuniversity baselessly, naturally it reflect on me. అగ్రికల్చర్ యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్పై హౌస్లో అనేకసార్లు చర్చకు వచ్చింది. కాలెటన్షన్ ద్వారాగాని, మరొక విధంగాగాని, ఇంటరప్షన్ ఇటీజ్ వెరీ సీరియస్ మాటర్. ఈ సభకు కూడా చాలా బాధ్యత వుంది. అయితే, అగ్రికల్చర్ యూనివర్శిటీపై యిదివరకు నేను చెప్పినదేగాకుండా, ఫుడ్ అండ్ అగ్రికల్చర్ డైరెక్టర్ సెక్రెటరీకి పంపించిన లెటర్ రిఫరెన్సుకూడా యిచ్చాను. దానిపైన థరో ఎంక్వయిరీ జరిపించి, అగ్రికల్చర్ యూనివర్శిటీ యొక్క కాంటక్ట్ ఎలావుందో ప్రజల ముందు వుంచవలసిన అవసరమున్నదని సవినయంగా నేను మనవిజేస్తున్నాను.

Mr. Chairman :—That is not the subject matter here. You are ot supposed to raise some contravertial matters regarding admitrative of Uuniversity. I am allowing it.

శ్రీ టి. పురుషోత్తమరావు :—దానిగురించే చెబుతున్నాను. ఇవన్నీ సక్రమంగా నడపడంలేదని అనిపిస్తున్నది కాబట్టి థరో ఎంక్వయిరీ చేయించాలని అడుగుతున్నాను.

శ్రీమతి టి. ఎస్. అనసూయమ్మ :—Because the selection is not yet, finalised, వారు అన్న మాటను విత్డ్రా చేసుకోవాలి.

మిస్టర్ చైర్మన్ :—వారు అట్లా అనలేదంటున్నారు.

Sri S. Jaipal Reddy:—The Hon'ble Minister revealed to the House that no selection has been made.

(Intruption)

Mr. Chairman:—I am not going to allow anything more discussion on the subject.

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఈ విషయంలో బోర్డు ఒకదఫా చర్చించినది. ఏకాభిప్రాయానికి రాలేదు. ఏకాభిప్రాయానికి. రావటానికి ఫైనల్‌గా పరిశీలన మళ్ళీ చేస్తారు.

(17) Issue of pattas to people cultivating banjar lands in Visakhapatnam Taluk.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం-2) :—అధ్యక్షా. విశాఖపట్టణం తాలూకాలో చాలా బంజర్లు 15-20 సంవత్సరాలనుంచి భూమిలేని. పేదరైతులు. ఏమీ బ్రతుకు తెరువులేని వారు సాగుచేసుకొంటున్నారు. వారందరూ కలిసి ఆ భూములను మాకు పట్టాలకు యిప్పించవలసినది కోరడం కూడా జరిగింది. కాని దురదృష్టకరమైన విషయమేమంటే—రెవిన్యూ డిపార్టుమెంటులో మునసబునుంచి. రెవిన్యూ యిన్‌స్పెక్టరునుంచి. తహశీల్దారువరకూ వెళ్ళడం అంటే వందల. వేల రూపాయలు ఖర్చు చేసినా వందలమంది రైతులకు పట్టాలు రాలేదు. రైతాంగం అనేకసార్లు తహసీల్దారు దగ్గరకూ, కలెక్టరు దగ్గరకూ కూడ స్వయంగా వెళ్ళి మేము ఎన్నో సంవత్సరాలనుంచి యీ బంజరులు సాగుచేస్తున్నాము కాబట్టి మాకు పట్టాలకు యివ్వమని కోరడం జరిగినా. ప్రభుత్వం పట్టాలు యిస్తానని చెప్పిన పరిస్థితులలోనే విశాఖపట్టణం తాలూకాలో పరిశ్రమలు వస్తున్నాయి కాబట్టి ఏ ఒక్కరికి కూడా పట్టాలు యివ్వనక్కర లేదని ప్రభుత్వం జిల్లా అధికారులకు తాఖీదులకు యివ్వడంవల్ల. పట్టాలు యివ్వకుండా చేస్తున్నారు. ఇందులో చాలా చిక్కు సమస్యలు కూడా వున్నాయి. పరిశ్రమలు వస్తున్నచోటకి ది. ఇరవై సంవత్సరాలనుంచీ వున్న వారికి కూడా పట్టాలు ఇవ్వకూడదని చెబితే యిందులో ఎంత న్యాయముందో తమరే ఆలోచించాలి. పేదరైతులు కష్టపడే యీ భూమిని సాగుకు తెచ్చిన తరువాత యిప్పుడు ప్రభుత్వం వచ్చి నష్టపరిహారంకూడా యివ్వకుండా భూమిని తీసుకోవాలనే ఉద్దేశంతో పట్టాలకు యివ్వకూడదని చెబుతున్నది. దానిమీద బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా వారి దృష్టికి తెచ్చినప్పుడు వారు కొంతవరకు అంగీకరించడం జరిగింది. 65 వ సంవత్సరం వరకు ఎవరైతే భూములలో వున్నారో వారందరికీ పట్టాలు యివ్వడానికి బ్రహ్మానందరెడ్డిగారుకూడా ఒప్పుకున్నారు. జిల్లా కలెక్టరు కూడా ఒప్పుకున్నారు. అయినా.

ఎవరికీ పట్టాలు యివ్వడం జరగలేదు. అక్కడ స్టీల్‌ప్లాంటు, జింగ్‌స్మెల్టర్ ప్లాంటు యింకా అనేక పరిశ్రమలు రాబోతున్నాయి. ఇప్పుడు వారందరికీ పట్టాలు యివ్వకపోతే వారి గతి ఏమిటి? 15–20 సంవత్సరాలనుంచి డబ్బు ఖర్చు పెట్టడమే కాకుండా, ఆ రైతుల కుటుంబాలన్నీ కష్టపడిచేసినదానికి పట్టాలివ్వకపోతే వారు ఏమి కావాలి? ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించిచేయాలి. అసెంబ్లీ సమావేశాల ఆఖరురోజు యీవేళ. ఈ ఆఖరురోజునే యీ మంచి ఉత్తరువులివ్వాలని కోరుతున్నాను. 65 వ సంవత్సరంనుంచి ప్రభుత్వం అంగీకరించినదానిని అమలు జరిగేటట్లు జిల్లా కలెక్టరుకు తాకీదులివ్వాలని కోరుతున్నాను.

Shri S. Sidha Rcddy :— On behalf of the Revenue Miuister I beg to make the statement.

It has been reported that pattas were issued in all cases of temporary assignments made prior to 1961 except for an extent of Ac. 39.49 lying in peddagandi village fallingi n Mehandrigadda Reservoir Scheme. It has also been reported that pattas were issued for Ac. 605.28 out of Ac. 1104 occupied prior to 1965 and special divisional work is in progress for the remaining extent of Ac. 498.72.

శ్రీ.సి. సన్యాసిరావు :—అధ్యక్షా, మంత్రిగారు చదివినదానినిబట్టి యిదివరకు టెంపొరరీ పట్టాలు యిచ్చినవారికే పట్టాలు యివ్వమని చెప్పినట్లుగా వున్నది, 65 తరువాత బంజరులు సాగుచేస్తున్నవారికిగానీ, ఆ ముందు వారికి గానీ యిచ్చినట్లు ఎక్కడాలేదు. బంజరులు సాగుచేస్తున్నవారికి పట్టాలు గురించి నేను అడిగితే మంత్రిగారు అప్పటికే టెంపొరరీగా ఉన్నవారికే పట్టాలు అని చెబుతున్నారు. ఇంకా వుండిపోయినవారిని గురించి యాక్షను తీసుకుంటున్నాము అంటున్నారు. ఇదేమిటి?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి : 61 ముందు ఆక్యుపేషనులో వున్నవారికందరికీ యివ్వడం జరిగింది. 65 దాకా ఉన్నవారికి 605 ఎకరాల 28 సెంట్లు యివ్వడం జరిగింది సుమారు 494 ఎకరాలకు యిప్పుడు పోడి జరుగుతోంది. అది కూడా చేస్తారు.

శ్రీ సి. సన్యాసిరావు :—65 ముందు సాగు చేస్తున్నవారికి పట్టాలు యిస్తామని చెప్పమనండి మంత్రిగారిని.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—65 ముందు ఆక్యుపేషనులో వున్నవారికి మొత్తం 1104 ఎకరాలు ఉంటే 605 ఎకరాల 28 సెంట్లు యిదివరకే యివ్వడం జరిగింది. మిగతా 498 ఎకరాల 75 సెంట్లు కూడా పోడి జరుగుతోంది. అది జరిగిపోతే యిస్తారు.

(18) Need for giving revision powers to Collectors on applications for resurvey in Parkal taluk.

శ్రీ.వి. జంగారెడ్డి :—అధ్యక్షా, 1959 లో పరకాల తాలూకాలో రివిజను

సెటిల్మెంటు జరిగింది. ఇప్పుడు దాదాపు 2-3 వేల కేసులవరకూ తప్పులుగా సర్వే చేశారు. చట్టప్రకారం రెండు సంవత్సరాలలోపల అప్లికేషను పెట్టుకుంటే కలెక్టరు రివిజను చేసి, రెక్టిఫై చేసి, సవరణలు చేసే అధికారమున్నది. కానీ ఎక్కువ సంఖ్యలో కేసులు వుండడం, రైతులు అమాయకులు కావడంవల్ల సకాలములో అప్లికేషనులు పెట్టుకోకపోతే అప్పుడు మంత్రిగావున్న నూకల రామచంద్రారెడ్డిగారు మా వూరువచ్చిన సందర్భంలో రైతులు గోలపెట్టగా యింకొకరెండేళ్ళవరకూ దరఖాస్తులు పెట్టుకోవచ్చునని ఒక స్పెషల్ జి. ఓ. యిచ్చి అవకాశం కలుగజేశారు. అన్ని పట్టా భూములనూ గవర్నమెంటు లాండ్సు ఖారిజ్‌కాతా, బంచరాయిలలో కలపడం, క్రాప్ (ఏ) ప్రోగ్రాం క్రింద ఖారిజ్‌కాతా, బంచరాయిలను తహసీల్‌దారులు, కలక్టర్లు పట్టాలకు యిచ్చే సందర్భములో పట్టాదారులకూ, వీరికీ మధ్య యిబ్బందులు వస్తున్నాయి. అవి ప్రస్తుత రికార్డ్సు ప్రకారం గవర్నమెంటు లాండ్సు, ఇంతకుపూర్వం రికార్డ్సు ప్రకారం పట్టా లాండ్సు. ఈ రెండింటి మధ్య డిలేకావడంవల్ల గ్రామాలలో తగాదాలు వచ్చి, శాంతి భద్రతలు లేకుండా వుండే పరిస్థితి ఏర్పడుతున్నది. ఒక గ్రామంలో రైతులు పొలాన్ని పట్టాలకు వచ్చిన వారు దున్నడం, యింతలో రెండవవారు వచ్చి గలాటా చేయడం-యిద్దరూ కోర్టుకు వెళ్ళడం జరుగుతోంది. ఖారిజ్‌కాతా చేయబడిన లాండు అంటే పరవాలేదు. పట్టా లాండు కూడా సర్వే సెటిల్మెంటువారు కావాలని తప్పులు చేస్తే సవరణ చేయడానికి 69 నుంచి యింతకాలం పట్టుతున్నది. అప్లికేషన్సు యింకా పెండింగులో వున్నాయి. పైనలు ఆర్డర్సు డైరెక్టర్ ఆఫ్ సెటిల్మెంట్సు- రావాలి. తెలంగాణా సర్వే వేరు, ఆంధ్ర సర్వే వేరుగా వేరుగా వున్నది. ఇక్కడ పైన వున్న వారు ఆంధ్ర ఆఫీసర్సు కాబట్టి క్వాసీ జుడిషియల్ ఎంక్వయిరీ కాలేదనీ, యీ మాఫ్ ఆమాఫ్ లేదనీచెప్పి వచ్చిన ఫైల్సును సంవత్సరాలతరబడి వుంచడంజరుగుతోందికానీ పైనలుచేసే పరిస్థితి లేదు. టైములో అప్లికేషన్సు యిచ్చిన 500-600 కేసులు మాత్రం కలెక్టరు ఫైనలైజు చేసే అధికారం వున్నది. అటువంటప్పుడు స్పెషలు జి. ఓ. ద్వారా అప్లికేషన్సు పెట్టుకున్నప్పుడు కూడా కలెక్టరుకే అధికారం కల్పిస్తే తొందరగా డెసిషన్ అయ్యే అవకాశం ఉంటుంది. అక్కడవున్నవారు చేసినదానికి, యిక్కడవున్న వారు చేసినదానికి తేడా ఉంటుంది. ఇప్పుడు తాలూకాలలో ఎసైన్మెంటు కాబో తున్నది. శాంతి భద్రతలు లేకుండా పోతుంది కాబట్టి కలెక్టరు యీలాంటి కేసులలో ఎసైన్‌మెంటు అవకపోతే గ్రామాలలో పంచాయితీలు పెట్టుకొని కోర్టులకు ఎక్క వలసిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనిని సత్వరం పరిష్కారం చేయాలి.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— అప్యాజ- 69-63 లో సర్వే అయింది. రైతులకు ముందుగా తెలిపి తప్పుయుంటే సవరించడం జరిగింది. సవరించాలని అప్లికేషన్సు పెట్టు కొనే టైము కూడా ఎక్స్టెండు చేయడం జరిగింది, రెండువేలకు పైబడిన దరఖాస్తులు వచ్చాయి. త్వరగా డిస్పోజాఫ్ చేయాలనే ఉద్దేశంతో స్పెషల్ స్టాఫును వేశారు. వారు 6 నెలలు పని చేశారు. తరువాత 743 అప్లికేషన్సు వచ్చాయి. అవి పెండింగులో

పున్నాయి వీటిని కూడా త్వరగా డిస్పోజాష్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. కలెక్టర్సుకు పవర్సు యిస్తే త్వరగా అవుతాయని వారు చెప్పారు. అది యిప్పటికే ప్రభుత్వదృష్టిలో, ఆలోచనలో వున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. ఐంగారెడ్డి :—పట్టా భూములను గవర్నమెంటు భూములుగా డిక్లేరు చేసి ఎసైన్ చేస్తే చాలా తగాదాలు వస్తున్నాయి. అటువంటివి ఎసైన్ చేయకుండా ఉత్తరువులు ఇస్తారా ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—అవసరమైన రెక్టిఫికేషన్స్ చేస్తారు.

(19) Fire accident at Lagarai village in Yellavaram taluk, East Godavari District.

శ్రీ సి. మల్లిఖార్జున (ఎల్లవరం) :—అధ్యక్షా. ఈ నెల 7 వ తేదీన తూర్పు గోదావరి జిల్లా ఎల్లవరం తాలూకా లాగరాయి గ్రామంలో పెద్ద అగ్ని ప్రమాదం జరిగింది. 150 కుటుంబాలవరకు నష్టపడ్డాయి. కట్టుబట్టలు కాలిపోయాయి. తినుపదార్థాలు కాలిపోయాయి. వ్యవసాయ పనిముట్లు కాలిపోయి. వారు చాలా ప్రమాదకరమైన స్థితిలో ఉన్నారు. వారిలో పది పర్సంటువరకు గిరిజనేతర కుటుంబాలుకూడా ఉన్నాయి. ఎవరైనప్పటికి ప్రభుత్వం వారికి సదుపాయం చేయవలసిందే. ఆర్. డి. వో గారు తహసిల్దారుగారు వచ్చి కుటుంబానికి రు. 50 లు తాత్కాలిక సహాయం షెడ్స్ వేసు కోడనికి ఇచ్చారు. వారికి శాశ్వతమైన రిలీఫ్ కల్పించడానికి ఆలోచించాలని కోరుతున్నాను. ఇండ్లు కట్టడానికి ఏదో స్కీము ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తున్నది. శ్మశానంగా మారిపోయిన వారి ఇండ్లు కట్టుకోడానికి ప్రభుత్వం అప్పులు ఇచ్చికాని సొసైటీల ద్వారా కాని ఏర్పాటుచేసి ఇండ్లు కట్టించాలని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :— ఈ అక్సిడెంట్ వివరాలు రాలేదు. వచ్చిన తరువాత ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. చేయవలసిన సహాయం చేస్తుంది.

(20) Waiver of penanlites imposed on the ryots of K. C. Canal.

Sri S. Siddareddy :—The members are aware that on a number of representations made not only by the public but also by membere of both the Houses, requesting ior waiver of the penalties levied fo. unauthorised irrigation under various projects, the Government after careful consideration of the issue had taken a lenient view in respect of penalties leved during faslis 1376 to 1379, (both faslis inclusive) and waived them in full, in case where there has been no tampering with any irrigation source and where such irregular irrigation did not result in diminution of supply of water so as to adversely affect the regular ayacut and in all other cases empowered the Collector to determine the quantum of penalties having regard to the circumstance of the case not exceeding twice the normal charge for water. The Govern-

ment nave adopted very liberal attitude in extending the above concession for faslis 1376 to 1379 and there is no question of further extention of the concessions even to the back fasli 1376. It is pertinent to mention here that orderly utilisation of water for irrigation would be rendered impossible unless the rules regulating the supply of water for irrigation are duly observed by all the ryots concerned and that any Irregular irrigation and tampering with or damage to irrigation works would have to be seriouslpy viewed and severe action taken against the offenders.

(21) Exclusion of Sattenapalli taluk in the Market Roads Programme under Nagarjunasagar canal ayacut area.

Mr. Chairman :— Next motion is by Sri Vavilala Gopalakrishnaiah. The Minister will make a statement.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—ఈ మార్కెటింగ్ రోడ్లు తాలూకా వారిగా ఉండవు. ఇండియా గవర్నమెంటును కన్‌సల్ట్ చేసి సెలక్ట్ చేయమని ఉంటుంది. తాలూకా వారీగా ఉండవని మనవిచేస్తున్నాను.

శ్రీ అర్. మహానంద :— మార్కెటింగ్ రోడ్లు అంటే ప్రొడ్యూస్‌ను మార్కెట్‌కు చేర్చడానికి ఉపయోగపడే రోడ్లు. కొన్ని ఏదో పల్లెటూరివద్ద ఆపివేస్తున్నారు. ఏ పట్టణానికి కలపకుండా వదిలివేస్తున్నారు.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—వారు అడిగిన దానికి సమాధానం చెప్పాను. మీరు అడిగింది. ఆలోచిస్తాము.

(22) Non-implementation of Government orders by the Block Development Officer, Bestavaripet, Ongole District in respect of Class IV employees.

Sri Ch. Vengaiah :— Mr. Speaker Sir, this is a case which you can well understand from the matter, how the State Government and specially the Medical Department is functioning in our State. This matter was raised in August on the floor of this House by way of Call Attention Motion as well as Short Notice Question. The hon. Minister was pleased to answer. The answer is also here with me now. Mr. Speaker Sir, G.O. 815 was issued by the Government in May, 1971 wherein the staffing pattern of the P.H.Cs. were fixed. It was stated in the G. O. in paragraph 7 that only junior-most people should be surrendered to the parent department from the Primary Health Centre. Here is a case where a senior-Most man was surrendered by the Block. That was raised in the House by way of call attention motion by me on 30-8-71. The hon. Minister has assured that [illegible]

ustice was done he would set it right. Nothing was done so far, For your information. Mr. Speaker Sir, salary of this individual was not paid right from 1-5-71 upto date, With much regret I have to say that all the Call attention Motions and answers by the Ministers have become a farce in the House. Why for we are raising this urgent matter? You give some answer, you don't stiek on to it and you issue G. O. and there is nobody to implement the G. O. there, I am sorry to remark all these things, Now, at least I want the Minister to make a clear answer and stick on to it and see that the subordinates abide by the rules laid nown by the Government.

Sri Md. Ibrahim ali Ansari :—In . G. O. Ms. No. 815-Health dated 27-4-1971 it was ordered that the two posts of Class IV employees as per the uniform pattern should be filled in by the senior most two persons as on 1-4-1971. The persons rendered surplus should be absorbed immediately without break in service by the Panchayar Samithi or the Medical Department whichever is the appointing authority.

2. No report has been received by the Government either from the Collector or the Secretary, Zilla Parishad, lOngole in the matter. The Collector, Ongole has been contacted and his report is awaited. However it may be stated that the Panchayat Samithi, Bestavaripet is not the only Samithi which has disobeyed the orders of the Government but a few other panchayat samithis also have done the same thing. Some of the affected persons have also filed writ petitions in the High Courr seeking redress of their. The grievances Government have not filed the counter yet. The matter is under consideration in consultation with Director of Medical and Health Services and the Panchayat Raj Department.

Sri Ch. Vengaiah (Markapur) :—The hon. Minister is saying that not only this Samithi but there are some other Samithis which have violated the conditions laid down in the G. O. so and so and that some people have gone to the High Court. Mycase is this Sir. Here is an individual who is the senior-most, has who put in 14 years of service in the Block, and who has been surrendered to the parent department and he is without a job since 1-5-71 He has not gone to the Court. Are you going to do justice to him? It is within your power to ask the Bloch Development Officer to the oust junior-most man and absorb the senior-most man: Are you not competent to do it? Why this inability on the part of the Government? Do you expect him to go to the High Court and then file a writ against the Government.

Mr. Chairman :—Will the Minister say something?

Sri Md. Ibrahimali Ansari:—I assure the hon. member that we will take immediate action.

(23) Death of a patient due to negligence of Superintendent Government General Hospital, Guntur.

Sri T. V. S. Chalapathi Rao :—I need hardly mention that I continued in this House for the past one decade. Believe me, Sir, never before I had an occasion to move a motion or speak on any subject with such deep sense of sorrowas I have been obliged to do today.

For two reasons, Sir, one, the patient who was allowed to die in Guntur General Hospital happened to be my near relative,a young man of 29 years, a building inspector of Tenali Municipality and his wife is now a widow at a very premature age af 25 years with three childran.If he dieda natural death,nobody need have bothered.But,he was allowed to die because of the leisurely fashion,neglected manner, the indifferent maunerin which the fist Surgeon of that Hospital and a Senior Medical Officer treated this patient. I am very sorry to make a very grave allegation of corruption and negligence against my colleague Doctor and against a senior Medical Officer of the State. It became necessary to say that such rot cannot be allowed in future in the State. If you want to solve the population problem, you multiply Medical Officers of the type of the Superintendent, Guntur General Hospital and the problem will be solved.

I request the Government to take a very serious view of the matter and cause an enquiry in detail. I am prepared to give evidence how the Doctor has neglectsd the case. My second charge is corruption. He took Rs. 180/- whch is not allowed under rules. Only 30 rupees is allowed as consultation fees. The remaining Rs. 150/- comes under corruption, These are my two charges against that Medical Officer. I may not feel sorry when he is guilty of corruption. He has neglected the case. He diagnsed the simple ascess of rectum as cancer. Even assuming his diagns as correct, he never took any steps. Even in cancer one has to cut a small piece of suspected growth and send it for biopsy and it must be proved. He never did it. Though he failled, nature has not failed. abscess has burst; puss gushed out and the puss infilicted his superficial coverin of the contents of abdomen and with that complication that follow died. Is it not a fit case for the Government to order an enquiry to take serious action against that gentleman so that it will not be occourred and the Medical Officers of the Government Hospitals will be more careful? It is not with any malice I am talking. Please permit to read the following:" From the above,it becomes clear that the Superintendent of Guntur Government Hospital, Dr. L. Surya.

narayana, is guilty of gross negligence towards his admitted patentrs snd guilty of corruption against rules. The Minister is, there fore, requested to take seriouse view of the matter and takesuitable action against the Superintendent of the Guntur Gnneral Hospital so that it will not be there in future. I once again humbly request to order a judicial enquiry and that officer must be transferred from that place while the enquiry going on, otherwise, the enquiry will not be successful.

Sri Mohd. Ibrahim Ali Ansary :—I am sorry to submit that the report which I have received from tye Department is quite contrary to that the Hon'ble Member has said and so I will get the whole thing investigated and I will not hesitate to take drastic action against those who are found responsible for the negligence.

Sri T. V. S. Chalapathi Rao :—If you keep that gentleman there, the records will be tampered.—So, I request the Minister to cause an enquiry and transfer the gentleman during the period of enquiry as otherwise, he will temper the records.

Sri Mohd, Ibrahim Ali Ansari:—If rhere is a prima facie case against him we will certainly transfer.

(24) Unemployment among Dental Surgeons.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా, ఈ సమస్య కూడ చాల కాలముగా పరిష్కారము కాకుండా వుంది. న్యాయానికి 3 రీజియన్స్ వున్నప్పటికి 3 రీజియన్స్‌లో కాకుండా ఉస్మానియా మెడికల్ కాలేజీలో మాత్రమే డెంటల్ సర్జరీకి ప్రొవిజను వున్నది. ప్రతి సంవత్సరము 30 మంది తర్ఫీదు పొందుతూ వున్నారు. ఇప్పటికి దాదాపు 175 మంది డిగ్రీ పొందారట. అందులో 22 మందికి మాత్రమే జనరల్ హాస్పిటల్స్‌లో ఉద్యోగాలు లభించినవి. మిగతా 153 మందికి ఉద్యోగాలులేవు. ఆ కోర్సు కంటిన్యూ చేస్తున్నారు. ఇక్కడ కాకుండా మిగతా రీజియన్స్‌లో అంతే ఆ యూనివర్శిటీలలో కూడ ప్రవేశపెడతారేమో తెలియదు. నేషనల్ హెల్త్ కౌన్సిల్ రికమెండేషన్సు ప్రకారం ప్రతి 25 వేల జనాభావున్న తాలూకా హెడ్ క్వార్టర్సులోను డెంటల్ క్లినిక్ పెట్టాలని, తద్వారా నిరుద్యోగము నివారింపవచ్చుననేప్రతిపాదనవుంది, గవర్నమెంటు ఆఫ్ ఇండియా కొంత గ్రాంటు యిస్తున్నది. దానిని ఆధారము చేసుకొని రాష్ట్రములో ఇప్పటికి శిక్షణ పొందిన వారందరికి దాదాపు 2 లక్షలు ఖర్చుపెడితే ఉద్యోగావకాశాలు కల్పించడమే కాకుండా తాలూకా హెడ్‌క్వార్టర్సులో వసతి ఏర్పాటు చేసినట్లు అవుతుంది. ఈ విషయములో ప్రభుత్వము ముందువున్న విజ్ఞప్తిని పరిశీలన చేసి కేంద్ర ప్రభుత్వం యిచ్చే ఆర్థిక సహాయముతో తాలూకా కేంద్రాలలో డెంటల్ క్లినిక్స్ ఏర్పాటు చేయాలని, డెంటల్ సర్జన్స్‌యొక్క నిరుద్యోగాన్ని తొలగించడానికి ప్రయత్నము చేయాలని మనవిచేస్తున్నాను.

Sri Mohd. Ibrahim Ali Ansari : Sir, a sum of Rs. 10 croses has been provided in the next Fourth Five Year Plan 1969-74. It was proposed to open 16 dental clinics in some of the important taluk headquarters hospitals of State. But subsequently in view of the imited financial resources of the State, the plan provision has been dropped. However a sum of Rs. 10 lakhs has been provided in the Budget Estimates for 1969-70 in the medical and Public Health Schemes. During these years i. e. 1969-70, three dental clinics have been opened in the following taluk headquarters hospitals: Taluk Headquartees hospital, krishna District-Gudivada Taluk Headquarter, hospital, Nalgonda district - Suryapet Taluk Headquarters hospitals Kurnool district-Adoni.

During the year 1971-72, Rs. 115 lakhs has been provided in the Budget Estimates for the year 1971-72 for the Medical and Public Health Schemes. It is proposed to open one Dental clinic in the Government Headquarters Hospital, Ongole. The Government of India has offered a sum of Rr. 10 lakhs to sanction loans to the unemployed B. D. S. graduates to set up private practice. The matter is under consideration of the Government. If the scheme is finalised, the number of unemployed B. D. S. graduates will be reduced.

(25) Non-supply of electricity to agricultural pumpsets in Telangana area.

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, మేము ఎంత చెప్పినా అరణ్య రోదనంగా వుంటున్నవి. ఈ విషయాన్ని గురించి పోయిన ఎసంబ్లీలో చెప్పాము. అధ్యక్షా, మీ ఏరియాలో లేని ఇబ్బందులు మా ప్రాంతంలో వున్నాయి. ఇక్కడ రెండు రకాల ఫండ్సు క్రింద స్కీమ్సు తీసికోబడతాయి. 1 నార్మల్ ఫండ్ క్రింద చేసేవి, స్పెషల్ డెవలప్‌మెంటు ప్రోగ్రామ్ కిందచేసేవి. స్పెషల్ డెవలప్‌మెంటు క్రింద 1, 2 బావులుకాని, 1, 2 పోల్స్‌కాని ఎడిషనల్ ట్రాన్స్‌ఫార్మర్‌గాని ఇవ్వవచ్చు అని ఆర్డర్సు వున్నాయి. నార్మల్ ప్రోగ్రాంక్రింద ఎలక్ట్రిఫై చేయబడిన చోట 20% ఎడిషనల్ లోడ్ కావాలంటే అదనంగా ట్రాన్స్‌ఫార్మర్ చేస్తే 20% రెమ్యునరేషన్ రావాలని మంత్రిగారు చెప్పారు. నార్మల్ ప్రోగ్రాం క్రింద కరెంటు వున్నచోట 1, 2 పోల్స్ కరెంటు తీసికోటానికి రైతులు సిద్ధంగా వుంటే ఇస్తామని చెప్పారు. కాని లోకల్ అథారిటీస్ 1, 2 పోల్సు వుండి, బావులు వున్నవారికి కరెంటు ఇవ్వటంలేదు. కరువు పరిస్థితులున్న ప్రస్తుత సమయంలో విద్యుచ్ఛక్తి అడిగినవారికి ఇవ్వవలసివుంది. ఎన్నికలు వస్తున్నాయని ఈ సంవత్సరం అదనంగా 4, 5 కోట్లు ఖర్చుపెట్టి నార్మలు ప్రోగ్రాంలో కొన్ని గ్రామాలకు అదనంగా ఇవ్వటానికి ప్లాన్ తయారుచేస్తున్నట్లు తెలుస్తున్నది. నార్మలు ప్రోగ్రాం క్రింద గత సంవత్సరం ఇవ్వలేదు. ఈ సంవత్సరం ఎన్నికలు వస్తున్నాయని పెడుతున్నారని అనుకోక తప్పదు. ఏ గ్రామంలో

విద్యుత్తీకరణ చేయబడిందో ఆ గ్రామంలో ఎన్ని బావులు వున్నా రైతులకు విద్యుచ్ఛక్తి ఇవ్వాలి.

(Mr. Speaker in the Chair.)

ఈ కరువునుండి బయటపడాలంటే నార్మలు ప్రోగ్రాంక్రింద ఈ సంవత్సరం ఎక్సిషనలు విలేజెస్ బంద్ చేసి ఆ డబ్బును డైవర్ట్ చేయాలి. రూల్సు రిలాక్స్ చేసి అయినా సరే ఎలక్ట్రిసిటీవున్న గ్రామాల్లో అన్ని బావులకు ఇవ్వాలి.

శ్రీ పి. కృష్ణమూర్తినాయుడు :—జంగారెడ్డిగారు ఈ విషయాన్ని గురించి నాతో స్వయంగా మాట్లారు. నేను అన్ని వారికి చెప్పాను. కాని వారిప్పుడు చెబుతున్న విషయాలన్నీ యధార్థంకావు. ఎక్స్‌టెన్షన్స్ పూర్తిగా ఆపుచేసి 4, 5 కోట్లతో నార్మల్ ప్లాన్‌లో కొత్తగా గ్రామాలు చేయాలనే ఉద్దేశంతో మేమున్నట్లు చెప్పారు. 27 వేల గ్రామాలువున్న ఆంధ్రప్రదేష్‌లో 8,300 గ్రామాలు ఇలెక్ట్రిఫైచేసి యింకా 19 వేల గ్రామాలు చేయాల్సివు న్నప్పుడు వారి బాధ ఎలావుంటుందో గుర్తించాలి. చేసిన 8 వేల గ్రామాల్లో మైనర్ ఎక్స్‌టెన్షన్స్ చేస్తూవుంటారు. దానికి క్రైటీరియాలేకుండా చేయటం జరిగేది కాదు. మైనర్ ఎక్స్‌టెన్షన్ కొన్ని గ్రామాల్లో ధనాభావం వల్లనే అనుకొన్న మేరకు చేయలేకపోవటం జరుగుతున్నది. తప్ప మరో దురుద్దేశంలేదని మనవి చేస్తున్నాను. నార్మలు బడ్జెటులో 9½ కోట్లు మైనర్ ఎక్స్‌టెన్షన్‌కు పెడితే 8 వేల గ్రామాలకు పూర్తిగా చాలదు. 20 కోట్లు అయినా కావాలి. ప్రతి సంవత్సరం మైనర్ ఎక్స్‌టెన్షన్ చేస్తేకొత్త గ్రామాలు తీసికోడానికి అవకాశం లేదు. వాటికి క్రైటీరియా పెట్టారు. ఎడిషినల్ ట్రాన్స్‌ఫార్మర్ ఇన్‌వాల్వు కాకుండా వున్నచోట 165 రూపాయలు వలంటరి కోన్ కంట్రిబ్యూషన్, సెక్యూరిటి డిపాజిట్ చేస్తే ఇస్తారు. ఎడుషినలు ట్రాన్స్‌ఫార్మర్ పెట్టాలంటే 20% నోట్రన్ రాకాలి వాటిని కూడా చేస్తు న్నారు. జాప్యంలేకుండా చేయాలని బోర్డుకు సలహా ఇస్తాము.

శ్రీ జంగారెడ్డి :—మైనర్ ఎక్స్‌టెన్షన్ క్రింది 1, 2 బావులకు కూడా ఇవ్వటం లేదు.

(25) Longlease of Paulchowk area in Rajahmundry to Private Party.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—అధ్యక్షా. రాజమండ్రిలో 2, 3 వేల గజాల ఖాళీ స్థలం వున్నప్రదేశం ఇది ఒక్కటే. నేషనల్ లీడర్, బిపిన్ చంద్రపాల్ ఇక్కడ ఎడ్రెస్ చేయటం, సత్యాగ్రహం చేసినందువల్ల ఆ సైట్‌కు పాల్‌చౌక్ అనేపేరు వచ్చింది. హిస్టారికల్ సిగ్నిఫికెన్స్‌వున్న ప్రదేశం అది గోదావరిపై రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జి కడుతున్నారు. రాజమండ్రి బిజినెస్ సెంటర్ అయి బాగా అభివృద్ధి అవుతుంది. రాజమండ్రిలో అది తప్ప మరో ఖాళీస్థలంలేదు. దీనిని కలెక్టరుగారుకూడా

ఈ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వటానికి వీలు లేదని చెప్పారు. కనుక ఈ భూమిని మున్సిపాలటీ ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వకుండా చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. ప్రభాకరచౌదరి:—ఇది చాలా ప్రాముఖ్యంగల స్థలం. ఇక్కడ ఇదివరకు బస్‌స్టాండు పెట్టాలని, సూపర్ బజార్ కట్టాలని ప్రపోజల్స్ వచ్చినా ప్రభుత్వం త్రోసివేసింది. అలాంటి స్థలాన్ని ప్రైవేటు వారికి ఇవ్వటం సరైనదికాదు. మున్సిపాలిటి నిర్ణయాన్ని ఆపు చేయాలని, ప్రభుత్వం దానిని ఆపుచేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ మాణిక్యరావు :—కాన్సిట్యూషనల్‌గా మునిసిపాలిటి రెంట్‌కు ఇవ్వవచ్చు. వారు రిజల్యూషన్ పాస్‌చేసి పంపించారు. నేను కలెక్టరునుంచి రిపోర్టు తెప్పిస్తున్నాను. రెండువైపులనుండి రిప్రెజెంటేషన్స్ వచ్చాయి. ఈ ల్యాండు విషయంలో, గౌరవ సభ్యులు కల్పినప్పుడు చెప్పాను. because we have received this resolution of the Municipal Council recently and I am going through the resolution and then I will consider the whole case.

(27) Allotment of Housing Board quartes at Potti Sreer amulu Nagar on hire purchase.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా. పొట్టి శ్రీరాములునగర్‌లో వున్నటువంటి హౌజింగ్ బోర్డుకు సంబంధించినటువంటి యిండ్లను ప్రభుత్వమువారు అద్దెకు తీసుకొని వుద్యోగులకు అద్దెకు యిచ్చారు. ఇప్పుడు ఏమి చేశారంటే, జి. ఓ. నెం. 4025, తే. 5-11-71 తో, ఒక వుత్తర్వు యిస్తూ, మీరు త్వరగా ఖాళీ చేయడానికి తయారుగా వుండాలని చెప్పారు. నేను మనవి చేసేదేమంటె, హౌజింగ్ బోర్డువారు కట్టించిన యిండ్లను కడుతున్నారు, ఇక్కడ రాష్ట్ర రాజధానిలో కొన్నిపందలు, వేలమంది అధికారులు వున్నారు. వారికి యింటివసతి కల్పించవలసిన బాధ్యత మనమీద వుంది. ఎవరైనా యిన్‌స్టాల్‌మెంట్స్‌పైన డబ్బు కట్టి మేము తీసుకుంటామంటే ప్రభుత్వము వారికి రక్షణ యిచ్చి. హౌజింగ్ బోర్డుతో మాట్లాడి హౌజింగ్ బోర్డుకు ప్రభుత్వము, ఫైనాన్సియల్‌గా యితరత్రా అనేక విధాల సహాయం చేస్తుంది, ఫైనాన్సియల్‌గా యితరత్రా అనేకవిధాల సహాయం చేస్తుంది. కాబట్టి — డబ్బును యిన్‌స్టాల్‌మెంటు బేసిస్‌మీద కట్టి వుద్యోగస్తులకు అవి చెందునట్లు చూడాలి. ఈ సూత్రాన్ని లోగడలో—యిన్‌కం—గ్రూపు హౌజెస్‌కు సంబంధించి 1962 లో, అప్పటి ముఖ్యమంత్రి అయిన సంజీవరెడ్డిగారు, మిగతా మంత్రులు ఆలపాటి వెంకట్రామయ్యగారు, గురుమూర్తిగారు, అంగీకరించి, ఆ విధంగా వుద్యోగులకు యివ్వడం జరిగింది

ఆ సూత్రాన్ని మిడిల్-ఇన్‌కం-గ్రూపు హౌసెస్ విషయములో ప్రభుత్వము అనుసరిస్తే బాగుంటుంది. ఈ కాలనీకి సంబంధించిన యిండ్లలో యీ వుద్యోగస్తులు సంవత్సరము మూడు నెలల నుండి వుంటే, దాదాపు6 లక్షల దాకా యింటి అద్దె క్రింద చెల్లించ డానికి ప్రభుత్వము తయారు అయింది. ఈ 48 బిల్డింగ్స్‌ను ప్రభుత్వం కొంటే 12 లక్షల కంటే ఎక్కువగాదు. ఇంకొక 6 లక్షలు ప్రభుత్వము గనుక వుదారముగా అడ్వాన్స్ చేసి తమ వుద్యోగస్తుల తరపున, తరువాత ఇన్‌స్టాల్‌మెంట్ బేసిస్ మీద వుద్యోగస్తులద్వారా రాబట్టుకోడానికి చేస్తే, వారికి శాశ్వతమైన యిండ్లు కల్పించిన వారము అవుతాము. ఆ పద్ధతి ప్రకారం చేయాలి. అక్కడ దాదాపు 10 మంది లోపల వున్నారు. ఆ 20 మందికి యీ వసతి కల్పించడానికి ప్రభుత్వము ముందుకు రావాలి. మేము వారిని ఖాళీ చేయించమని ప్రభుత్వము హామీ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి. రాజనరసింహ :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన పొట్టి శ్రీరాములు నగర్‌లో ఏవైతే ట్రిబుల్ స్టొరీడ్ బిల్డింగ్స్ వున్నాయో, అవి హౌజింగ్ బోర్డు కట్టి నటువంటివి అని అందరికి తెలుసు. వాటికి సంబంధించి వారు నోటిఫై చేయనందు వల్ల 69 లో, ఆ 48 హౌజెస్‌ను ఎకామొడేషన్‌కొరకు తీసుకోవాలనే వుద్దేశముతో తీసుకున్నాము, అటు తరువాత జూనియర్ ఆఫీసర్స్‌కు, యావరేజ్ 600 రూపాయల జీతము వున్నవారికి ఎలాటు చేయాలనే వుద్దేశముతో, ప్యూర్లీ టెంపరరీ బేసిస్‌మీద. ఎలాట్ చేయడము జరిగింది. ఒక మూడు నెలలకొరకు ఎలాట్ చేశారు, అటుతరు ఎక్స్‌టెన్షన్ యిచ్చుకుంటూ రావడము అయింది.ఆ ఆఫీసర్ల జీతములో ఏడున్నరశాతము రెంటు క్రింద తీసుకోవడం జరుగుతోంది. మిగతాది మాత్రము ప్రభుత్వము సబ్సిడి యివ్వాలని యిస్తుంది. రెంటు రు. 310/లు చొప్పున హౌజింగ్ బోర్డు చార్జి చేస్తున్నది, ఆఫీసర్లు ఏడు న్నరశాతము చొప్పున అంటే 45 రూపాయలు పే చేస్తున్నారు. మిగతా 245 రూపాయలు ప్రభుత్వం సబ్సిడి యివ్వాలంటే, చాలా ఎక్కువ మొత్తము యిన్వాల్వ్ అవుతుంది. ఆ వుద్దేశముతో మరి హౌజింగ్ బోర్డు, మేము నోటిఫై చేస్తున్నా మని, ప్రత్యేకంగా పబ్లిక్ గురించి కట్టాము. అవి హ్యాండ్ ఓవర్ చేస్తే బాగుంటుం దని వారు ప్రభుత్వానికి వ్రాశారు, ఆ విధంగా వారు నోటిఫై చేశారు. నోటిఫై చేసిన తరువాత యీ జూనియర్ ఆఫీసర్స్‌లో 17 మందికి పాటిగడ్డ కాలనీలో ఎలాట్‌మెంటు యిచ్చాము. యింకా కొంత మందికి కూడా ప్రయారిటీ బేసిస్ మీద ఎలాట్ చేస్తూ ప్రైవేటు ఎకామొడేషన్ యివ్వడానికి ప్రభుత్వము కన్సిడరేషన్‌లో వుంది. హౌజింగ్ బోర్డు పబ్లిక్‌కు నోటిఫై చేసింది గాబట్టి వీరు కూడా అప్లయి చేస్తే లాటరీ బేసిస్ వుంది గాబట్టి వీరికి దొరికే అవకాశముందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద :—ఇంకొక చోట నిలువ నీడ కల్పించేవరకైనా వారు అక్కడ వుండాలిగదా.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—ఇది ధర్మ సంకటముగావుంది. మిడిల్ ఆఫ్ ది యియర్ కంటే ఎండ్ ఆఫ్ ది యియర్ చేస్తే బాగుండేది;

శ్రీ ఆర్. మహానంద :—కొంతమందికి, ఖాళీ చేయించినప్పుడు వేరే వసతి కల్పించారని చెప్పారు. మంచిదే. కాని వీరికి నోటీసు యిచ్చారు. యు మస్ట్ బి రెడీటు వెకేట్ అని, కనీసము ప్రభుత్వము యితరత్రా వారికి హౌజింగ్ సౌకర్యము కల్పించే వరకైనా వారికి వుండడానికి అవకాశము యివ్వాలి. లేకపోతే వారు పెళ్లాం పిల్లలను బుట్టలో పెట్టుకొని ఎక్కడ పోతారు ?

శ్రీ సి. రాజనరసింహ :—ప్రియారిటీ బేసిస్ మీద ప్రైవేటు ఎకామొడేషన్ గురించి ప్రయత్నం చేస్తామని చెప్పానుగదా.

శ్రీ పి. కోటయ్య :—ఉన్న చిక్కు సమస్య ఏమంటే ఎకాడమిక్ యియర్ మధ్యలో ఖాళీ చేయమంటున్నారు. ఇమిడియేట్‌గా అవతల యిండ్లు లేవు. పిల్లలు చదువుకుంటున్నారు. కాబట్టి ఎకాడమిక్ యియర్ మధ్యలో ఖాళీ చేయించకుండా వుండ డానికి ఎష్యూరెన్స్ యిస్తారా అని అడుగుతున్నాను. It is not an extra-ordinary thing. It is a common thing.

శ్రీ సి. రాజనరసింహ :—అది పరిశీలన చేస్తామని చెప్పాను గదా.

శ్రీ పి. కోటయ్య :—దయచేసి ఆలోచించండి.

ఇంటరప్షన్

శ్రీ సి. రాజనరసింహ :—అధ్యక్షా, గౌరవసభ్యులు ఇలా యిన్‌సిస్ట్ చేస్తే బాగుండదు. నేను ఏదో జూనియర్ ఆఫీసర్స్‌కు చాలా యిబ్బంది వుంటుందనే వుద్దేశములో హౌజింగ్‌బోర్డు క్వార్టర్స్‌ను వారికి యిచ్చాను. వారు అక్కడ ఒకటిన్నర సంవత్సరాల నుండి వుంటున్నారు. అవి ప్రభుత్వ లోన్స్‌నుంచి కట్టినవి కావు. ఎల్. ఐ. సి. లోన్స్‌తో కట్టిన వి. హౌజింగ్‌బోర్డు ప్రాపర్టి, హౌజింగ్‌బోర్డు పబ్లిక్‌కు నోటిఫై చేసింది. అందుకని వారిని, వెకేట్‌చేయుమని నోటీసు యిస్తే, దానికి ఎక్స్‌టెన్షన్ యివ్వమంటే ఎట్లా? మీరు మాతో కో ఆపరేట్ చేస్తే బాగుంటుంది. వారిలో కొంత మందికి నేను పాటిగడ్డ కాలనీలో ఎలాట్‌మెంటు యిచ్చాను. మిగతావారికి ప్రయారిటి బేసిస్‌మీద ప్రైవేటు ఎకామొడేషన్ యివ్వడానికి ప్రయత్నము చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—మినిష్టరుగారు, వారు ఒకటిన్నర సంవత్సరము నుండి అక్కడ వుంటున్నారని చెప్పారు. ఎకాడమిక్ యియర్ మధ్యలో వెళ్ళి పొమ్మంటే వారు ఎక్కడ పోతారు? ప్రభుత్వము అనేకసార్లు అనేక కన్సెషన్స్ యిచ్చింది. ఈ కొద్దిమంది ఎంప్లాయిస్‌కు సంబంధించి ప్రభుత్వము కన్సిడర్ చేయ లేదా? అదేమంత పెద్ద విశేషము?

శ్రీ సి. రాజనరసింహ :—ఏమంత కన్సెషన్ అంటే ఎంత అమౌంట్ యిన్వాల్వ్ అవుతుందో ఆలోచించాలి. 15 డిశంబరు లాస్ట్ డేట్ అని అప్లికేషన్స్ సబ్మిట్ చేయాలని హౌజింగ్‌బోర్డు నోటిఫైచేసింది. హౌజింగ్‌బోర్డు ఎలాట్‌చేసిన తరువాత ఆ యిండ్లను వారికి హ్యాండ్‌ఓవర్ చేయాలిగదా. చేయకపోతే ఎటా? మరి దీనికి ఎవరు మధ్యస తీసుకోవాలి?

శ్రీ పి. సుబ్బయ్య :—డేట్ ఎక్స్‌టెండ్ చేయండి.

శ్రీ సి. రాజనరసింహ :—గౌరవసభ్యులు చెప్పింది నేను పరిశీలన చేయడానికి తయారుగా వున్నానని చెబుతున్నాను.

## IX. PAPERS LAID ON THE TABLE

(1) Andhra Pradesh Rectified Spirit Rules 1971

Sri P. V. Narasimha Rao :—Sir, I big to lay on the Table a copy of the Andhra Pradesh Rectified Spirit Rules, 1971, issued under the Andhra Pradesh Excise Act 1968 and published in the Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette dated 30-10-1971 as required under Section 72 (4) of the said Act together with the statement specifying the resons for giving retrospective effect to these Rules from 1-8-70 as required under Section 72 (3) oj the said Act.

(2) Amendment to Andhra Pradesh General Sales Tax Rules 1957.

Sri P. V. Narasimha Rao —Sir, I beg to lay on the Table a copy of the amendments issued to the Andhra Pradesh General Sales Tax Rules, 1957, in G O. Ms. No. 827 dated 25-8-1971 and published at page 348 of the Rules Supplement to Part II of the Andhra Prades Gazette dated 7-10-1971 as required under Section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act. 1957.

(3) 28th Annual Repcrt of the Hyderabad Chemicals and Fertilizers Ltd for 69-70.

Sri Sidda Reddy (on Behalf of the Minister for Industries:—Sir, I beg to lay on the Table under Section 619 (A) (3) of the Companies Act, 1956, a copy of the twenty-eighth Annual Report of the Hyderabad Chemicals and Fretilizers Ltd for the year 1969-70.

(4) Rules Under The A. P. C. & H, R. I, & E, Act, 1966.

Sri Ch. S. R. V. P. Murthy Raju (on Behalf of The Minister for Religious and Charitable Endowments):—Sir, I beg to lay on the

Table copy of the Rules issued in G. O. Ms. No. 706, Revenue(Endt, III) Department Dated 26-6-1971 under Section 49 (II) 42 [(IV) (B) 54, 55, 56, 107 of the A. P. C. & H. R. I. & E. Act, 1966. as required under sub-section (2) of Section 7 of the said Act.

(5) Rules issued in G. O. Ms, 1767 Home (End. III) Department dated 2-10-1967 under the A. P. C. and H. R. I. and E. Act, 1966.

Sri Ch. S. R. V. P. Murthy Raju (Deputizing for the Minister for Religious and Charitable Endowments):—Ibeg to lay Home(Endt. III) Department, dated 20-10-67 under section (2) of on the table Section 107 of the Act.

(6) Rules presoribing the manner of publication of notification under the A, P. Municipalities Act, 1965.

The Minister for Municipal Administration (Sri M. Manikrao):- I lay on the Table copies of the Rules prescribing the manner of of publication of notification under Section 269 of the Andhra Pradesh Municipalities Act, 1965 issued in G. O. Ms. 480 dated 15-7-71 and pubiished at pages 210-212 of Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette as required under sub-section (2) of Section 327 of the said Act.

(7) Amendment to A. P, Municipalities (Appointment of Standing Council etc.) Rules, 1968.

Sri M. Manikrao :—I lay on the Table a copy of the amend ment to the Andhra Pradesh Municipalities (Appoint of Standing Counsels etc.) Rules 1968 issued in G. O. Ms. No. 625, M. A. dated 25-8-71 and published at page 227 of Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette as required under sub-section (2) of Section 327 of the Andhra Pradesh Municipalities Act 1965.

(8) Thirteenth Annual Report and Accuonts of the Andhra Pradesh State Warehousing Corporation for the year 1970-71.

Sri Ch. S. R. V. P. Murthy Raju :—I lay on the Table a copy of the 13th Annual Report and Accounts of the Andhra Pradesh State Ware housing Corporation for the year 1970-71 as required under Section 31 (11) of the Ware housing Corporation Act 1962.

(9) Reports as adopted by the Regional Commettee on 22-11-71 and sent to Government.

Sri K. Rajamallu :—I lay on the Table a copy each of the following Reports as adopted by the Regional Committee on 22-11-71 and sent to Government.

1. Fourth Report of the Sub Committee on Services on promotions in the Andhra Pradesh State Road Transport Corporation;

2. Final Repot of the Sub Committee on Development and Finances on the Annual Financial Statement for the year 1971-72;

3. Seventh Report of the Sub Committee on Education on abolition of Detentions in all classes except VII and X.

(10) Sixth Annual Report of A. P. Vigilance Commission for 1970-71.

Sri P. V. Narasimha Rao :—I lay on the Tgble a copy of the Sixth Annual Report of the Andhra Pradesh Vigilance Commission for the period 1-4-70 to 31-3-71.

Mr. Speaker :—Papers are laid on the Table.

X. Presentation of the Fourt of the Committee on Petitions.

Sri V. K. Naik :—I beg to present the Fourth Report of the Committee on Petitions (1971-72).

Mr. Speaker :—The Report is presented to the House.

XI. Presentation of the Reports of the Committee on Privileges

Sri V. K. Naik :—I beg to persent the Twelfth, Thirteenth, Fourteenth, Fifteenth and Sixteenth Reports of the Committee of Privileges on the following five questions.

1. Question of privilege given notice of by Sri K. Achuta Reddy regarding his alleged illegal detention;

2. Question of breach of privilege given notice of by Sri Badri Vishal Pitti regarding the alleged illegal detention;

3. Question of breach of privilege given notice of by Sri G. Rajaram and others regarding the alleged illegal detention of Sri N. Ramachandhra Reddy, M. L. A.

4. Question of breach of privilege given notice of by Sri G. Rajaram and others regarding not laying of the Annual Accounts and Audit Report of the Andhra Pradesh Agricultural University on the Table of the House for the last six years; and

5. Question of breach of prilege given notice of by Sri Uppal Malsoor regarding the, alleged false information furnished to the Assembly.

Mr. Speaker :—The Reports are presented to the House.

## XII. Adoption of the Ninth Report of the Committee on Privileges.

Sri V. K. Naik :—I move :

"That the Ninth Report of the Committee of Privileges on the privilege motion given by Sri Pragada Kotaiah whih was presented to the House on 10-9-71 be adopted."

Mr. Speaker :—Motion moved.

శ్రీ ప్రగడ కోటయ్య :—ఇది లాస్టుసెషన్ ఈ హౌసుకో ప్రెజెంటు చేసినప్పుడు I took objection to this. "It has become the property of the House and I want to raise some objection-" అంటే అప్పుడు స్పీకరుగారు పర్మిట్ చేయలేదు. ఎందుకంటే అది అడాప్షనుకోసం వచ్చినప్పుడు మీకు ఉన్న అభిప్రాయాలు చెప్పమన్నారు. 1967 అక్టోబరులో చీరాల మునిసిపలు ఎన్నికలు జరిగాయి. జరిగిన తరువాత వరుసగా మూడు మీటింగులకు నోటీసులు పంపించి ఉన్నాము అని....

Mr. Speaker :—It is all in the Report.

శ్రీ ప్రగడ కోటయ్య :—నో. నా పాయింటు ఏమిటంటే ఎప్పుడు జరిగింది అనేటటువంటి విషయం ఆలోచించకుండా వారు సబ్‌సిక్వెంటుగా ఏదో ఎమ్. ఎల్.సి. అయ్యారు అన్న కారణంతోటి ఆ రిపోర్టుని ఇక్కడ ఉన్నటువంటి ప్రివిలేజెస్ కమిటి కన్సిడరుచేయకుండా దానిని ఆటోమాటిక్‌గా మన కౌన్సిలు ప్రివిలేజెస్ కమిటీకి రిఫర్ చేస్తున్నాము అన్నారు. సబ్‌సీక్వెంటుగా స్పీకర్‌గారు ఏమి ఆక్షను తీసుకొన్నది లేదు. ఆ రోజున ఇక్కడ ఎనాలిస్టు చేయడానికి కూడా లేకుండా ఇట్ వజ్ ప్రెజెంటెడ్ అన్ ది టేబులు ఆఫ్ ది హౌసు అన్నారు. అంటే ఏ విధంగా డిలే చేస్తూ వచ్చింది?

Mr. Speaker :—The questio.i to adopt the Report or otherwise.

శ్రీ ప్రగడ కోటయ్య :- 1967 నుంచి ఈ నాటివరకు కూడా కౌన్సిలులో యోస్ ఎక్స్-అఫీషియో కౌన్సిలర్‌గా ఓటు తీసుకొనడానికి గవర్నమెంటు వారు సహాయం చాలేదంటే ఎంత దురదృష్టకరమైనటువంటి విషయమో మీరు ఆలోచించాలి. గవర్నమెంటు కౌన్సిలు చేసింది తప్పు అని ఒక జి. ఓ. 1968 లో ఇస్తూవచ్చే ఆ జి. ఓ.ని ఇంప్లిమెంటు చేయలేదు. గవర్నమెంటును అడిగితే గవర్నమెంటు ఆర్డర్సు పాస్‌చేయదు. ఇక్కడ ప్రివిలేజెస్ కమిటీకి వస్తే It took more than 1 1/2 years to persent the Report which was not useful to me. కాబట్టి ఈ విధంగా ఎక్కడికక్కడ ఏదో సక్రమంగా, క్రమంగా [illegible] వారికి

ప్రయోజనాన్ని సాధించి పెట్టే విధంగా ఇలాంటి కమిటీలు ఫంక్షను చేసేటటువంటి పరిస్థితి ఏర్పడటం చాలా దురదృష్టకరం అని తెలియజేస్తూ ఆ ఎడాప్షను ఆఫ్ ది రిపోర్టును నేను ఆపోజు చేస్తున్నాను.

Sri V. K. Naik :—My esteemed colleeague has raised some objection, but while doing so he has cast some as persions on the Privileges Committee itseif. This is the last day of the last session and I don't want to go on with it. I wish he withdraws it.

శ్రీ ప్రగడ కోటయ్య :—1967లో ఎన్నికలు జరిగిన తరువాత ఇప్పటివరకూ నేను గవర్నమెంటుకు ఇంత మెషినరీ ఉండికూడా కౌన్సిల్‌లో ఓటు తీసుకొనడానికి సావకాశం కల్పించక పోవడం అనేది చాలా దురదృష్టకరమైన విషయం అటు ప్రభుత్వం కాని ఇటు ప్రివిలేజెస్ కమిటీకాని సహాయపడలేక పోవటం చాలా దురదృష్టకరమైన విషయమని నేను మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—The question is :

"That the Ninth Report of the Committee of Privileges on the Privilege motion given by Sri Pragada Kotaiah which was presented to the House on 10-9-71 be adopted."

The motion was adopted:

XIII. Motion for leave of absence of a Member.

Sri D. Venkatesham (Deputising for Sri B. Ratnasabapathi, :— I move ;

"That under Rule 210 of the Andhra Pradesh legislative Assembly Rules, leave of absence be granted to Sri L. Karayyareddy, M. L. A. for this Session as he is ill."

Mr. Speaker :— Motion moved. (Pause) the question is :

"That under Rule 210 of the Andhra Pradesh Legislative. Assembly Rules, leave of absence be granted to Sri L. Karayyareddy M. L. A. for this Session as he is ill."

The motion was adopted.

XIV. Government Motion re:
Enhancement of the borrowing power of the
Andhra Pradesh State Electricity Board.

The Minister for Power(Sri V. Krishnamurthy Naidu):—I move:

"Whereas the Andhra Pradesh State Electricity Board constituted under Section 5 of the Electricity (Supply) Act, 1948 the Act to borrow any sum required for the purposes of the Act, subject to a maximum of ten crores of rupees, unless the State Government with the approval of the State Legislative Assembly, fixes a higher maximum amount ;

And whereas the State Government with the approval of Andhra Pradesh State Legislative Assembly fixed in December 1962 twenty crores of rupees as the maximum amount;

And whereas the State Government with the approval of Andhra Pradesh State Legislative Assembly fixed in March 1966 forty crores of rupees as the maximum amount ;

And whereas the State Government with the approval of Andhra Pradesh State legislative Assembly fixed in September 1969 sixty five crores of rupees as the maximum amount;

And whereas the State Government have considered it necessary that the borrowing limit of sixty five crores of rupees should be raised further to one hundred crores of rupees;

And whereas it appears to this Assembly to be desirable that the State Government should fix a higher maximum amount of one hundred crores of rupees.

Now, therefore, in pursuance of sub-section (3) of Section 65 of the Electricity (Supply) Act 1948 (Central Act 54 of 1948), this Assembly hereby approves that the State Government shall fix one hundred crores of rupees as the maximum amount which the Andhra Pradesh State Electricity Board may at any time have on loan under sub-section (2) of that Section."

Mr. Speaker :—Motion moved.

శ్రీ సి. వి. కె. రావు :—మన హౌసులో మొన్న మీడియం ఆఫ్ ఇంగ్లీష్ గురించి వచ్చింది. దాన్ని గురించి చీఫ్ మినిష్టరుగారు ప్రెస్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది వారు క్లారిఫై చేయడం మంచిది.

Mr. Speaker :—That has nothing to do here.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మనము నాన్-అఫిషియల్ బిజినెస్ అయిన తరువాత అఫిషియల్ బిజినెస్ కూడ తీసుకొందామని అనుకొన్నాము.

Mr. Speaker :—These are only Motions.

Sri Vavilala Gopalakrishnayya:—It is not laying on the Table It is a regular business of the Government. అందువల్ల నాన్-అఫిషియల్ బిజినెస్ తీసుకొంటారా లేదా చెప్పాలి.

Mr. Speuker :—It is impossible.

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య :—అట్లయితే ఇది తీసుకురావడానికి వీలు లేదండి. నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తున్నాను. ఎందుకంటే మన కమిటీలో కూడ అనుకొన్నాము, నాన్-అఫిషియల్ బిజినెస్ అయిన తరువాత ఇంకేదైనా బిజినెస్ మిగిలిఉంటే అది తీసుకొందామని.

Mr. Speaker :—Yesterday, the hon. Minister consulted you also.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ రోజు తీసుకోవచ్చునని చెప్పాము.

I said as it is an agreement of the Business Advisory Committee to have the non-official day, if official business remains we will take up after non-official business is over. I request you to please refer to the Business Advisory Committee proceedings whether we have agreed government business overruling the non-official business. On the last day it is not fair to do like this.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—గవర్నమెంటు బిజినెస్ కదండి.

మిస్టర్ స్పీకర్ :—నెక్స్ట్ సెషన్‌లో తీసుకొందాము.

శ్రీ వి. క్రిష్ణమూర్తినాయుడు :—మూవ్ చేశాము, మళ్ళీ తరువాత అంటే కష్టముకదండి.

Mr, Speaker :—Because there is objection,

శ్రీ బి. రత్నసభాపతి :—నిన్న తమరు క్లియర్‌గా చెప్పారు, ఈ రోజు తీసుకొంటామని, అంతే కాకుండా నిన్న లెఫ్ట్ ఓవర్ బిజినెస్ ఈ రోజుకు వేసుకో చేస్తామని కూడ చెప్పారు. Therefore there is no place for any official business. The business should be entirely non-official.

Sri P. V. Narasimha Rao:—We are now placed with a rather ticklish problem because today happens to be the last day of this sitting. Now it would not be difficult for the government to insist on the continuation for another day and get Government business transacted. But I would like to submit for the consideration of Mr. Vavilala Gopalakrishnayya that with the best of intentions we would not be able to take up non-official business and it will not be possible to take up non-official business even if we continue the business tomorrow, Therefore, while regretting that the non-official business could not be taken up for want of time I would request him not to press for it because this government business is very important from the point of view of the Electricity Board and from the point of view of the common man. It has been moved with the permission of the House and it should be allowed to be passed We will see what to do with the non-official Bill next time.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు చెప్పింది చాలా సంతోషము, కాని నేను చెప్పేది ఇప్పుడు నాన్-అఫిషియల్ బిల్లు మనకు వచ్చింది అది ఒకటే. That was accepted by the Government, with all the hurry, with all the difficulty, with all the pains to the staff and members. అందువల్ల మీరు టెక్నికల్‌గా పెట్టినట్లయితే, నేను టెక్నికల్‌గా అడగలేను, కాని మనము అనుకొన్నాము గవర్నమెంటు బిజినెస్ నాన్-అఫిషియల్ బిజినెస్ అయిన

తరువాత తీసుకొందాముని, We are very grateful bo the Government. At the same time we ask the Government to le graceful to us to get the Bill passed also by sitting in the evening.

Mr. Speaker :—That is not possible.

That is all right. I leave it you.

Sri P. V. Narasimha Rao :—Thank you, Sir,

Mr. Speaker : - The question is:

"Whereas the Andhra Pradesh State Electricity Board constituted under Section 8 of the Electriciry (Supply) Act, 1948 (Central Act 54 of 1948) is empowered under section 65 of the Act to borrow any sum required for the purposes of the Act, subject to a maximum of ten crores of rupees unless the State Government with the approval of the State Ligislature Assembly, fixes a higher maximum amount ;

And whereas the State Government with the approval of Andhra Pradesh State Legislative Assembly fixed in December 1962 twenty crores of rupees as the maximum amount ;

And whereas the State Government with the approval of Andhra Pradesh State Legislative Assembly fixed in March 1965 forty crores of rupees as the maximum amount ;

And whereas the State Government with the approval of Andhra Pradesh State Legislative Assembly fixed in September 1969 sixty five croces of rupees as the maximum amount :

And whereas the State Government have considered it necessary that the borrowing limit of sixty five crores of rupees should be raised further to one hundred crores of rupees ;

And wherease it appears to this Assembly to be desirable that the State Government should fix a higher maximum amount of one hundered crores of rupees.

Now, therefore in pursuance of sub-section(3) of Section 65 of the Electricity (Supply) Act 1948 (Central - Act 54 of 1948), this Assembly hereby approves that the State Government shall fix one hundred crores of rupees as the maximum amount which the Andhra Pradesh State Electricity Board may at any time have on loan under sub-section (1) of that Section."

The Motion was adopted,

XV. Non-Official Bills.

(1) The Andhra Pradesh (Andhra area) and Conversion into Ryotuwari Inams (Abolition Bill, 1971.

Sri R. Mahananda :—I beg to move for leave to introduce the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) Bill, 1971.

Mr. Speaker:—Motion moved. (Pause) The question is :

"That leave be granted to introduced the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari Bill, 1971.

The motion was adopted.

(2) Andhra Pradesh (Andhra Area Extension) Money Lenders Bill, 1971

Sri Vavilala Gopalakrishnayya :— I beg to move that the Andhra Pradesh (Andhra Area Extension) Money Lenders Bill, 1971 (as reported by the Select Committee) be taken into consideration.

Mr. Speaker :—Motion moved.

XVI. (1) Statement by the Minister for Municipal Administration re: Revocation of the order prohibition of the erection of two memorials.

Sri M. Manik Rao :—I have promissed to make a Statement Sir. I may be permitted to make it now.

I have to announce that the Government have decided to revoke the suspension of the resolution No. 17 dated 17th Jan. 1970 passed by the General Body of the Municipal Corporation of Hyderabad. The Government have also revoked the order contained in paragraph 8 of the Memo No, 311/K1/70-1, M. A., dated the 2nd Feb. 1970 prohibiting the erection of two memorials. Finally the Government have permitted the Municipal Corporation of Hyderabad to take such action as it deems fit on the resolution No. 17 dated 17th Jan. 1970 as if it had not been suspended by the Government.

(2) Statement by the Chief Minister re:

Concession to the Telugu medium graduates for appointments as teachers and lecturers etc.

Sri C. V. K. Rao :— Last time we had a discussion on the medium of language and in that the hon. Chief Minister promissed to make a statement of the floor or the House about English and other vernacular languages. I have read in the papers different versions, Sir.

Sri P. V. Narasimha Rao: - It is ready- There are no different versions. What we told the press yesterday was in pursuance of what I had indicated to the House earlier. So, there is no departure, no contradiction and no difficulty.

వావిలాల గోపాలకృష్ణయ్య :— లాంగ్వేజ్ విషయంలో ఉద్యోగాల్లో అన్సర్స్ చూపిస్తామని తెలుగు మీడియమ్‌లో చదివినవారిని గవర్నమెంటు ఉద్యోగాల్లో తీసుకొంటామని, జి. ఒ. యిస్యూ చేస్తానని చెప్పారు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో అంతకుమందే, టీచర్సును తీసుకొంటామని చెప్పారు. ఆ జి. ఒ. కూడ వస్తున్నట్లు తెలుస్తోంది దీనిని కూడ కలిపి మొత్తం ఒక పాలసీ స్టేటుమెంటు యిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ యమ్. వెంకటనారాయణ :—ఏలూరు పట్టణంలో విద్యార్థులు యటాక్సు జరపడం బస్సులు తగలపెట్టడం పరిస్థితి వచ్చింది.

మిస్టర్ స్పీకర్ :—సరేలెండి, కూర్చోండి.

శ్రీ పి. వి. నరసింహారావు:— అధ్యక్షా, ఇదివరకు యీ సభాముఖంగా మనవి చేశాను, ఉద్యోగాల సందర్భంలో తెలుగుబోధనా బాషగా చదువుకొన్న అభ్యర్థులకు కొన్ని సౌకర్యాలు యివ్వడం జరుగుతుందని మనవి చేశాను. మొట్టమొదట విద్యాశాఖకు సంబంధించినంతవరకు— విద్యాశాఖలో అన్ని తరగతులలో యీనాడు తెలుగు బోధనా భాషగా ఉన్నదికాబట్టి, ఇంటర్‌మీడియట్‌తో సహా, బి. ఎ., బి. ఎస్ సి. లతో సహా యీనాడు ప్రవేశపెట్టాము కాబట్టి యీ తరగతులలో బోధన చేయడానికి నియమించబడే ఉపాధ్యాయాలు— తెలుగు బోదనాభాష ద్వారా ఉత్తీర్ణులైనవారు. లేదా తెలుగులో కావలసినంత నైపుణ్యం ఉన్నవారు కావాలి. తెలుగు బోధించే విషయాలకు తెలుగు మీడియమ్ ద్వారా చదువుకొని అర్హులైనవారు, నైపుణ్యం కలిగి ఉండినవారిని వేయుటకు యీ నిర్ణయం తీసుకొనడం జరిగింది. నిన్నదానికి సంబంధించిన జి. ఓ. నా వద్దకు వచ్చింది. నిన్నగాని లేక యివాళ ఆది ప్యాసవుతుందేమో. లెక్చరర్సుగాని, టీచర్సుగాని, హెడ్‌మాస్టర్సుగాని బోధన చేసే సిబ్బందికి విద్యాశాఖలో ఆ సిబ్బంది అందరికీ యిది వర్తింపజేస్తూ తెలుగులో నైపుణ్యం, తెలుగులో ప్రత్యేక పరిజ్ఞానం ఉంది, తెలుగు బోధనాభాషగా ఉండేటటువంటి ఉపాధ్యాయులకు అప్పాయింట్‌మెంట్ యివ్వడం జరుగుతుందని చెప్పారు. తెలుగు బోధనాషగా నేర్చుకొని ఉత్తీర్ణులైనవారికి యీ పరిజ్ఞానం ఉంటుందని భావించబడుతుంది కాబట్టి అటువంటివారు వేరే పరీక్షకు కూర్చోనవసరంలేదని జి. ఓ. లో చెప్పారు, ఇంకొకటి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సంబంధించి చెప్పారు. ఇదివరకు గ్రూపు 3, గ్రూపు 4 — సర్వీసెస్ ఉన్నవి. వాటి పరీక్షలలో తెలుగులో వ్రాయడానికి అనుమతించారు. గ్రూపు 1, గ్రూపు 2 సర్వీసులకుగాను నిర్వహించే పరీక్షలలో వికల్పం, క్లాజ్ యివ్వడం జరుగుతుంది— తెలుగులో గాని, ఇంగ్లీషులోగాని వ్రాయవచ్చును. తెలుగులో వ్రాశారని పెయిల్ చేయడంగాని కాన్‌సిడర్ చేయకపోవడం గాని జరగదు.విషయజ్ఞానం మాత్రమే

చూస్తారు. ఏ భాషలో వ్రాశారనేది చూడరు. చాల పెద్ద సౌకర్యం పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జరుగుతుంది. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారు నిన్న అంకారం తెలిపారు. ఇదివరకు నేను పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను కోరడం జరిగింది — వారి అభిప్రాయం కొరకు వారి అంగీకారం నిన్న వచ్చింది. ఆ జి. ఓ. తో యిదికూడ సమావేశపరచి చేస్తారని మనవిచేస్తున్నాను నిన్న ప్యాస్ అయిందేమో లేక యివాళ ప్యాస్ అవుతుంది. ఆలస్యం లేదు. ఇతర సర్వీసెస్ గురించికూడ పబ్లిక్ సర్వీసు కమిషన్ అనుమతి కోరాము, కంకరెన్స్ కోరాము. ఆమోదం రాగానే తొందరగానే, కావలసిన జి. ఓ. ప్యాసు చేయడం జరుగుంది. ఈ సభాముఖంగా యిదివరకు చేసిన వాగ్దానాలు పూర్తిచేసే సందర్భంగా ఈ జి. ఓ ప్యాసు చేయడం జరిగింది. కనీసం తెలుగు బోధనాభాషగా నేర్చుకొని ఉత్తీర్ణులైనవానికి కొన్ని సౌకర్యాలు యివ్వడమే కాకుండ ఇంగ్లీషు రాదనే సాకుతో వారికి అపాయించే అనర్హత ఉండబోదు. అవకాశాలు మెరుగుగా ఉంటాయని యీ సభాముఖంగా అభ్యర్థులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రజానీకానికి నమ్రపూర్వకంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—ఇంగ్లీషు మీడియంలో విద్య కొనసాగించుట గురించి ప్రెస్‌మెన్ వద్ద చెప్పినట్లు పేపర్సులో ఉన్నది.

శ్రీ పి. వి. నరసింహారావు :—అది యిక్కడ చెప్పినదే, 40% మినిమమ్ మార్క్స్ ఇన్ ఇంగ్లీషు will not be insisted upon in case where the student has already studied in English medium he will continue the medium. Only in case of change of medium, when sought for, in those cases we insist on 40% marks in the medium to which he has to change over, అంటే ఇంగ్లీషువాడు తెలుగుమీడియంలోకి పోవాలన్నా, తెలుగు మీడియంవాడు ఇంగ్లీషు మీడియమ్‌లోకి పోవాలన్నా 40% మార్కులు రావాలి. ఇంగ్లీషు వాడు తెలుగులోకి రావాలంటే తెలుగులో 40% మార్కులు రావాలి. తెలుగువాడు ఇంగ్లీషు మీడియంలోకి పోవాలంటే ఇంగ్లీషులో 40% చూస్తారు. ఇది యిద్దరికీ యూనిఫారంగా చేయడం జరిగింది.

శ్రీ బి. రత్నసభాపతి :—అధ్యక్షా, మన అసెంబ్లి ప్రెమిసెస్‌లోగాని బయటగాని రూమర్సు ఉన్నవి—ఈ మినిస్టరి ఎక్స్‌పెండ్ అవుతుందని అంటున్నారు. ఇప్పుడు ఉన్నవారు చాలక యింకా ఎక్కువగా వేస్తున్నారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇవాళ నాన్‌అఫీషియల్ బిజినెస్ తీసుకొన్నామండీ:

శ్రీ బి. రత్నసభాపతి :—అఫిషియల్ బిజినెస్ కూడ చాల ట్రాన్సాక్టు చేశాము.

శ్రీ పి. వి. నరసింహారావు :—దాని వరకే ఆపితే మంచిది.

శ్రీ బి. రత్నసభాపతి :—చీఫ్ మినిస్టరు ఏమిచేయబోతున్నారో అసెంబ్లీకి బయట, తెలియవలసిన అవసరం లేదా?

శ్రీ పి. వి. నరసింహారావు :—చేసిననాడు తెలుస్తుంది. ఎవరికీ తెలియకుండా చేయము. ఆ ఐటుమ్ యివాళ అజెండాలో లేదు.

శ్రీ సి. వి. కె. రావు :—అజెండాలో లేకపోయినా మీ ఆలోచనలో ఉంటే షేరు చేసుకొందామని.

Sri P, V. Narasimha Rao :—We will Share our ideas with the proper time.

శ్రీ బి. రత్నసభాపతి : —న్యూస్‌పేపరు ద్వారా తెలుపుతారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—మిమ్మలను పిలిపించి చెబుతాను :

XVII. Valedictory speaches.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, ఈ రోజు ప్రస్తుత సమావేశం ఆఖరి రోజు, 4 సంవత్సరాల 9 నెలలు యీ విధానసభ ప్రజల ఆమోదంతో రూపొంది ఎంతో హుందాతనముతో ఎంతో సగౌరవంగా కార్యక్రమాలు సాగించింది. ఈ సమావేశం తరువాత మళ్ళీ మనం ప్రజలయొక్క అభిమతం తెలుసుకొనుటకు వెళ్లేసమయం సమీపిస్తోంది. మళ్ళీ యీ మధ్యకాలంలో సమావేశం అయ్యే అవకాశం యిప్పుడేమీ కనిపించడంలెదు. అందుకని యిదే ఆఖరిరోజుగా మనం అనుకొనడంలో ఏమీ అతిశయోక్తి ఉండదనుకొంటున్నాను—ఈ సందర్భంలో మనకు ఒకటి పరిపాటిగాఉన్నది, చివరిరోజున మనం సెలవుతీసుకునే సందర్భంలో కొంచెం సింహావలోకనం చేసుకొని మన విధాన సభలో మనం ఎంత సుహృద్భావంతో, ఎంత సౌహార్ద్రభావంతో కార్యక్రమాలు సాగించామో పునశ్చరణ చేసుకొని పరస్పర సద్భావనతో సెలవు తీసుకునే పరిపాటి ఉన్నది. ఆ సందర్భంలో నేను నాలుగు మాటలు మనవిచేయ దలచాను. కాంగ్రెసు పార్టీకి ఎంతో పెద్ద సంఖ్యబలం ఉన్నప్పటికీ ప్రతిపక్షంవారు కూడ యీ సభలో తమకు అవకాశాలు దొరకలేదనేమాట ఎన్నడూ రాకుండా ఈ విధానసభలో యీ టరములో మనం వ్యవహరించామని చెప్పటానిక ఎంతో సంతో సంతోషిస్తున్నాను. అందులో ఎలాంటి అతియోక్తిలేదు.

పూజ్యులు, మిత్రులూ శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు మొన్న మొన్నటివరకు ఈ సభాపతిత్వాన్ని నెరపి ఏ హుందాతనంతో, ఏ గౌరవంతో, ఏ నిష్పాక్షిక భావంతో దీనిని నిర్వహిస్తూ వచ్చారో అది బహుశా యీ భారత దేశంలోనే ఒక అపర్వప్రాయమైనటువంటి నిర్వహణ అని చెబితే నేను ముఖస్తుతికికాదు, విషయాలు తెలుసుకొని నాలుగుచోట్లచూచి చెబుతున్నానని మనవి చేస్తున్నాను. వారు కొల్పినటువంటి

ఆ సదాచారాలు, సత్‌సంప్రదాయాలు యీ నాటివికావు. ఆంధ్రప్రదేశ్‌కన్నా పూర్వం-హైదరాబాదు, ఆంధ్ర-యీ రెండు రాష్ట్రాలలో ఆ నాడు నెలకొల్పబడినటువంటి యీ సత్‌సంప్రదాయాలు కొనసాగిస్తూవచ్చాము. వాటిలో ఎట్లాంటి భంగం రాకుండా మనం పనిచేస్తూవచ్చినందుకు మనలను మనం అభినందించుకోవలసి ఉంది. మన ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలతో ప్రజాస్వామ్యాన్ని నడుపుకోవాలనే ఒక నిశ్చయం, ఒక సద్భావం మన ప్రజలలో ఉంది. అందుకు మనం వారికి ఋణపడిఉన్నామని అనుకొంటున్నాను. ప్రజలలో ఆ భావం ఉంటే, ప్రజాప్రతినిధులలో ఆ భావం ఉంటుంది, ఆ భావం ఇక్కడ సుస్పష్టంగా కనిపించింది. ఇకమీదటకూడ మన విధానసభలో అటువంటి సత్‌సంప్రదాయం నెలకొల్పబడుతుందని ఆశించవచ్చును. ఆ వాతావరణం మన రాష్ట్రంలో ఉన్నందుకు మనం ఎంతో సంతోషిస్తున్నాము,గర్విస్తున్నాము. ప్రతిపక్షనాయకులు ప్రతిపక్షసభ్యులు సత్‌సాంప్రదాయానుగుణ్యంగా వ్యవహరించారు. అప్పుడప్పుడు కొంత వేడి వచ్చినప్పటికీ-అది రెడ్ హీట్‌గాని వైట్‌హీట్ అందుకోలేదు.ఏ విధమైన అవాంఛనీయమైన పరిస్థితులు,అవాంఛనీయమైన తీవ్రత మన చర్చలలోరానివ్వలేదు.ఎంత గట్టిగా. ఎంత ఆదుర్దాతో మనం చెప్పాలనిఅనుకొన్నా, ఆ చెప్పటంలో ఏమీ తగ్గకుండా, ఏమీ లోటు లేకుండా చెప్పటం, దానిలో అనవసరమైన విషయాలు రానివ్వకుండా, వ్యక్తిగత రిఫ్లక్షన్స్ రాకుండా మనం బాగా ఇక్కడ చర్చలు జరిపినందుకు తప్పకుండా గర్వించవలసిఉంది. అధ్యక్షా, తమరు కొద్ది రోజుల వరకైనా-సభాపతిగా ఎన్నికై-అధ్యక్షులుగా తమరు ఇదివరకు ఉన్నటువంటి సత్‌సంప్రదాయాలను యీ 7 రోజులలో చక్కగా నిర్వహించి-తమరికి ఇంకా కొంతకాలం అవకాశం దొరికినట్లయితే ఆ సత్‌సాంప్రదాయాలను చక్కగా, నిర్వహించగలరని, తమయొక్క ఛత్రఛాయలలో సత్‌సాంప్రదాయాలు చక్కగా నిర్వహించబడతాయని ఋజువుపర్చారు. భవిష్యత్‌లో తాము ఒక ఛాయగా కనపర్చారు. అందుకు తమకు సభ్యుల పక్షాన, యీ సభపక్షాన అభినందనలు అర్పిస్తున్నాను. మనమంతా ప్రజల నుంచి వచ్చిన వారామే, మళ్ళీ ప్రజలలోకి వెళ్ళిపోవలసినవారమే. మనకు వారు ఏది ప్రసాదిస్తే దానిని స్వీకరించవలసినవారము మనము, కరినెక్కించిన మేమే ఉరినెక్కించిన మేమే-అని ప్రజలను గురించి అంటారు. మనం ప్రజలముందుకు వెళ్ళిన సందర్భంలో-మనలను మళ్ళీ కరిమీదకు ఎక్కిస్తారో, ఉరి మీదకు ఎక్కిస్తారో-అది వారికి వదలి పెట్టవలసిన పరిస్థితిఉంది. మనపైన ప్రజలు ఏ నమ్మకం ఉంచి ఇక్కడకు మనలను పంపించారో, ఆ నమ్మకాన్ని,ఆ విశ్వాసాన్ని మనం సంపూర్ణంగా చూరగొని, దానికి అర్హులమని అనిపించుకొన్నందుకు మనమంతరం యీ నాడు సంతోషించవలసి ఉన్నది. మిత్రులందరికి నా తరఫున వ్యక్తిగతంగా, పార్టీ తరఫున అందరి తరఫున నా సుహృద్భావాన్ని వెలిబుచ్చుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మిత్రులు సభానాయకులు శ్రీ పి. వి. నరసింహారావుగారు ఇప్పుడు సెలవిచ్చినట్లు మనం చాలా చరిత్రాత్మకమైనటువంటి

5 సంవత్సరాలు గడుపుకొన్నాము, ప్రజలు ఏ కోరికలతో, ఏ ఆశయాలతో మనలను గెలిపించి శాసనసభకు పంపించి మన ద్వారా తమ దైనందిన సమస్యల పరిష్కారం కొరకు కాంక్షించారో అవి ఎంతవరకు మనం పరిష్కారం చేయగలిగాము. మనం మన విద్యుక్త ధర్మాన్ని ఎంతవరకు నిర్వహించగలిగాము అన్నది తిరిగి ఆ ప్రజలే మనకు అర్థం చేయించుదురు గాక అని అది వారికే వదలిపెడుతున్నాను. వారు మన పైన ఉంచిన గురుతర బాధ్యతలలో ఇంతా చాలా మౌలికమైన విషయాలలో ఇంకా అనేకం చేయవలసినవి మిగిలఉన్నవి. మనం చేయలేదు అన్నవిషయాన్ని యీ సభ దృష్టికి తేవటం నా విద్యుక్త ధర్మమని భావిస్తున్నాను. అధికారపార్టీ ఎంత మెజారిటీగా ఉన్నప్పటికీ—తమ అధ్యక్షతలో, తమకు పూర్వం అధ్యక్షులుగా ఉన్నటువంటి బి. వి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతలో—మంచి సాంప్రదాయాలు నెలకొల్పబడి-ప్రతిపక్షానికి తమ విమర్శలను చక్కగా స్పష్టంగా, బహిరంగంగా, నిరాటంకంగా వెల్లడించటానికి అవకాశాలు దొరికాయి. నేను యీ సందర్భాన్ని పురస్కరించుకొని సుబ్బారెడ్డిగారికి, మీకు మా ప్రతిపక్షం తరఫున హృదయపూర్వకమైన అభినందనలు తెలుపుతున్నాను. మేము ఏ సమస్యపైన అయినా ఆందోళనతో ఆదుర్దాతో, ఉద్రేకంతో, అనేక సందర్భాలలో చాలా వేడిగా ఆగ్రహంతో మాట్లాడవలసివచ్చినా — అసలు ఆ సమస్యలు లేకుండానే చేయగలిగిన శక్తి సామర్థ్యాలు అధికార పార్టీకిఉంనినప్పటికీ— అటువంటి అవకాశాలు రాకుండా చేస్తే బాగుండేది కాని అలా జరగలేదు. ఇక ముందు ప్రతిపక్షాలు ఇంతకంటె ఎక్కువ ధైర్యసాహసంతో బాధ్యతతో వ్యవహరిస్తే తప్ప యీ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని సురక్షితపరచి నిలపటం సాధ్యంకాదని మా అనుభవం మాకు చెబుతున్నది. దాదాపు యీ 5 సం.లు మా.మంతా కలిసి ఒకరి నొకరు అర్థం చేసుకొని ఒకరినొకరు సహకరించుకొని సమస్యలను ప్రజలదృష్టికి తీసుకురావటానికి, ప్రజల సమస్యలను ప్రభుత్వంచేత అర్థం చేయించటానికి, పరిష్కరింపజేయటానికి ప్రయత్నం చేయటంలో మనం చాలావరకు సహకరించుకొన్నాము. ఇందుకు మిత్రులందరికి అధికారపక్షానికి, ప్రతిపక్షానికి కూడ నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. స్పీకర్‌గా పనిచేసిన సుబ్బారెడ్డిగారికి, స్పీకర్‌గా పనిచేస్తున్న తమరికి మరొకసారి హృదయపూర్వక అభివందనలు తెలుపుతున్నాను. మనం ఇంకొక విషయాన్ని మరువజాలము. ఇన్నాళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినటువంటి కాసు బ్రహ్మానందరెడ్డిగారు సభానాయకులుగా చాలా మంచి సాంప్రదాయాలలో నడిచి ప్రతిపక్షాలతో చక్కని స్నేహితులుగా ఉండి సామరస్యాన్ని నెలకొల్పినందుకు వారికి కూడ అభివందనలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి :—అధ్యక్షా. ఈ సమయంలో సభానాయకులు వెలిబుచ్చిన భావాలతో, అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ప్రజాస్వామిక వ్యవస్థలో శాసనసభ అన్నది ఒక ప్రముఖ స్థానము వహిస్తున్నది. ఈ శాసనసభకు ప్రతి 5 సం.లకు ఎలక్షన్స్ జరుగుతాయి. ఈ ఎన్నికల మూలంగా మనసభ

శాసనసభకు వస్తున్నాము. శాసనసభ మూలకంగా మనం ప్రజాస్వామ్యాన్ని పటిష్ట తరం చేస్తున్నాము. అందువల్ల యీ ప్రజాస్వామిక వ్యవస్థలో ఇది ఒక మైలురాయి. అటువంటి యీ సంస్థ ఇప్పటికి 5 వ తడవ సమావేశం కావడం జరిగింది. మళ్ళీ మనం ప్రజల ఎదుటకు పోతున్నాము. మనం చేస్తున్నటువంటి కార్యక్రమము, మనం ఏ వ్యవస్థను పటిష్టము చేయదలచుకొన్నామో, ఎవరికి సేవచేయదలచుకొన్నామో ఆ కార్యక్రమం సక్రమంగా జరిగిందా, లేదా అన్న పరీక్ష మనం ఎదుర్కొంటున్నాము. ఈ 5 సంవత్సరాలలో మనం చేసిన కార్యక్రమాలు మనం పర్యావలోకనము చేసుకోవ డమేకాకుండా ప్రజలుకూడ ఎదురుచూస్తున్నారు. ఇంత ముఖ్యమైన సంస్థను ఎంత వరకు మనం పటిష్టతరం చేశాము అన్నది తమరిపైన, తమరి స్థానంలాంటి స్థానంలో కూర్చున్న పెద్దలపైన ఆధారపడిఉంటుంది. దీనికి అధ్యక్షస్థానం వహించిన బి. వి. సుబ్బారెడ్డిగారు చేసిన కృషికి, వారు నెలకొల్పిన సాంప్రదాయాలకు—నిజంగా వారు ఎంతో ప్రశంసనీయులు, తమరుకూడ యీపది రోజులలో నిజమైన స్పీకర్ అని అని పించుకొన్నారు.

"The Speaker that speaks the least is the best Speaker,"

అని ఒక బ్రిటిష్ పార్లమెంటేరియన్ ఇండియాకువచ్చి, ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి, హైదరాబాద్‌కు వచ్చి-62 కు ముందు చెప్పినటువంటి ఒక సూక్తి ఇప్పుడు జ్ఞాపకం వస్తున్నది. అది సంపూర్ణంగా మీరు నెల కొల్పారు. మీరు యీ పది రోజులలో నెలకొల్పిన సాంప్రదాయాలు ప్రశంసించతగినవి.

రాజేశ్వరరావుగారు చెప్పినట్లు యింతకుముందు సభానాయకులుగా బ్రహ్మానంద రెడ్డిగారు కొన్ని సంప్రదాయాలను ఇక్కడ అమలు జరిపారు. ప్రశంసనీయమైన సంప్రదాయలు కామ్‌గా క్వైట్‌గా చీఫ్‌మినిస్టర్‌గా ఉండి ప్రతి పక్షం నుంచి వచ్చిన విమర్శలు అన్నిటిని సాధ్యమైనంతవరకు సమాధానం చెప్తూ వాటికి చేయాల్సిన కార్యక్రమం చేయడాని! పూనుకోవడం అనేది భారత దేశంలో ప్రజాస్వామిక వ్యవ స్థలో అటువంటి సంప్రదాయాలు నెలకొల్పడం అనేది చాల గొప్పవిషయం. మనం ప్రశంసచేయాల్సిన విషయం,వారికి ధన్యవాదాలు అర్పించాల్సిందే.ఈ లోపుగా నేముఖ్య మంత్రి స్థానం వహించిన నరసింహారావుగారు విద్యావంతులు, విజ్ఞానవంతులు వారి విజ్ఞానంవిద్యకూడ ప్రజాస్వామిక వ్యవస్థకు, అందులో ప్రముఖ భాగమైన శాశనసభకు కావలసిన పటిష్టత ఏర్పరచడానికి ప్రయత్నం జరగడం అనేది గొప్ప విషయం. అందు వల్ల వారు చెప్పిన అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, ఆంధ్రరాష్ట్ర ప్రజలను ప్రతిబింబించేటటు వంటి ఈ రాష్ట్ర శాసనసభలో ప్రజలయొక్క సమస్యలు అన్నీ తీవ్రంగా చర్చకు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. వాగ్యుద్ధాలు జరగడం అనేది అతిసహజం, అయితే మన రాష్ట్ర శాసనసభలో ఉన్నటువంటి ప్రత్యేకత ఏమిటంటే రాష్ట్రశాసన సభలో ఉన్నటువంటి ప్రతి సభ్యుడు యింకొకరి హృదయాన్ని అర్థం

చేసుకొని అందరు ఒక కుటుంబంగా యిక్కడ ఉండగలిగాము. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అతి చాతురతతో అన్ని సమస్యలు గుర్తించేటప్పుడు మాటలలో కాకుండా హృదయంలో సంజ్ఞలతో అందరిని లోబరుచుకొనేవారు. వారి తరువాత వచ్చిన పి. వి. నరసింహారావుగారు యితరుల భావాలను అర్థం చేసుకొనే దానికోసం టైమ్ అయినప్పటికి. దానిని అర్థంచేసుకొని ఆచరించేటటువంటి పద్ధతిలో. విసిగించినప్పటికి విసుగుకొనకుండా టైమ్ పోతున్నదని అనుకోకుండా, ఆ సమస్యలన్నీ తీరుస్తూవచ్చారు. నేను రావడమే క్రొత్తగా వచ్చాను. ఆ రోజు బి. వి. సుబ్బారెడ్డిగారు యిక్కడ ఉండేటప్పుడు నేను క్రొత్తగానే ఉన్నాను. వారు నాకు క్రొత్త. అయినప్పటికి వారు చూపిన ఆత్మీయత వారు నాకు యిచ్చిన అవకాశాలు అది అట్లా ఉన్నప్పటికి మా పార్టీ యిమేజ్‌ని ముందుకు తీసుకువెళ్ళేదానిలో మాకు సహాయం చేశారనడంలో అతిశయోక్తి ఏమి లేదు. వారి తరువాత వచ్చిన మీరు కూడ యిక్కడ యిచ్చారు. శాసనసభలో యిచ్చిన అవకాశాలవల్ల ఈ రోజు రాష్ట్రం మొత్తం మీద యిక్కడనుంచి జనసంఘం అభిప్రాయాలు గాని జనసంఘంయొక్క నినాదం గాని వినబడుతున్నది అనేదానిలో అతిశయోక్తి ఏమి లేదు. ఈ సందర్భంలో మాకు యిచ్చిన అవకాశానికి మా పార్టీ తరఫున అందరిని అభినందిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు ;—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సద్భావంతో పలికిన పలుకులకు నా తరఫున నా వలె ఆలోచించే మిత్రులందరి తరఫున నేను అభినందనలు అర్పిస్తున్నాను. 4 సంవత్సరాల 9 నెలలు యిక్కడ ప్రజాస్వామిక పరీక్షలో మనం కృషి చేశాము. ప్రజాస్వామిక విధానంలో కృషిచేయడం ఒక యజ్ఞంవంటిది. ఒక అగ్ని పరీక్షవంటిది. దీనికి యిదమిద్ధమని తీర్పు యిచ్చేది మనంకాదు. ప్రజానీకం యివ్వాలి. చరిత్రయివ్వాలి. అటువంటి కృషిలో మనం ఏ పార్టీకి చెందినా. ఏ వర్గానికి చెందినా ఏ వయస్సుకు చెందినా ఏ స్థానంలో ఉన్నప్పటికి యిక్కడ కృషి చేయడంలో నిర్భయంగాను నిర్మొహమాటంగాను అందరం వ్యవహరించినాము. నాటి నుండి నా బోటి వ్యక్తి కొద్ది అనుభవంలో చాల పాఠాలు నేర్చుకొన్నందుకు నేను చాల గర్విస్తున్నాను అని తమకు మనవిచేయవలసి యున్నది. ముఖ్యమంత్రిగారు అన్నారు. అప్పుడప్పుడు వేడి ఉత్పన్నంచేది అని, చలి ఉన్నచోట వేడి తప్పదు. వేడి ఉన్నచోట చలి తప్పదేమో, కనుక ఈ రెండు ఒకదానికి ఒకటి తోడుగా పోతాయి. ఇప్పుడు చాల క్లిష్టదశలో ఉన్నది దేశం. ఏ పార్టీకి చెందినా, ఏ వర్గానికి చెందినప్పటికి మన అందరి పైన బృహత్తరమైన బాధ్యత ఉన్నది. ప్రజలకు సేవ చేసే ప్రయత్నంలో యిది ఒక ప్లాట్‌ఫారమ్. ఇది ఒక ఘట్టం. ఇది ఒక అనుభవం మాత్రమే. ఇంతటితో అయిపోయిందని మనం ఎవరము అనుకోడానికి వీలు లేదు. ఈ దశలో ఈ మహత్తర యజ్ఞంలో ఈ అగ్ని పరీక్షలో ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ఒకరి భావం ఒకరు తెలుసుకోవడంలో ఎవరి పాత్రను వారు నిర్వహించారు అనడంలో సందేహంలేదు. ఈ సందర్భంలో నేను నా మిత్రులందరినుంచి చాల విషయాలు నేర్చుకొన్నానని గర్వి

స్తున్నాను. చిరకాల స్నేహితులు మీరు మొట్టమొదట పయోజన ఓటింగ్‌కుహ్యా ప్రారంభించినప్పటి నుంచి మీతో నాకు స్నేహం ఉన్నది. ఈ వీడ్కోలు యిచు కొనే సమయంలో అధ్యక్షత వహించినందుకు నేను ఎంతో గర్విస్తున్నాను. సుబ్బా రెడ్డిగారు చాల విజ్ఞానవంతులు. అనేక సమయాలలో చికాకు కల్పించినప్పటికి మమ్మల్ని అర్థంచేసుకోకుండా ఎంతో సుహృద్భావంతో అవగాహనచేసుకొని ఈ సభా అధ్యక్ష పదవి నిర్వహించినందుకు ఆయనను కూడ నేను సగర్వంగా అభినందిస్తున్నాను. చాల కాలం ఇక్కడ ముఖ్యమంత్రిపదవి వహించడంలో ఎంత ఉదారత్వాన్ని చూపించారో, ముఖ్యమంత్రిపదవి నుంచి తప్పుకోవడంలో కూడ అంత ఉదారత్వాన్ని చూపించి యిక్కడ మన సహచరుడుగా ఉన్నటువంటి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి నా హృదయ పూర్వక అభినందనలు అర్పిస్తున్నాను. అనేక మంది మంత్రులకు చాల సార్లు వారి మనస్సులను నొప్పించాను. అందులో నాకు ప్రథమ తాంబూలం, వస్తుందేమో? అయినప్పటికి బహుజనం కష్టాలలో ఉన్నారు. బహుజనం పేదరికంలో ఉన్నారు. బహుజనం గురించి మనం ఈ బాధ్యతను నిర్వహించాము. వారికి సేవచేయాలనే ఉద్దేశ్యంతో ఆ సేవలో ఎక్కువ ద్విగుణీకృతమైన ఉత్సాహంతో పట్టుదలతో తప్ప వేరే దృక్పథంతో చేయలేదు. ఒకవేళ విమర్శ అట్లా చేయకూడదని అనుకొనే టట్ల యితే అందుకు నేను పశ్చాత్తాపాన్ని చెప్పకతప్పదు. ఏమైనప్పటికి మనం సహచ రులం, ఈ కొద్ది కాలంబట్టి నరసింహరావుగారు ముఖ్యమంత్రిపదవి వహించారు. ఆయన చాల నేర్చుకుంటున్నారు. ఆయనకు క్రొత్తకూడ. ఒకప్పుడు నేను అన్నాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మొదటిరోజులలో ఆయనను అభినందించాను. బహుశః నా మాటలకు విలువ ఉంటుందని ఋజువు అయింది. మా మంత్రివర్గం వచ్చేటట్ల యితే, మాకు హోదా వచ్చేటట్లయితే అందులో పి. వి. నరసింహారావుగారిని తప్ప కుండా మా మంత్రివరంలో తీసుకుంటాము అన్నాను. అయితే ఆయన ప్రశ్నించ లేదు. ఎప్పుడు మీ మంత్రిపదవి వస్తుందని ప్రశ్నంచలేదు. అయితే ఆయన నేను చూచినంతమటుకు పేచీకోరు మనిషి కానేకాదు. ముఖ్యమంత్రి అయి పేచీలో పడ్డారు. అందుచేత నా సానుభూతి ఆయనకు ప్రకటించకతప్పదు. ఏమైనప్పటికి ఎంతో ఓర్మితో సుహృద్భావంతో వ్యవహరించారు. నా మిత్రులందరికి యివి వీడ్కోలు కాదు. మన ప్రయాణంలో, జీవిత యాత్రలో యిది ఒక ఘట్టము, ఈ ఘట్టంలో ఒకరి నొకరు అర్థం చేసుకొని, ఒకరినుంచి ఒకరు నేర్చుకో వలసిన పాఠాలు నేర్చుకుంటూ ముందుకు సాగిపోవడానికి, ప్రజలలో ఉన్నటువంటి పేదరికమును, ప్రజలలో ఉన్నటు వంటి కష్టాలను పరిష్కరించడానికి ఒక ప్రతిజ్ఞ తీసుకొన్నాము. అందు గురించే ఈ ఈ నాడు ఈ మాటలు చెప్పుకుంటున్నామేమోనని నేను అనుకుంటున్నాను. ఈ సందర్భంలో భర్తృహరి సుభాషితంలో ఒక పద్యం నాకు జ్ఞాపకం వస్తున్నది.

నీతి ప్రౌఢ విహారులైన నిపుణుల్ నిందింపనీ మెచ్చనీ
ఖ్యాతిం చెందిన సంపదల్ నిలువనీ గాఢంబుగా సాగనీ

ఘాతంబప్పుడు పొందనీ నీతమై రానీ
నీతి శ్లాఘ్య పదంబు తప్పరుగదా నిత్యమున్ వీరోత్తముల్.

ఈ మూల సూత్రం మన పూర్వులు అందచేసినటువంటిది. దీనిని ఎవరు మరచిపోవడానికి వీలులేదు. మరచిపోమనే ఆశిస్తూ నా మిత్రులకు హృదయపూర్వక అభినందనలు అర్పిస్తూ ఉన్నాను. మీరు అధ్యక్షులు. మీ చేతిపైనే ఈ వ్యవహారం అంతా సాగుతున్నది. అందుచేత మీకు కూడ నా హృదయపూర్వక అభినందనలు అందజేస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ప్రజలు గిరి ఎక్కిస్తారో, ఉరి ఎక్కిస్తారో అన్నారు. నా వోటర్లు నన్ను యింతవరకూ నాలుగుమార్లు గిరి ఎక్కించారు. దాని తోబాటుగా ఇక్కడ వున్నటువంటి శాసనసభాధ్యక్షులు, ప్రభుత్వం సోదరులు ఆ గిరి ఉన్నత శిఖరాలనందుకోడానికి అవకాశం కల్పించారు. ఆ విధంగా ప్రజాసేవ చేయగలిగాను. శాసనసభ ధ్యేయం కాదు, సాధనం మాత్రమే. 'ఇటీజ్ నాట్ ఎండ్ ఇన్ ఇట్‌సెల్ఫ్, ఇటీజ్ ఓన్లీ ఏ మీన్స్'. ప్రజలకు సేవచేయడానికి యిది ఒక మార్గంలో మనం ప్రజలకు సేవ చేస్తూ వచ్చాము. నేను మొట్ట మొదట శాసనసభకు వచ్చినప్పుడు - స్వతంత్రం వచ్చిన తరువాతనే నేను సభ్యుడనయ్యాను. ఆంధ్రరాష్ట్రం సాధించుకున్నామని గర్వం పొందాము. ఇది నాలుగవ సమయం, యీ నాలుగవ శాసనసభలో ఆంధ్రప్రజానీకం చరిత్రలోఎన్నడూ ఎదుర్కొనని ఘట్టాన్ని ఎదుర్కొన్నది. విచ్ఛిన్నమైపోతుందేమోననుకున్నాం, కాదు, కాదు, కాని మళ్ళీ ఐక్యంగానిలువబడగలిగాము. ఆ విధంగా యీ శాసనసభకు ప్రత్యేకమైన వ్యక్తిత్వం వుంది. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగా బ్రహ్మానందరెడ్డిగారు వున్నప్పుడు, వచ్చినటువంటి చిక్కులన్నీ, అన్నదమ్ములమధ్య వచ్చిన యీ చిక్కులన్నింటికి — అవి మొండితనమనండి, ధైర్యమనండి, ధీరోదాత్తత అనండి, శాసనసభ బలంతో, ప్రజల అండతో నిలబడ్డారు. అందుకు నాకు చాలా సంతోషం, ఆనందంగా వున్నది. దాని పర్యవసానంగా కొన్నిమార్పులు జరిగాయి. నరసింహారావుగారు ముఖ్యమంత్రి అయినారు. చాలా సంతోషం, నాకు సన్నిహితమిత్రుడు— రాజకీయంగా కాదు; అభిప్రాయాలలో, కొన్నింట్లో. వారు వచ్చినప్పుడు నేను చాలా సంతోషించాను. ప్రధానకారణం — బ్రహ్మానందరెడ్డిగారు ఏ కార్యక్రమమయితే మొదలు పెట్టారో — తెలుగు భాషను ఉన్నతికి తీసుకురావాలని, తెలుగుభాషను జాతిప్రయోజనాలకు వుపయోగించుకోవాలని, దానికి సరియైనమంత్రి, దక్షులు ముఖ్యమంత్రి అయినారు కాబట్టి, ఆంధ్రలో యిది వరకు వున్న పరిస్థితినుంచి ముందుకుపోగలమని విశ్వాసం వచ్చింది. అధ్యక్షా, యీ శాసనసభలో జరిగిన ఎన్నో మహాభారతయుద్ధాలలో స్పీకర్‌గా సుబ్బారెడ్డిగారు ఎంతో ఉదాత్తంగా, ఎంతో ఉన్నతస్థాయిలో చిక్కులనన్నింటినీ విడమర్చినట్లుగా, మేధావిగా సభ్యులందరినీ కూడా కోపంనుంచి సంతోషంలోకి, సంతోషంలోనుంచి కోపంలోకి ఉయ్యాలలూగించి శాసనసభ డెకోరం మెయిన్‌టెయిన్ చేసి, అందర్నీ కలిపివుంటా

రని ఆయన చూపించారు. అయితే, యింత ప్రయాణం చేసిన తరువాత, మనం ప్రజల వద్దకు పూర్తి సంతోషంతో పోతున్నామా అంటే, మన బాధ్యతలు కొంతవరకు నిర్వహించమనే సంతోషంతప్ప వారి కడగళ్ళను తీర్చాము అనే ధైర్యంతో మాత్రం పోలేము. వారి కడగళ్లు తీరలేదు. అడుగునవున్నవాడిని పైకి తీసుకొచ్చేంతవరకు మనకు విశ్రాంతిలేదు, ఈ ప్రయాణంలో యీ శాసనసభ నాలుగవ మజిలీ, యింకా ఎన్నెన్నో మజిలీలు, ఎన్నో ఈ మార్గంలో మనం ధ్యేయంగాకాకుండా. మీన్ప్రగానే దీనిని స్వీకరించి అట్టడుగునవున్నవాడిని పైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తూ పోవాలి. అంతవరకూ మనకు విశ్రాంతిలేదు. సంపూర్ణస్వాతంత్ర్యం వచ్చింది, సంతోషించాము. దీనిని పటిష్టంగా రక్షించుకొనవలసిన అవసరమున్నది. భారతదేశంపై విదేశీయుల దండయాత్ర గురించి తమకు తెలుసు. రోజురోజుకూ యిక్కడ మిట్టపల్లాలు ఎక్కువ అయిపోతున్నాయి. ఈ స్థితిలో చారిత్రికసమస్యలు, సాంఘిక సమస్యలు వరుసగా రోజురోజూ వస్తున్నవాటిగూర్చి నేను యిప్పుడు ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఈ మిట్టపల్లాలు ఎక్కువ!అవుతున్న పరిస్థితిగూరి దేశంలో ఆవేదన ఎక్కువ అవుతున్నది. యీ స్థితిలో ఒక ఆవేశం దేశంలో వొచ్చించి. డెమొక్రసీ ద్వారా నడుపుకుందామనే ఒక ఆవేశం జనానీకంలో వొచ్చింది. దానిని ఇందిరాగాంధిగారు మొన్నటి లోకసభ ఎన్నికలలో ప్రదర్శితం చేశారు. దానికి, మనకు ఎంత బాధ్యత యిచ్చారో ఆ బాధ్యతతో వారి కష్టాలన్నీ తీర్చకపోతే యీ మహామ్మారి ఊపి, ఊపి మనలనందరినీ ఒక మహావిప్లవంలోకి తీసికెడుతుందేమో; అది అరాచకంలోకి తీసికెడుతుందేమో. ఆ విషయం మాత్రం మరచిపోతే మనల్ని మనం మరచిపోయినవారమవుతాము; దేశాన్ని మరచిపోయినవారమవుతాము. ప్రజాసేవ, సోషలిజం, పురోగమనం వీటికి మనం అంకితమైనాము. స్వార్థం మాత్రం ఎక్కడా కనిపించకూడదు. కనుచూపుమేరలో కూడ కనబడకూడదు. మనం అహర్నిశలు యితరుల క్షేమంకొరకు పనిచేయాలనే ఉద్దేశంతో ఈ శాసనసభలో యింతవరకు చేసినపనికిలోడుగా యింకా ముందుకు పోవడానికి— అది ఏ మార్గం, మీన్ని అయినప్పటికి— శాసనసభ కావచ్చు, రాజకీయ సేవ కావొచ్చు, సాంఘిక సేవ కావొచ్చు, సాంస్కృతిక సేవ కావచ్చు. ఆ మార్గంలో పెడదాం, మీరు యీ వారంరోజులూ అధ్యక్షత వహించారు. మొట్టమొదట ఏమో అనుకున్నాంగాని, చాలా స్టిఫ్‌గావుంది. అటూయిటూ బెసకనివ్వకుండా మీరు నడిపినందుకు చాలా ధన్యవాదాలు. ప్రజలు యీ అవకాశం యిచ్చినందుకు, మా వోటర్లకు యీ నాలుగుమారులు ఆఖరిమారుగా నేనుకృతజ్ఞత తెలియజేస్తున్నాను. వాళ్లేలేకపోతే నేనే లేను. మీరే లేకపోతే నేనే లేను. మనమే లేకపోతే ఆంధ్రప్రదేశే లేదు. మనం శాసనసభద్వారా, సుస్థిరమైన, నీతివంతమైన ఉన్నతమార్గమంలో ముందుకు పురోగమించాలి, పురోగమింగాలి, పురోగమించాలి.

భారత దేశగౌరవము చక్కన దిద్ది మహాంధ్ర మండలీ
భారము శ్లాఘనీయముగ పాలనజేసి సమానరాష్ట్రముల్

కూరిమినాకు జేయ తెనుగున్ బుధమిన్ గయపేయరయ్య దీ
శరతి అంధ్రపుత్రులు జగజ్జనధర్మమె దృష్టినిల్పుచున్
నమస్కారం.

శ్రీ కె. మునుస్వామి :— అధ్యక్షా, అనేక రకాలైనటువంటి హావభావాలతో ఉద్రేకం శాంతం మొదలయిన అనేకరకాలైనటువంటి ప్రజానీకం యొక్క ప్రతిబింబమే మన శాసనసభ. ఈ శాసనసభను అనేక ఉత్కృష్టమైన స్థాయిలనుంచి తకే మార్గములో నడపడానికి అధ్యక్షతవహించడం చాలా గొప్పతనం. ఆ గొప్పను తీర్చిదిద్ది, ఆదర్శవంతమైన దృక్పథంతో నడుపుతూ మన శాసనసభకు యింతకుపూర్వం అధ్యక్షతవహించిన ఈ సుబ్బారెడ్డిగారికి ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. తరువాత. గత, తొలిభాగములో వున్నటువంటి ముఖ్యమంత్రిగారు అనేకరకాలైనటువంటి ఉత్కృష్టమైన పరిస్థితులను ఎదుర్కొని— వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లుగా — విచ్ఛిన్నమైపోతుందా ఆంధ్రదేశం ? అనుకున్న రోజుల్లో ఐక్యతకొరకు త్యాగంచేసి వెళ్లారు, యువకుడు అయిన నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా వచ్చి ఇంటిగ్రేషన్ సెటప్‌చేసి, అందరం ధర్మాన్ని నిర్వర్తించి, మరల ప్రజలవద్దకు వెళ్ళే అవకాశం కల్పించడం చాలా ముదావహం ఈ ఆఖరి సమయంలో తమరు అధ్యక్షతవహించి, అందరికీ ఆదర్శవంతమైన మార్గములో మీ బాధ్యతలను నిర్వర్తించినందుకు మీకు కూడా ధన్యవాదాలు అర్పిస్తూ, ప్రజలముందుకు పోయేముందు, ప్రజలలోనున్న సంశయాలు, మొదలయినవాటినన్నింటినీ ఎదుర్కొని వాటి అభివృద్ధికి సహకరిస్తామని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

Sri Vasudev Krishnai Naik (Gagan Mhal):— Mr. Speaker, Sir I take this opportunity to express my sincere feelings of gratitude to one and all that have helped me to maintain the prestige of this August House. First and foremost, the opportunity was given to me by Sri K. Brahmananda Reddy to continue as Deputy Speaker. So, I express my sincere feelings of gratitude to him. I know that when I took the opportunity to serve as Deputy Speaker, there were shortcomings in me, of language, of capacity and other qualities required for This House to be Conducted But by the guidence given tome by owr my esteemed Speaker, now who is the Deputy Chief Minister, I think I could pilot the matters to my satisfaction if not to the satisfaction of all other members. I express once again my sincere thanks and gratitude to Sri B.V. Subba Reddy. I also express my gratitude to you,Sir,who within the short period as has alreadp been botol has givee s ock what capacity you have to conduct this August House. Democracy has democratic values. These democratic values are well expressed through parliamentary life and in the parliamentar life, Legislature is one wing and this Legislature of Andhra Pradesh I am swre with the cooperation and Co-ordination of opposition leaders and Treasury Benches, has established in the ei tory of parlimentary life taat Andhra Pradesh has given a man of repor and love for the feelings of the peopl of the State.

I once more thank all the Opposition members, and the Members of the Treasury Benches. Whenever any difficulty arose when I was in the Chair, they have been extending their cooperation. I thank the Secretary of the Legislative Assembly, staff, Assistant Secretaries and all the IV Grade servants of this Assembly for the cooperation they gave us during all these nine years. I thank you all once again.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :—అధ్యక్షా, ప్రాచీన భారతదేశంలో ఆంధ్రులు ఎంత ప్రాముఖ్యమైన పాత్ర నిర్వహించిందీ, వారికి ఎట్లాంటి అధ్యాయాలున్నదీ మనకు తెలుసు. ఆధునిక భారతదేశ చరిత్రలో కూడా ఆంధ్రుల ఉచితస్థానం మళ్లా ఎప్పుడు ప్రారంభమైందంటే అమరజీవి పొట్టి శ్రీరాములుగారి అనన్యత్యాగంలో ప్రారంభమైంది. 500 సంవత్సరాల క్రిందట విడిపోయిన సోదరులమంతా తిరిగి ఒకటైనాము. ఆ చరిత్ర సృష్టించడంలో యీ శాసనసభ నిర్వహించిన పాత్ర అంతా సువర్ణాక్షలతో వ్రాయవలసిన అవసరమున్నదని నేను వేరుగా చెప్పనక్కరలేదు. చరిత్రకారులు తప్పకుండా వ్రాస్తారు. 67 లో ఎన్నికై వచ్చిన శాసనసభ ఎలాంటి తుఫానులు ఎదుర్కొన్నది కూడ మనందరికీ తెలుసు. ఇప్పుడా తుఫానులు లేవు. వచ్చిన తుఫానును విజయవంతంగా అధిగమించడంలో ఆనాటి సభానాయకులు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నిర్వహించినపాత్ర మనందరికీ తెలుసు. బి. వి. సుబ్బారెడ్డి గారు తన పదవి త్యాగం చేయడానికి కూడా వెనుకంజ వేయకుండా ప్రజాస్వామిక సిద్ధాంతాలకు గట్టి పునాదులు వేసి ఎటువంటి సత్కీర్తి గడించారో మనందరికీ తెలుసు. అదృష్టవశాత్తూ ఆ తుఫానులన్నీ విజయవంతంగా ఎదుర్కొని యీనాడు తిరిగి ఆంధ్రప్రదేశ్ అంతా ఒక్కటే, ఆచంద్రతారార్కంగా ఆంధ్రప్రదేశ్ వర్ధిల్లుతుంది అనే ధైర్యంతో ప్రజలముందుకు వెడుతున్నాము. ప్రధానమంత్రిగారు కూడా ప్రజల అభిప్రాయాలు గుర్తించి దూరదృష్టితో ఒక ఏర్పాటు చేశారు. దానికి బ్రహ్మానందరెడ్డి గారి త్యాగనిరతికూడా తోడైంది. ఈ రెండూ లేకపోతే యీ వాతావరణంలో వుంటుం దనుకోడానికి చాలా తక్కువ అవకాశం ఉండేది. బహుభాషాకోవిదుడు, అయిన శ్రీ పి. వి. నరసింహారావుగారి నాయకత్వం క్రింద మేమంతా తిరిగి ప్రజల దగ్గరకు వెడుతున్నాము, మీరు ఈ పదిరోజులంచి ఈ అసెంబ్లీని చక్కగా నడుపుతున్నారు. I think this is the validictory function. ప్రజల సమస్యలగురించి మనం యిన్నాళ్ళనుంచి యిక్కడ నిర్వహించిన పాత్ర గురించి ధైర్యంగా వెళ్ళి ప్రజలకు చెప్పి తిరిగి వారి అనుమతి వుంటే యిక్కడకు రావడానికి అవకాశం వుంటుంది, లేక పోతే లేదు. ఏది ఏమైనా, ఆధునిక చరిత్రలో ఆంధ్రులపాత్ర తక్కువకాదని, ముఖ్యంగా ఈ శాసనసభలో నిర్వహించిన పాత్ర చాలా చెప్పుకోదగినదని, దీనికి సంబంధించినంత వరకు ముఖ్యంగా బ్రహ్మానందరెడ్డిగారి పాత్ర, శ్రీ పి. వి. నరసింహా రావుగారి పాత్ర, వైరిపాత్ర చాలా ముఖ్యమైనదనీ చెబుతున్నాను. సభాపతి సుబ్బా రెడ్డిగారి పాత్రను గురించి నేను పునరుద్ఘాటన చేయవలసిన అవసరం లేదు.

I think he has led the deputation to Commonwealth Parliamentarys Association. రెండుసార్లు డెప్యుటేషను తీసుకువెళ్ళి వారు ఆంధ్ర ప్రదేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేసినది మనకు తెలుసు. ఇందుకు సుబ్బారెడ్డిగారికి నా అభినందనలు చెబుతున్నాను. అధ్యక్షా, మీరు స్పీకరుగా ఎన్నికైన రోజున మీకు అభినందనలు చెప్పే అవకాశం నాకు లేకపోయింది. ఇప్పుడు తమకు కూడా నేను అభినందనలు చెబుతున్నాను. మీరు కూడా చాలా లిబరల్‌గా, చాలా హుందాతనంగా యీ పదిరోజులనుంచీ సభాకార్యక్రమాన్ని నిర్వహించినందుకు మీకు నా అభినందనలు చెబుతున్నాను. దురదృష్టవశాత్తు సుబ్బారెడ్డిగారి ఆరోగ్యం ఒకటి రెండుసార్లు చెడిపోయింది. ముఖ్యంగా డిప్యూటీ స్పీకరు శ్రీ కృష్ణాజీనాయక్‌గారికి కూడా నా అభినందలు చెబుతున్నాను. సుబ్బారెడ్డిగారి ఆరోగ్యం చెడిపోయిన సందర్భాలలోనూ, బడ్జటు సెషనులోనూ, ఆ తరువాత అసెంబ్లీలో తుఫాను వచ్చినకాలంలోనూ కూడా నాయక్‌గారు ఏమీ తక్కువ పాత్ర నిర్వహించలేదని చెప్పడం నా ధర్మం. సభ్యులందరూ నా భావంతో అంగీకరిస్తారనుకుంటూ, అందరికీ శుభాకాంక్షలు చెబుతూ, ప్రజల దగ్గరకు వెళ్ళి మనమంతా విజయవంతంగా తిరిగి వస్తామని ఆశిస్తూ నేను యింతటితో సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకరు :—గౌరవనీయసభానాయకులు, గౌరవసభ్యులారా, మీ అందరి అభినందులకు నేను కృతజ్ఞుడను. ఈ పదిరోజులూ నాతో సహకరించి యీ కార్యక్రమాన్ని జయప్రదంగా సాగించినందుకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. బాధ్యతతోకూడిన యీ పదవిని నిర్వహించడం చాలా కష్టమైన పనే నేనుకొంటున్నాను. భగవంతుని దయవల్ల, సభానాయకుని సహకారంవల్ల నాకు ఈ పదవి లభించింది. దానికి మీ అందరి సహకారం కూడా తోడైంది. It is the embodiment of people's power. The Legislature is the embydiment of the people's power. ఈ సమావేశాలకు యిది ఆఖరురోజు. మరల మీరూ, నేను కూడా ఎన్నికలకు ప్రజలముందుకు పోవాలి, ఎందుచేతనంటే ఇంగ్లాండులోవుండే సాంప్రదాయాలు యిక్కడలేవు. స్పీకరు పోటీచేస్తే యింకా బలమైన పోటీ పెడతారు యిక్కడ. అందువల్ల మీరూ, నేనూ కూడా ప్రజలముందుకుపోయి వారు మరల మనకు అధికారమిస్తే యిక్కడకు వస్తాము. శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు సభాధ్యక్షపదవిని గత 9 ఏండ్లుగా ఎంతో సమర్ధతతో మీ అందరి సహకారంతో, అనురాగంతో నిర్వహించారు. మంచి సాంప్రదాయాలను నెలకొల్పి, సభాగౌరవాన్ని మీ అందరి సహకారంతో నిలబెట్టారు. నేను కూడా ఆవిధంగానే మీ అందరి సహకారంతో శాసనసభ సాంప్రదాయాలను, శాసనసభ ప్రతిష్ఠను, శాసనసభ గౌరవాన్ని కూడా నిలబెట్టగలనని ఆశిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ఎన్నో పార్టీలు ఉంటాయి. ఒక్క పార్టీయేవుంటే అది ప్రజాస్వామ్యంగా వర్ధిల్లదు. అపోజిషను పార్టీ బలంగా వుంటే అది ప్రజాస్వామ్యానికి మంచి చిహ్నం. చివరిరోజులలో ఒకవేళ ప్రతిపక్షపార్టీ డ్వింటిల్ అయినప్పటికీ— వారు చర్చలలో చాలా ఉత్సాహంతో పాల్గొంటూ వచ్చారు. ఒకవేళ తీవ్రమైన ఉపన్యాసాలు—

సెన్సు సిట్యుయేషనులో చేసినప్పటికీ మరల బయటకు వచ్చాక నవ్వుతూ హాయిగా వుంటూ వుంటాము. గోపాలకృష్ణయ్యగారూ. సి. వి. కె. రావుగారూ. యితర మిత్రులు కూడా ఒక్కొక్కసారి ఉద్రేకంగా మాట్లాడినప్పటికీ డిబేట్సులో ఉత్సాహంగా పాల్గొనడం, శ్రద్ధతో సభకు హాజరవడం, ప్రభుత్వానికీ, అధ్యక్షునికీ తోడ్పడడం జరిగినందుకు నేను ప్రశంశిస్తున్నాను. ఇప్పటికే కాలాతీతమైంది, నేను యింక ఎక్కువ విషయాలు చెప్పనక్కరలేదు. సభానాయకులు సహృదయులు, విద్యావంతులు. ఈ కార్యక్రమానికి తోడ్పడినందుకు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. శ్రీ సుబ్బారెడ్డిగారు కూడా తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అధ్యక్షస్థానం వహించారు. ఈ పది దినాలుగా వారు ఇతరమంత్రులు ఎంతో సహకరించి ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా సాగించినందుకు నా కృతజ్ఞత తెలుపుతున్నాను. నేను ఒకప్పుడు ఒకటి రెండు గంటలే ఉంటాను. మిగతా టైంలో మా డిప్యూటీ స్పీకరు గారు— వారు నాకంటె పెద్ద అనుకుంటాను, నాకు తెలియదు.

శ్రీ వాసుదేవ కృష్ణాజీనాయక్ :—ఐ యామ్ 63.

మిస్టర్ స్పీకర్ :—ఐ యామ్ అల్సో 63. ఎంతో ఓర్పుతో వారు కార్యక్రమాన్ని సాగిస్తూ వచ్చారు. పానెల్ ఆఫ్ చైర్మెన్‌లో ఉన్న రామనాధంగారు. వెంకటరెడ్డిగారు, డా. మూర్తిగారు కూడా ఎంతో సహకరించారు. వీరందరూ నాకు ఎంతో తోడ్పడ్డారు. నేను క్రొత్తగా ఈ పదవికి వచ్చాను. చాలా సేపు ఉండాలంటే కొంచెం కష్టంగా ఉంటుంది. మీరందరూ సహకరించారు. మా ఎసెంబ్లీ సెక్రటేరియట్ స్టాఫ్ పాలతో సహకరించారు. ఈ పదిదినాలుగా ఎంతో తోడ్పడ్డారు. మా సెక్రటరీగారు, అసిస్టెంటు సెక్రటరీగారు ముఖ్యంగా అంగురాజ్ He was of great help to me I was very much nervons whether I could undertake this responsibility. He relieeed me of it and he made my work very easy· నేను అందరికి కృతజ్ఞుణ్ని. ప్రెస్‌వారు కూడా ఎంతో సహరించారు. మా రిపోర్టర్లు కూడా ఎంతో శాసనసభ కార్యక్రమాన్ని సక్రమంగా జరగడానికి సహకరించారు. మరొకరిసారి గౌరవ సభ్యులకు కృతజ్ఞత తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

## XVIII. Announcement

re :—Allotment of seats to certain members on the Treasury Benches.

Mr. Speaker :—I have received The following letter from the Chief Whip of the Andhra Pradesh Legislature Congress party

"To

Hon'ble the Speaker.

A. P. Legislative Assembly,

Hyderabad.

Sir,

I am to inform you that the following legislators of A. P. Legislative Assembly have been admitted to the Congress Party and as such I request you kindly to allot them seats on the Treasury Benches and oblige.

Yours sincerely,

1. Sri. R. Mahananda
2. Sri B. Niranjan Rao"

Now I have to present the statistics for the meeting of the Legislative Assembly from 23-11-1971 to -312-1971.

| | | |
|---|---|---|
| 1. No. of day( for which the Assembly sat | | 10 days |
| 2. No, of hours for which the Assembly worked | | 52 hours 29 minutes. |
| Number of questions answered orally | — | 160 |
| Number of questions fcr which answers were placed on the table | — | 95 |
| Number of short notice questions | — | 14 |
| Number of supplementaries | — | 456 |
| Number of speeches made by the ministers | — | 170 |
| Number of speeches made by members | — | 215 |
| Number of call attentions admitted and statements made | — | 50 |
| Number of Bills passed | — | 8 |

Composition of the House as on 3-12-1971 :

| | | |
|---|---|---|
| Congress | — | 230 |
| Legislature Communist Front | — | 12 |
| Swatantra Party | — | 10 |
| Communist party (Marxist) | — | 5 |
| Bharatiya Jana sangh | — | 3 |
| People's Democratic Group | — | 2 |
| Republican Party | — | 2 |
| Samyukta Socialist Party | — | 1 |
| Independents | — | 8 |
| Nominated | — | 1 |
| Vacant | — | 14 |
| Total | — | 288 |

The House is there adjourned sine die.